అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 12-4-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 101 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

ప్రజాస్వామ్య మూల స్తంభాలపై దాడి

- ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే మోడీ సర్కార్ దృష్టి : సోనియా గాంధీ



న్యూఢిల్లీ : ప్రజాస్వామ్య మూలస్తంభాలను కేంద్ర ప్రభుత్వం కూలదోస్తోందని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ధ్వజమెత్తారు. " నిర్బంధపు మౌనం దేశ సమస్యలను పరిష్కరించదు" అనే పేరుతో జాతీయ వార్తా పత్రిక సంపాదకీయంలో మోడీ ప్రభుత్వంపై సోనియా విరుచుకుపడ్డారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలోని మూడు స్తంభాలను క్రమపద్ధతిలో కూల్చివేస్తోందని అన్నారు. పార్లమెంటులో ఇటీవల అంతరాయాలను ...5లో

టార్గెట్ నల్లమల

లక్ష్మణ్ నోట...యురేనియం మాట

- అభివృద్ధి కాదు లక్ష్మణా.. నల్లగొండ ఎడారే
- నల్లమలలో ఆ నిక్షేపాలను వెలికితీస్తే అంతే
- ఐదు జిల్లాలపై ఎఫెక్ట్ పడే అవకాశం
- నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పెను ప్రమాదం
- రాజధానిలో తాగునీళ్లకూ కష్టమే
- నల్లమల నిక్షేపాలపై కేంద్రం కన్ను

దేని పేరు చెబితే తెలంగాణ సమాజం ఏడాదికిపైగా ఉలిక్కిపడిందో దాని పేరు మళ్లీ బీజేపీ నేతల నోటి నుంచి వినపడింది. వినాశనంతో కూడిన అభివృద్ధి వద్దేవద్దు.. ప్రత్యామ్నాయాలెన్నో ఉన్నాయంటూ రాజకీయపార్టీలు, యువజన సంఘాలు, మేధావులు, పర్యావరణవేత్తలంతా కలిసి 'సేవ్ నల్లమల ఫారెస్ట్' పేరుతో ఉద్యమాలు చేసి అడ్డుకున్న యురేనియం తొవ్వకాల అంశాన్ని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ మళ్లీ తెరపైకి తెచ్చారు.



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యురేనియం తవ్వకాలతో నల్లగొండ జిల్లా అభివృద్ధి జరుగుతుదంటూ తమ పార్టీ నిజస్వరూపం ఏమిటో లక్ష్మణ్ చెప్పకనే చెప్పారు. వేల కొలది ఉద్యోగాలు దేవుడెరుగుగానీ తవ్వకాలు జరిగితే నల్లగొండ జిల్లా ఎడారిగా మారుతుంది. కృష్ణానది కాలుష్యకాసారమవుతుంది. ఆధునీక దేవాలయం ప్రసిద్ధిగాంచిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒట్టిపోతుంది. యురేనియం ధాతువు భూమిలో ఉన్నంత వరకు ఏమీ కాదు. దాన్ని వెలికి తీస్తే మాత్రం అది వేగంగా గాలిలోకి, భూగర్భజలాల్లోకి వ్యాప్తి చెంది అక్కడి ప్రాంతమంతా కాలుష్యకాసారంగా మారే ప్రమాదముంది. ఇప్పుడు జార్ఖండ్ రాష్ట్రంలోని జాదుగూడ ప్రాంతంలో, ఏపీలోని పులివెందుల సమీపంలో జరుగుతున్న యురేనియం తవ్వకాల వల్ల అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను మనం కండ్లారా చూస్తూనే ఉన్నాం. పిల్లలు వింత ఆకారాల్లో పుట్టడం, అంగవైకల్యం పొందడం, చర్మ సంబంధ, క్యాన్సర్ వంటి వ్యాధులు రావడం సజీవ సాక్ష్యంగా మనకు కనిపిస్తున్నాయి. జాదుగూడ పరిసరాల్లో ప్రజలు నివాసం ఉండలేక ఊర్లకు ఊర్లే ఖాళీ అవుతున్న పరిస్థితి. వాస్తవం ఇలా ఉంటే అభివృద్ధి జరిగేది అంటూ లక్ష్మణ్ వ్యాఖ్యానించడం తెలంగాణ సమాజం చెవిలో పువ్వు పెట్టడమే అవుతుంది.

వాస్తవానికి 2019లో నల్లమలలో యురేనియం తవ్వకాల కోసం అంటూ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో యూసీఐఎల్ హడావిడి చేసింది. అప్పుడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో సఖ్యతతో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా తొలుత చూసీచూడనట్టు ఊరుకుంది. కానీ, ప్రకృతి రమణీయమైన నల్లమలలో అడుగుపెట్టనీయబో మంటూ నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పెద్ద ఎత్తున ఉద్యమమే కొనసాగింది. అది కాస్తా రాజధానికి పాకింది. రాజకీయ పార్టీలు, పర్యావరణ, యువజన, మేధావులతో కూడిన 63 సంఘాలు ఒక్కతాటిపైకి వచ్చి 'సేవ్ నల్లమల ఫారెస్ట్' పేరుతో ఊరూరా తిరిగి వివరించాయి. చెంచు పెంటల్లో, గ్రామాల్లో ...2లో

నిక్షేపాలు ఉన్నా..



ఫ్రాన్స్‌లో 70 శాతం విద్యుత్ యురేనియం ద్వారానే ఉత్పత్తి చేస్తున్నారని చెబుతున్న లక్ష్మణ్ ప్రపంచ దేశాలు తమ దేశాల్లో తవ్వకాలను ఎందుకు ఆపేస్తున్నాయో చెబితే బాగుండేది. మనకు యురేనియం ద్వారా విద్యుత్‌ను తయారు చేసుకోవాల్సిన ఆగత్యం లేదు. నూటికి 90 శాతానికిపైగా థర్మల్, హైడల్ పద్ధతిలోనే తయారు చేసుకుంటున్నాం. నీటి వనరులను సక్రమంగా వాడుకుంటే ఉత్పత్తిని ఇంకా పెంచుకునే వెసులుబాటు కూడా ఉంది. తయారీ కూడా తక్కువ ఖర్చుతో కూడుకున్నది. యురేనియంతో ఖర్చే కాదు కాలుష్యమూ ఎక్కువే. ప్రపంచంలోనే అతిపెద్ద యురేనియం ప్రాజెక్టు చెర్నోబిల్. ఆ దాతువు దుష్పరిణామాలతో ఆ ప్రాజెక్టునే రష్యా నిలిపేసింది. అమెరికా, రష్యా, కెనడా వంటి దేశాలు యురేనియం తవ్వకాలనే ఆపేశాయన్నది బహిరంగ సత్యం.

యురేనియం తవ్వకానికి
రాష్ట్ర సర్కారే అడ్డు

అనుమతిస్తే నల్లగొండ అభివృద్ధి చెందేది

- కొన్ని వేల మందికి ఉద్యోగాలొచ్చేవి
- బయ్యారంలో బొగ్గు నిల్వలు ఆశించిన స్థాయిలో లేవు : బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్



వివరాలు 2లో..

అంతా అదానీ కోసమే..

బయ్యారాన్ని ఎండబెడుతున్నరు.. విశాఖ పొట్టగొడుతున్నరు...

- కేంద్రం చర్యలతో తెలుగు రాష్ట్రాలకు చావు దెబ్బ : మంత్రి కేటీఆర్
- తాను చెప్పింది తప్పయితే పరువు నష్టం దావా వేసుకోవాలంటూ బీజేపీకి సవాల్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాని మోడీ తన మిత్రుడైన అదానీకి దేశ సంపదను అప్పనంగా దోచి పెడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కె.తారక రామారావు విమర్శించారు. అదానీ కోసమే తెలంగాణలోని బయ్యారాన్ని ...5లో

రారెత్తిస్తున్న ఎండలు

నిప్పల కొలిమిలా రామగుండం

- ఇప్పుడే 44 డిగ్రీలు నమోదు
- వడగాలులు తోడవడంతో జనం బెంబేలు





నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

వారం రోజులుగా ఎండలు దారెత్తిస్తు న్నాయి. మార్చి చివరి వారం నుంచే ఎండలు ముదరగా.. ఏప్రిల్ మొదటి వారం నుంచి ఉష్ణోగ్రతలు 40డిగ్రీల నుంచి 43డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. అందులోనూ బొగ్గుగనుల క్షేత్రమైన రామగుండంలో నాలుగు రోజులుగా నాలుగు డిగ్రీల ఎండ పెరిగి 44డిగ్రీలు నమోదవుతోంది. దీంతో రామగుండం నిప్పుల కొలిమిలా మారింది. ఇప్పుడే ఎండలతో మండిపోతుంటే.. వచ్చే మేలో పరిస్థితి ఎలా ఉంటుందోనని జనం బెంబేలెత్తుతున్నారు. వడగాడ్పులు తోడవడంతో వడదెబ్బకు జనం గురవుతున్నారు.ఐదేండ్ల వాతావరణ ...2లో

వడదెబ్బతో ఇద్దరు కూలీలు మృతి



నవతెలంగాణ- లక్ష్మణచాంద/దుగ్గొండి

ఎండ పెరగడం.. దానికి వడగాడ్పులు తోడవ్వడంతో కూలీలు వడదెబ్బకు గురవుతున్నారు. మంగళవారం ...2లో



కర్నాటక అసెంబ్లీ ఎన్నికల వేళ
బీజేపీకి ఎదురుదెబ్బ
పోటీకి సీనియర్లు దూరం

బెంగళూరు : మరికొన్ని రోజుల్లోనే కర్నాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఆ రాష్ట్రంలో బీజేపీకి ఊహించని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే అవినీతి ఆరోపణలతో విలవిలాడుతున్న బీజేపీకి ఆ పార్టీ సీనియర్ల నుంచి ప్రతిఘటనలు ఎదురవుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయమని కొంత మంది సీనియర్ నాయకులు ప్రకటించడం బీజేపీ అధిష్టానానికి మింగుడు పడటంలేదు.. మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ షెట్టర్, మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుబా సామాజిక వర్గానికి చెందిన నాయకులు కెఎస్ ఈశ్వరప్ప, మంత్రులు గోవింద్ కర్జోల్, సోమన్న, బీసీ నాగేష్, అసెంబ్లీ స్పీకర్ విశ్వేశ్వర్ హెగ్డే కగేరి వంటి ప్రముఖ నాయకులు త్వరలో జరిగే ఎన్నికల్లో పోటీకి దూరంగా ...2లో

కాంట్రాక్టు అధ్యాపకులకు సర్కారు షాక్

- ఉద్యోగ విరమణ వయస్సు 61 నుంచి 58 ఏండ్లకు కుదింపు
- ఉత్తర్వులు విడుదల

వివరాలు 2లో..

ఫూలే స్ఫూర్తితో మనువాదంపై పోరు

ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం ఎంత ప్రమాదమో ప్రజలకు తెలియజెప్పాలి : జయంతి సభలో సీపీఐ, సీపీఐ(ఎం) నేతలు చాడ, చెరుపల్లి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహాత్మా జోతిబా ఫూలే స్ఫూర్తితో మనువాదంపై బలమైన ఉద్యమం నిర్మించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్-బీజేపీ అనుసరిస్తున్న సిద్ధాంతం ఎంత ప్రమాదకరమనే అంశాన్ని ప్రజలకు విడమరిచి చెప్పాలని కోరారు. సమాజాన్ని మార్చేందుకు ఉద్యమాలను ముందుకు తీసుకుపోవడమే ఫూలేకు ఇచ్చే నిజమైన నివాళి అని వారు అన్నారు. మహాత్మా జోతిబాఫూలే 197వ జయంతి సందర్భంగా 'మనువాదాన్ని మట్టుపెడదాం-సామాజిక న్యాయాన్ని కాపాడుకుందాం'అనే అంశంపై మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుపల్లి మాట్లాడుతూ ఆరోజుల్లో మనువాద భావజాలం ఎంత భయంకరంగా ఉన్నప్పటికీ ఫూలే... ఆ దుర్మార్గాలు, పీడన, అణచివేత, మూఢవిశ్వాసాలకు ...5లో

నిబంధనలకు విరుద్ధంగా భూ కేటాయింపు

యశోదకు రూ. 100 కోట్లకే రూ. 800 కోట్ల భూమి

- అందులో కేటీఆర్ కమీషన్ 20 శాతం
- ఎకరాకు 5 లక్షల చదరపు గజాల్లో నిర్మాణాలకు అనుమతి
- ఆరోపణలు తప్పని నిరూపించాలని కేటీఆర్‌కు రేవంత్ సవాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్


నిబంధనలకు విరుద్ధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ భూకేటాయింపులు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. కోట్ల రూపాయలను దోపిడీ చేస్తున్న వైనంలో భాగంగా నిన్న హెటిరో పార్థసారధి రెడ్డి వ్యవహారాన్ని వెలుగులోకి తెచ్చిన రేవంత్... ...5లో



కర్నాటకలో పాల రాజకీయం

అమూల్ వర్సెస్ నందిని

- సహకార వ్యవస్థను కబళించే కుట్ర
- ఎన్నికల వేళ పార్టీల కలవరపాటు



బెంగళూరు : ఎన్నికల వేళ కర్నాటకలో 'పాల' రగడ ప్రధాన రాజకీయ పార్టీలను కలవరపెడుతోంది. ఈ నెల ఐదున అమూల్ చేసిన ఓ ట్వీట్‌తో వివాదం మొదలైంది. బెంగళూరులో పాలు, పెరుగు విక్రయించబోతున్నట్టు వెలువడిన ఆ ట్వీట్ ఇప్పుడు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. సాధారణ పరిస్థితుల్లో అయితే ఇదేమంత పెద్ద విషయం కాదు. ఎందుకంటే ఏ రాష్ట్రంలో అయినా అనేక కంపెనీలు పాలు, పాల ఉత్పత్తులు విక్రయిస్తుంటాయి. అయితే కర్నాటక విషయం వేరు. అక్కడ ఇప్పటి వరకూ నందినీ ఉత్పత్తులదే హవా. ఇప్పుడు ఆ రాష్ట్రంలోకి గుజరాత్‌కు చెందిన అమూల్ ప్రవేశిస్తానంటోంది. అసలే ఎండాకాలం. ఆ వేడికి ఇప్పుడు 'పాల' వేడి తోడైంది. రాష్ట్రంలో అధికారం కోసం మూడు పార్టీలు తీవ్రంగా చెమటోడుస్తున్నాయి. తిరిగి అధికారాన్ని నిలుపుకునేందుకు బీజేపీ విశ్వప్రయత్నం చేస్తోంది. మరోవైపు పూర్వవైభవం ...2లో

ఏ పార్టీకి లొంగి పనిచేయను

బండి సంజయ్ బ్లాక్ మెయిల్‌కు బెదరం

- దర్యాప్తులో నిజాలు వెలుగులోకి వస్తాయి
- సెటిల్‌మెంట్లు చేశానని నిరూపిస్తే ఉద్యోగం వదిలేస్తా.. : వరంగల్ సీపీ రంగనాథ్

నవతెలంగాణ-ఎన్‌జీవోస్ కాలనీ

విధి నిర్వహణలో ఏ పార్టీకి లొంగిపని చేయనని, బండి సంజయ్ బ్లాక్‌మెయిల్‌కు బెదిరేది లేదని వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆరోపణలపై పోలీసు కమిషనర్ స్పందించారు. ఈ మేరకు ఆయన మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తాను ఎవరి పక్షాన ఉంటానో ప్రజలకు తెలుసునని స్పష్టం చేశారు. తాను ఎక్కడ పనిచేసినా ప్రజలు తనను గుర్తుంచుకుంటారన్నారు. పోలీసులు చేసిన దర్యాప్తును ఎవరైనా తప్పుపట్టడం సహజమని,



అందులో భాగంగానే బండి సంజయ్ తనపై తీవ్ర ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. వివిధ కేసుల్లో తాను నిందితులపై కఠినచర్యలు తీసుకుంటే కొందరికి బాధ ఉండొచ్చు.. వాళ్లే పోలీసులపై ఆరోపణలు చేస్తుంటారని తెలిపారు. తాను సెటిల్‌మెంట్లు చేశాననే ఆరోపణలు చూసి నవ్వాలో ఏడవాలో తెలియలేదని అన్నారు. సెటిల్‌మెంట్ చేయలేదని ప్రమాణం చేయాలంటూ బండి చేసిన సవాల్‌పై సీపీ స్పందిస్తూ.. సెటిల్‌మెంట్లు చేసినట్టు నిరూపిస్తే ఉద్యోగం వదిలేస్తానని సీపీ సవాల్ చేశారు. ప్రతి కేసులో ప్రమాణాలు చేసుకుంటూ పోతే ఇప్పటివరకు తాను పదివేల సార్లు ప్రమాణాలు చేసి ఉండాల్సిందని అన్నారు. విచారణకు ఈటల రాజేందర్ అద్భుతంగా సహకరించారని, వారిని గౌరవంగా చూసుకున్నామని వ్యాఖ్యానించారు. బీజేపీ నేతలను ఇబ్బంది పెట్టాలనే ఆలోచన తమకు లేదని, చట్టం ప్రకారమే నడుచుకున్నామని అన్నారు. తాను విధుల్లో చేరినప్పటి నుంచి రాజకీయాలకతీతంగా విధులు నిర్వహించానని, ఏ పార్టీ నేతలకు లొంగలేదని గుర్తుచేశారు. తనకు పోలీస్‌స్టేషన్ దేవాలయంతో సమానమని, ప్రజలు న్యాయం కోసం స్టేషన్ మెట్లు ...5లో

టార్గెట్ 'నల్లమల'

(మొదటిపేజీ తరువాయి)

యురేనియ వ్యతిరేక కమిటీ, పొలిటికల్ జేఏసీ, కాంగ్రెస్, సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ, టీపీఎఫ్, తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులను నిర్వహించారు. జాదుగూడ, చెర్నోబిల్, అమెరికాలో యురేనియం తవ్వకాల వల్ల జరిగిన ప్రమాదాలు, ప్రస్తుత పరిస్థితులకు సంబంధించిన అంశాలను వీడియోల ద్వారా చూపెట్టి ప్రజలను చైతన్యపరిచారు. ఆ సమయంలోనూ బీజేపీ తన కపట నాటకాన్ని ప్రదర్శించింది. ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ వాళ్ల యురేనియం ప్రభావం వల్ల తమ గ్రామానికి రాబోతున్న ముప్పును వదిలేసి మోడీ సర్కారును వెనకేసుకొచ్చిన తీరు కొట్టొచ్చినట్టు కనిపించింది. "పాకిస్తానోడు మనల్ని అణుబాంబులతో భయపెడుతున్నడు. మనమీద దాడిచేస్తే అణుబాంబులు ఉండాలి కదా! దేశం కోసం త్యాగాలు చేయాలి కదా! యురేనియం తీస్తే ఏం కాదు' అనే ప్రచారాన్ని చేయబోగా చెంచు గూడాల్లో ప్రజలు ఎక్కడికక్కడ తిప్పికొట్టడంతో వారి పప్పులు ఉడకలేదు. ఇంతింతై..వటుడింతై అన్నట్టుగా చెంచు బిడ్డల నుంచి మొదలైన పోరాటం రాజధానికీ పాకింది.

'తాము ప్రాథమిక సర్వేకు మాత్రమే అనుమతిచ్చాం. ఎట్టిపరిస్థితుల్లోనూ యురేనియం తవ్వకాలకు అనుమతించబోం' అంటూ రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గుతూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించింది. సహజవనరులను తమకిష్టమైన ఇద్దరు ముగ్గురు కార్పొరేట్లకు కట్టబెట్టే యావలో ఉన్న బీజేపీ తాను చేయాల్సినది ఆ పార్టీ నేతలో చెప్పించడం ఆనవాయితీగా వస్తున్నది. బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటు, విశాఖ స్టీలు ఫ్యాక్టరీ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతున్న ఈ సమయంలో కావాలనే మరోమారు యురేనియం బాంబును లక్ష్మణ్ చేత బీజేపీ అధిష్టానం వేయించిందని భావించాలి. లక్ష్మణ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రయివేటు పరిశ్రమలు అవసరం లేదా అంటూ మాట్లాడటం కూడా తాము నిజంగా పనిచేసేది కార్పొరేట్ల కోసమే అనేది నిగూఢ సత్యం.

కర్నాటక అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీకి ఎదురుదెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

ఉండనున్నారు. అలాగే హలది శ్రీనివాస్ షెట్టీ, రవీంద్రనాథ్, మంత్రి ఎంటిబి నాగరాజ్ వంటి నాయకులు కూడా వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇష్ట పడ్డం లేదు.

ఎన్నికల రాజకీయా నుంచి నిష్క్రమిస్తున్నా : ఈశ్వరప్ప

ఎన్నికల రాజకీయాల నుంచి నిష్క్రమిస్తున్నట్లు బీజేపీ ప్రముఖ నాయకులు, శివమొగ్గ నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఈశ్వరప్ప మంగళవారం ప్రకటించారు. బీజేపీ అధ్యక్షులు జెపి నడ్డాకు పంపిన లేఖలో ' ఎన్నికల రాజకీయాల నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలనుకుంటున్నాను. ఈ అసెంబ్లీ ఎన్నికలకు ఏ నియోజకవర్గం నుంచి కూడా నా పేరును పరిగణనలోకి తీసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను' అని ఈశ్వరప్ప పేర్కొన్నారు. ఈశ్వరప్ప ఎమ్మెల్యే, మంత్రిగానే కాదు, కర్నాటక బీజేపీ అధ్యక్షులుగానూ పని చేశారు. మాజీ ముఖ్యమంత్రి యెడియూరప్పతో కలిసి రాష్ట్రంలో బీజేపీ బలపడ్డానికి కృషి చేశారు. ఇలాంటి ఈశ్వరప్ప ఎన్నికలకు దూరంగా ఉండటం బీజేపీకి నష్టం కలిగించే అంశమే కాగా. తన కుమారుడు కెఇ కాంతేష్ కోసమే ఈశ్వరప్ప ఈ నిర్ణయం తీసుకున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి జగదీష్ షెట్టర్‌ను ఈ ఎన్నికల్లో పోటీ చేయవద్దని అధిష్టానం ఆదేశించడంపై షెట్టర్ ఆగ్రహంగా ఉన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేయడమే కాక.. ఆరు సార్లు అసెంబ్లీకి షెట్టర్ ఎన్నికయ్యారు.నామినేషన్ వేయడానికి కేవలం కొన్ని రోజుల ముందే తనకు అధిష్టానం ఈవిధంగా చెప్పిందని, కనీసం కొన్ని నెలలు ముందు చెప్పినా తనకు గౌరవ ప్రదంగా ఉండేదని ఆయన మీడియాతో వాపోయారు. కాగా, కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు బుధవారం బీజేపీ తన తొలి జాబితాను విడుదల చేసే అవకాశం ఉంది.

వడదెబ్బతో ఇద్దరు కూలీలు మృతి

(మొదటిపేజీ తరువాయి)

నిర్మల్, వరంగల్ జిల్లాల్లో ఇద్దరు కూలీలు మృతిచెందారు. వివరా లిలా ఉన్నాయి.. నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని నర్సాపూర్ గ్రామంలో వడదెబ్బతో ఉపాధిహామీ కూలీ మృతిచెందాడు. తోటి కూలీలు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ గ్రామానికి చెందిన వికలాంగుడు పడిగెల రవి(45) మంగళవారం ఎప్పటిలాగే ఉపాధిహామీ పనులకు వెళ్లాడు. పని చేస్తుండగానే ఒక్కసారిగా కండ్లు తిరిగి కింద పడిపోయాడు. గమనించిన తోటి కూలీలు నీళ్లు తాగించే ప్రయత్నం చేశారు. సొమ్మసిల్లిపోయిన రవి పని ప్రదేశంలోనే ప్రాణం విడిచాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

సంఘటన స్థలాన్ని ఏపీఓ ప్రమీల, టీఏ దినేష్ పరిశీలించారు. మృతునికి భార్య రామణితో పాటు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం స్వామిదావుపల్లి గ్రామానికి చెందిన దుగ్గొండి ముప్పారపు సారయ్య (67) వ్యవసాయ కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. మిరపతోటలో పనికి వెళ్లాడు. మధ్యాహ్నం ఎండ తీవ్రంగా ఉండటంతో పక్కనే ఉన్న వేపచెట్టు కింద కూర్చున్నాడు. ఈ క్రమంలోనే ఒక్కసారిగా పడిపోయి అక్కడికక్కడే మృతిచెందాడు. నిరుపేద అయిన సారయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రశ్నాపత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి వ్యవహారాన్ని తేల్చాలి

- టీఎస్‌పీఎస్సీ అభ్యర్థులకు నెలకు రూ.20వేలు ఇవ్వాలి
- సీఎం కేసీఆర్ స్పందించాలి
- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ మహాదీక్షలో వక్తలు
- దీక్షను ప్రారంభించిన జాన్‌వెస్లీ
- నిమ్మరసం ఇచ్చి విరమింపచేసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. టెన్త్ ప్రశ్నాపత్రాల లీకేజీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రమేయాన్ని నిగ్గుతేల్చాలని కోరారు. భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర శాఖల సంయుక్తాధ్వర్యంలో మంగళవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద మహా దీక్ష నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టీ నాగరాజు, ఉపాధ్యక్షులు టీ రవి, మిశ్రీన్, ప్రశాంత్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేష్, ఉపాధ్యక్షులు బషీర్, జావేద్, నవీన్, జగన్, కృష్ణనాయక్ తదితరులు దీక్షలో కూర్చున్నారు. ఎస్ఎఫ్ఐ మాజీ నేత, కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ వారందరికీ పూలమాలలు వేసి దీక్షల్ని ప్రారంభించారు. ఎస్ఎఫ్ఐ మాజీ నేతలు మూడ్ శోభన్, ఎస్ వీరయ్య, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీరాంనాయక్, ప్రయివేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ కన్వీనర్ విజయకుమార్ తదితరులు పాల్గొని, వారి దీక్షలకు మద్దతు ప్రకటించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, శ్రీకాంత్, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి సందీప్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పీ లక్ష్మణ్, పీడీఎస్‌యూ అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, సందీప్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణజ్యోతి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ తదితరులు 'మహాదీక్ష'కు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రశ్నాపత్రాల లీకేజీకి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, బండి సంజయ్ వ్యవహారంపై రాజకీయ కుట్రకోణంలో విచారణ జరపాలని కోరారు. పోటీ పరీక్షలకు దాదాపు 30 లక్షల మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ, మళ్లీ పరీక్షలు సక్రమంగా నిర్వహించే వరకు వారందరికీ ప్రతినెలా రూ.20వేలు బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. ఏటా ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించాలనీ, నియామకాలను పారదర్శకంగా చేపట్టాలని కోరారు. ప్రశ్నాపత్రాల లీకేజీపై సిట్ దర్యాప్తుపై నమ్మకం లేదంటూ ఆక్షేపణలు వస్తున్నా యనీ, సీబీఐ విచారణపైనా విశ్వాసం లేదన్నారు. అందువల్ల హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీని కూడా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రాజ కీయాలకు వాడుకుంటున్నా యనీ, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ఎవరికి అనుకూలమైన రాజకీయం వారు చేసుకుంటున్నారే తప్ప, నిరుద్యోగుల మనోవేదనను అర్థం చేసుకోవట్లేదన్నారు. కేంద్రం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చిందనీ, రాష్ట్ర ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి, ఇద్దరూ మాట తప్పారని విమర్శించారు. విద్యారంగంలో మనుధర్మశాస్త్రాన్ని అమలు చేయాలని బీజేపీ కుట్రలు చేస్తున్నదనీ, దానిలో భాగంగానే భగత్‌సింగ్ సహా అనేకమంది దేశభక్తుల పాఠ్యాంశాలను తప్పించి, కాషాయీకరణ చదువుల్ని చొప్పించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. లీకేజీల కారణంగా మనోవేదనకు గురై ఆత్మహత్యలు చేసుకున్న నిరుద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే సమాధానం చెప్పాలని స్పష్టం చేశారు.

దీక్ష విరమణ

మహాదీక్షలో కూర్చున్న నాయకులకు సాయంత్రం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నిమ్మరసం ఇచ్చి విరమింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక కష్టనష్టాల కోర్చి, పోటీపరీక్షలకు ప్రిపేర్ అవుతూ, లీకేజీలతో మనోధైర్యం కోల్పోతున్న నిరుద్యోగులకు భరోసా కల్పించాలని చెప్పారు. లీకేజీలతో నష్టపోయిన తెల్లరేషన్ కార్డు నిరుద్యోగులకు ప్రతినెలా రూ.50 వేలు వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై చట్టసభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు.

యురేనియం తవ్వకానికి రాష్ట్ర సర్కారే అడ్డు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'నల్లగొండ జిల్లాలో యురేనియం నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. కేసీఆర్ ఏమో తొవ్వనిచ్చే ప్రసక్తే లేదంటున్నడు. పులివెందులలో యూసీఐఎల్ ద్వారా యురేనియం తవ్వకాలు జరుగుతున్నాయి. నిక్షేపాలను వెలికి తీస్తున్నారు. ఇక్కడేమో కేసీఆర్ సర్కారు అడ్డుకుంటున్నది. ఒక కిలో యురేనియం విలువ 35 కేజీల బొగ్గుతో సమానం. ఫ్రాన్స్‌లో 70 శాతం ఎనర్జీ యురేనియం ద్వారానే ఉత్పత్తి అవుతున్నది. ఈ విషయంలో నల్లగొండ జిల్లా ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన రాష్ట్ర సర్కారు తన బాధ్యతను విస్మరించింది. తవ్వకాలు ప్రారంభమై ఉంటే కొన్నివేల మందికి ఉద్యోగాలు, పరోక్షంగా ఉపాధి లభించే అవకాశం ఉండేది. నల్లగొండ జిల్లా వేగంగా అభివృద్ధి చెందేది. ఇలాంటి వాటికి దిక్కులేదుగానీ విశాఖ స్టీలు ఫ్యాక్టరీ గురించి మాట్లాడుతుంటే తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారు' అని బీజేపీ ఎంపీ, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. తాను గొప్ప విజ్ఞాని అనీ, బీజేపీ వాళ్లు అజ్ఞానులు అన్నట్టు కేటీఆర్ మాట్లాడారని విమర్శించారు. అమెరికాలో చదివినంత మాత్రాన మిగతా వాళ్లను చులకన చూసి మాట్లాడటం సరికాదనీ, దాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేటీఆర్ నిద్రలో కూడా అదాని, ప్రధాని అని కలవరిస్తున్నాడన్నారని విమర్శించారు. తెలంగాణలో మూతపడ్డ పరిశ్రమలకే దిక్కు లేదుగానీ వైజాగ్ స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వంద రోజుల్లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరుస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. హెచ్ఎంటీ, ఐడీపీఎల్, అజమ్ జాహి కంపెనీల మాటేంటని నిలదీశారు. హెచ్ఎంటీ, ఐడీపీఎల్ భూములపై బీఆర్ఎస్ నేతల కన్ను పడిందని ఆరోపించారు. మోడీ వచ్చాక 31 మినరల్స్ పై పూర్తి హక్కులను రాష్ట్రాలకు కల్పించామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో డిమాండ్ కు తగ్గ బొగ్గు ఉత్పత్తి లేకపోవడంతో దిగుమతి చేసుకొనే వాళ్ళమన్నారు. తమకు నచ్చినవాళ్లకు బొగ్గు గనులిచ్చి బొగ్గు కుంభకోణంలో కాంగ్రెస్ కూరుకుపోయిందని విమర్శించారు. బయ్యారం ప్రమేయం లేకుండా కడప స్టీల్ ప్లాంట్ నడుస్తోంది కదా? అని ప్రశ్నించారు. ఎన్ఎండీసీ ద్వారా ఆక్షన్‌లో పాల్గొని ఎవరైనా బొగ్గు నిక్షేపాలను కొనుక్కోవచ్చునన్నారు. బైలడిల్ల నుంచి జపాన్ కంపెనీ బొగ్గు కొనుగోలు చేస్తోందనీ, దానికీ అదాని కంపెనీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బైలడిల్ల ద్వారా విదేశాలకు బొగ్గు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. బయ్యారం ఉక్కు కర్మాగారం విషయంలో పారిశ్రామిక వేత్తలకు కావాల్సిన పాలసీ తెచ్చారా? రాష్ట్రంలో ప్రయివేటు సంస్థల అవసరం లేదా? అని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ పెట్టాలంటే కనీసం 200 మిలి యన్ టన్నుల ఐరన్ నిల్వలు ఉండాలనీ, బయ్యారంలో మాత్రం ఐదు మిలియన్ల టన్నుల స్టీల్ మాత్రమే ఉందని నిపుణుల నివేదికలు తేల్చి చెప్పాయన్నారు. అందుకే అక్కడ ఫ్యాక్టరీ పెట్టడం లేదని చెప్పారు. ప్రశ్నపత్రాల లీకుల గురించి సీఎం ఎందుకు మాట్లాడటం లేదు? బాధితులకు ఎందుకు భరోసా ఇవ్వడం లేదు? అని ప్రశ్నించారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని రాష్ట్రాన్ని కొల్లగొడతమంటే ప్రజలు చూస్తూ ఊరుకోబోరని హెచ్చరించారు. సింగరేణి లో జరుగుతున్న అవినీతి, కుంభకోణాలు కేంద్రానికి తెలిసి జరుగుతున్నాయా? అని ప్రశ్నించారు.

రారెత్తిస్తున్న ఎండలు

(మొదటిపేజీ తరువాయి)

రికార్డుల ప్రకారం.. రామగుండంలో మే చివరినాటికి 48, 49డిగ్రీల వరకు పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 50 డిగ్రీల ఉష్ణోగ్రత దాటిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడున్న ఎండలను చూస్తుంటే మే నాటికి రామగుండంలో 50డిగ్రీలు దాటి ఎండలు దంచికొట్టే అవకాశం లేకపోలేదని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. పారిశ్రామిక ప్రాంతం కావడంతో సాధారణం కంటే కొద్దిగా ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతూ ఉంటాయి. సింగరేణి, నేషనల్ థర్మల్ పవర్ స్టేషన్(ఎన్‌టీపీసీ), సోలార్ పవర్ ప్లాంట్‌లు, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ, ఆర్ఎఫ్‌సీఎల్, టీ-జెన్‌కో ఉన్న ఈ ప్రాంతం ఉత్తర తెలంగాణలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఏరియాగా చెప్పొచ్చు. సింగరేణి బొగ్గుగని కార్మికులు ఓసీపీ గనుల్లో బొగ్గు ఉత్పత్తులను మండుటెండల్లోనే జరుపుతున్నారు. బొగ్గు గనుల నుంచి వెళ్ళే వేడితోపాటు ఎండ తీవ్రతకు తట్టుకోలేకపోతున్నారు.ఈ ప్రాంతాల్లో మధ్యాహ్నం డ్యూటీల నుంచి విరామం కల్పించాలని కార్మికులు కోరుతున్నారు. జగిత్యాల, కరీంనగర్, రాజన్నసిరిసిల్ల జిల్లాల్లో కూడా వారం రోజులుగా 41 డిగ్రీల నుంచి 42 డిగ్రీలు నమోదవుతున్నాయి. మార్చి రెండో వారం నుంచే ఉష్ణోగ్రతలు పెరగడంతో అనారోగ్యం బారిన పడి ఆస్పత్రులకు వచ్చే వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉంటోంది. శుభకార్యాలు, విహారయాత్రలు వెళ్లేవారు తప్పనిసరి జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

కాంట్రాక్టు అధ్యాపకులకు సర్కారు షాక్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు సర్కారు షాక్ ఇచ్చింది. ఉద్యోగ విరమణ వయస్సును 61 నుంచి 58 ఏండ్లకు కుదించింది. ఈ మేరకు ఇంటర్ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. వారి ఉద్యోగ విరమణ వయస్సును 58 నుంచి 61 ఏండ్లకు పెంచుతూ ఈ ఏడాది జనవరి 31న ఆదేశాలు జారీ చేశామని గుర్తు చేశారు. ఆ నిర్ణయాన్ని ఉపసంహరిస్తున్నట్టు తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అంటే రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం పద్ధతిలో పనిచేస్తున్న వారి ఉద్యోగ విరమణ వయస్సు 58 ఏండ్లు ఉంటుందని స్పష్టం చేశారు. ఉద్యోగ విరమణ వయస్సును తగ్గించడం పట్ల టిగ్లా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం జంగయ్య, మాచర్ల రామకృష్ణగౌడ్, కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం-475 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి రమణారెడ్డి, కొప్పిశెట్టి సురేష్ ఒక ప్రకటనలో అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే కాంట్రాక్టు అధ్యాపకులకూ ఉద్యోగ విరమణ వయస్సును 61 ఏండ్లకు పెంచాలని కోరారు.

21 నుంచి రైస్ బ్రాన్ ఆయిల్‌పై అంతర్జాతీయ సదస్సు

హైదరాబాద్: ఏప్రిల్ 21 నుంచి 23 వరకు హైదరాబాద్ లో రైస్ బ్రాన్ ఆయిల్‌పై 7వ అంతర్జాతీయ సదస్సు (ఐసిఆర్ బిఒ) జరగనుంది. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రైస్ బ్రాన్ ఆయిల్ (ఐఎఆర్‌బిఒ), సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇఎ) భాగస్వామ్యంతో దీన్ని నిర్వహిస్తున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఇఎ ఇండియా అధ్యక్షుడు అజయ్ ఝున్‌ఝువాలా, ఐఎఆర్‌బిఒ సెక్రటరీ జనరల్ బివి మెహతా, జెమినీ ఎడిబల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి చంద్రశేఖర రెడ్డి సదస్సు వివరాలను వెల్లడించారు. ఈ సదస్సులో 400 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు.

కర్నాటకలో పాల రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

పొందేందుకు కాంగ్రెస్ తహతహలాడుతోంది. వీటి మధ్యలో జెడీ (ఎస్) ఎలాగైనా అధిక స్థానాలు సంపాదించి, హంగ్ ఏర్పడితే చక్రం తిప్పాలని యోచిస్తోంది. వీటితో పాటు ఆప్ కూడా ఈసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. కనీసం సాధ్యమై నన్ని ఎక్కువ ఓట్లు సాధించి ఉనికి చాటుకోవాలని చూస్తోంది. పైగా దానికి ఇప్పుడు జాతీయ పార్టీ హోదా కూడా లభించింది. అధికార బీజేపీ సహా ఈ పార్టీలన్నీ రాష్ట్రంలోకి అమూల్ రాకను ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయి. రైతులందరూ నిరసన తెలపాలని ఆయ పార్టీలు పిలుపు ఇస్తున్నాయి. నందిని బ్రాండ్ ఉత్పత్తులను విక్రయిస్తున్న కర్ణాటక పాల సమాఖ్య (కేఎంఎఫ్), అమూల్ బ్రాండ్ ఉత్పత్తులను విక్రయిస్తున్న గుజరాత్ సహకార పాల మార్కెటింగ్ సమాఖ్య (జీసీఎంఎంఎఫ్)లను విలీనం చేయాలన్న కుట్రతో కేంద్రప్రభుత్వం అమూల్‌ను తెరపైకి తెస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

పెరుగు ప్యాకెట్లపై హిందీలో 'దహీ' అని ముద్రించేందుకు చేసిన ప్రయత్నాన్ని గుర్తు చేస్తున్నాయి. ఈ వివాదాల నేపథ్యంలో ఇప్పుడు ఎక్కడ చూసినా చర్చలు, ఆందోళనలే కన్పిస్తున్నాయి. ఈ వ్యవహారం చిన్నకారు రైతులు, వారి ప్రయోజనాలతోనే ముడిపడినప్పటికీ ఇప్పుడది మరింత విస్తరించింది. ఒక్క మాటలో చెప్పాలంటే 'పాలు' అనే అంశం కర్నాటక ఎన్నికల కురుక్షేత్రంలో ఓ ఆయుధమై పోయింది. 'కర్నాటకలో తిండి, బట్ట, నివాసంతో పాటు పాలు కూడా ఒక భాగమే' అన్న ప్రచారం నడుస్తోంది. ఇప్పుడు వాస్తవాలను పరిశీలిద్దాం. కేఎంఎఫ్ అనేది సహకార సంస్థ. అది కూడా గుజరాత్‌లో అమూల్ బ్రాండ్ యజమాని జీసీఎం ఎంఎఫ్ లాంటిదే. ఈ రెండూ పాల వినియోగదారులకు సేవలు అందిస్తున్న సంస్థలే. జీసీఎంఎంఎఫ్ వార్షిక టర్నోవర్ 72 వేల కోట్ల రూపాయలు కాగా కేఎంఎఫ్ టర్నోవర్ రూ. 25 వేల కోట్లు. దేశమంతటికీ ఒకే పాల సమాఖ్య ఉండాలా అన్నదే ఇప్పుడు చర్చనీయాంశం. 'ఒకే దేశం ఒకే పన్ను' తరహాలో 'ఒకే దేశం, ఒకే పాలు' అనే నినాదాన్ని ముందుకు తేవాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. అమూల్ ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు కేంద్రం చేయని ప్రయత్నమంటూ లేదు. అయితే ఇక్కడ ఆలోచించాల్సిన విషయమేమంటే మన దేశం ఫెడరల్ ప్రజాస్వామిక దేశం. అనేక రాష్ట్రాల సమాహారం. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో భాష, భిన్నమైన ఆహార అలవాట్లు, ఆర్థిక ప్రయోజనాలు....ఇలా అన్ని విషయాలలోనూ భిన్నత్వం కన్పిస్తుంది. స్థానిక ప్రయోజనాల పరిరక్షణ కు, స్థానిక వ్యాపారాలకు ఊతమిచ్చేందుకే మన దేశంలో సహకారోద్యమం ప్రారంభమైంది. ఆర్థిక వ్యవహారాలు, పాలు, చక్కెర, వినియోగం, గృహ నిర్మాణం వంటి విషయాలలో స్థానికులకు పెద్ద పీట వేయడమే దీని లక్ష్యం. తమ ప్రయోజనాలకు భంగం కలిగించే దేనినీ ప్రజలు సమ్మతించరు. వ్యతిరేకంగా గళం విప్పుతారు. ఇప్పుడు కర్నాటకలో జరుగుతోంది అదే. పాడి రైతు ల్లో అభద్రతా భావం కన్పిస్తోంది.

కర్నాటకలో స్థానికంగా లభించే నందిని ఉత్పత్తులు చౌకగా లభిస్తాయి. అదే బయటి రాష్ట్రానికి చెందిన అమూల్ ఉత్పత్తుల ధర ఎక్కువగానే ఉంటుంది. ఇది భావో ద్వేగాలకు సంబంధించిన విషయం. ఏదేమైనా ఇప్పుడీ ఆందోళన విస్తృతమైంది. బహుళజాతి కంపెనీగా రూపాంతరం చెందుతున్న అమూల్, సహకార వ్యవస్థలో ఉన్న చిన్న నందిని బ్రాండ్ల మధ్య పోరు తీవ్రమవు తోంది. ఒకప్పుడు చిన్న సంస్థగా ప్రారంభమైన అమూల్, ఇంతింతైవటు డింతై అన్నట్టు పెరిగిపోతోంది. వివిధ రాష్ట్రాల లోని చిన్న చిన్న పాల సహకార వ్యవస్థలను కబళించేందుకు అర్రులు చాస్తోంది.

ఐకేపీ వీఓఏలు రూ. 3900 జీతంతో ఎట్ల బతుకుతరు?

- వారి సమస్యల్ని పరిష్కరించాలి
- లేకుంటే 17నుంచి సమ్మెలోకి : పాలడుగు భాస్కర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

క్షేత్రస్థాయిలో రోజంతా కష్టపడి పనిచేస్తున్న ఐకేపీ వీఓఏలకు రూ.3900 వేతనమే ఇవ్వటం దారుణమనీ, వారిచ్చే సమాచారం ఆధారంగా పనిచేసేవారికి లక్షల జీతం ఇవ్వడం రాష్ట్ర సర్కారుకు ఎంతవరకు సబబు అని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ అనుబంధం) రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న ఈ సమయంలో అంత తక్కువ వేతనంతో ఎలా బతుకాలో రాష్ట్ర ప్రభుత్వమే చెప్పాలని ప్రశ్నించారు. 20 ఏండ్ల నుంచి గొడ్డుచాకిరీ చేస్తున్న ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో మహిళలు స్వయం సహాయక సంఘాలు పెట్టుకుని ఆర్థికంగా, సామాజికంగా ఎదగడంలో వీఓఏల పాత్ర కీలకమైనదన్నారు. ఒకరకంగా వారు పేదరిక నిర్మూలన కోసం తీవ్ర కృషి చేస్తున్నారని చెప్పారు. వేతనాల పెంపు, సమస్యల పరిష్కారం కోసం వారు చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ..20 ఏండ్ల నుంచి పనిచేస్తున్నా వారికి పాలకులు సరైన గౌరవం ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రంలో బహుషా అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నది వీరే కావొచ్చన్నారు. నిత్యావసరాల ధరలు పెరిగిన నేపథ్యంలో వారికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు ఎస్‌వీ.రమ మాట్లాడుతూ..గ్రామీణ పేదరిక నిర్మూలనలో 17,606 మంది వీఓఏలు పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రమేర్పడ్డాక వేతనాలు పెంచుతామన్న హామీ ఏమైందని కేసీఆర్‌ను ప్రశ్నించారు. వారిని వెంటనే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలనీ, అర్హులైన వారికి సీసీలు, ఏపీఎమ్‌లుగా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. స్త్రీనిధి ఇన్సెంటివ్ పెంచి వీఓఏలకు ఇవ్వాలని విన్నవించారు. ఐడీకార్డులివ్వాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలనీ, రూ.10 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని వీఓఏలు మార్చి 21 నుంచి ఆన్‌లైన్ పనులను నిలిపేశారన్నారు. అయినా, రాష్ట్ర ప్రభుత్వం చలనం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 18 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించామని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు సుధాకర్, శ్రీకాంత్, సోమన్న, ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజ్‌కుమార్, ఎం.నగేశ్, ఉపాధ్యక్షులు వి.సుధాకర్, కోశాధికారి సుమలత, ఉపాధ్యక్షులు వసియాబేగం, రాష్ట్ర కార్యదర్శులు వెంకటయ్య, రమేశ్, శోభ, తదితరులు పాల్గొన్నారు.

రేపటినుంచి 'పది' మూల్యాంకనం

- పరిశీలకుల నియామకం
- ముగిసిన టెన్త్ ప్రధాన పరీక్షలు
- సోషల్ స్టడీస్‌కు 99.63 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి ప్రధాన పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. ఈనెల మూడో తేదీ నుంచి ఈ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. గురువారంతో పరీక్షలన్నీ పూర్తవుతాయి. మొదటి రోజే ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష ప్రారంభమైన ఏడు నిమిషాలకే అంటే ఉదయం 9.37 గంటలకు ప్రశ్నాపత్రం వాట్సాప్‌లో బయటకొచ్చింది. రెండోరోజు హిందీ ప్రశ్నాపత్రం కూడా వాట్సాప్ ద్వారా బయటకొచ్చింది. ప్రశ్నాపత్రాలు బయటికి రావడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్) పరీక్ష నుంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. మంగళవారం సోషల్ స్టడీస్ పరీక్ష ప్రశాంతంగా ముగియడంతో విద్యాశాఖ అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. పదో తరగతి విద్యార్థుల జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఈనెల 21వ తేదీ వరకు తొమ్మిది రోజులపాటు మూల్యాంకనం ప్రక్రియ సాగుతుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 18 మూల్యాంకన కేంద్రాలున్నాయని వివరించారు. ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు విద్యాశాఖ అధికారులను మూల్యాంకన కేంద్రాలకు పరిశీలకులుగా నియమించామని పేర్కొన్నారు. హైదరాబాద్, సంగారెడ్డికి ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఎం రాధారెడ్డి, నల్లగొండ, యాదాద్రి భువనగిరికి తెలంగాణ గురుకుల కార్యదర్శి, మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు సిహెచ్ రమణకుమార్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరికి వయోజన విద్య సంచాలకులు జి ఉషారాణి, వరంగల్‌కు సైట్ డైరెక్టర్ ఎస్ విజయలక్ష్మి బాయి, ఖమ్మంకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాల ముద్రణ సంస్థ డైరెక్టర్ ఎస్ శ్రీనివాసాచారి, కరీంనగర్, సిద్దిపేటకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ డిప్యూటీ డైరెక్టర్ ఎం సోమిరెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్‌కు వరంగల్ ఆర్జేడీ కె సత్యనారాయణరెడ్డి, నిజామాబాద్‌కు పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ పి మదన్‌మోహన్, మంచిర్యాల, జగిత్యాలకు ఐఏఎస్‌ఈ ప్రిన్సిపాల్ ఏ ఉషారాణి, నాగర్‌కర్నూల్‌కు సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ బి వెంకటనర్సమ్మ, మహబూబ్‌నగర్‌కు హైదరాబాద్ ఆర్జేడీ ఈ విజయలక్ష్మిని పరిశీలకులుగా నియమించామని వివరించారు.

16 మంది విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులు

సోషల్ స్టడీస్ పరీక్షకు 4,86,194 మంది దరఖాస్తు చేసుకుంటే, 4,84,384 (99.63 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సామాజిక ఉద్యమాలకు సంఘీభావ నిధి ఇవ్వండి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సామాజిక ఉద్యమాలకు సంఘీభావ నిధిని ఇవ్వాలనీ, కార్మికవర్గం చేస్తున్న పోరాటాలకు అండగా నిలవాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ నెల ఆరో తేదీ నుంచి 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలను సీఐటీయూ నిర్వహిస్తున్నది. అందులో భాగంగానే సంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రంగారెడ్డి జిల్లా, కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో రాష్ట్ర కార్యదర్శి భూపాల్, సంగారెడ్డి జిల్లా, భానూర్‌లో రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్, వరంగల్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు సామాజిక సంఘీభావ నిధిని వసూలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాజ్యాంగాన్ని రక్షించుకొని సామాజిక న్యాయాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఈ క్యాంపెయిన్ సాగుతున్నదని చెప్పారు. కుల వివక్ష, అంటరానితనం, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడే సంఘాలను బలపర్చాలని కోరారు. సామాజికోద్యమాలకు ఆర్థిక చేయూతనివ్వడానికి రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 14 వరకు ఉద్యోగ, కార్మికుల నుంచి ఫండ్ క్యాంపెయిన్ చేస్తున్నామని చెప్పారు. తమ ఉద్యమాలకు సహకరించాలని ప్రజలను కోరారు.

మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన పూలే..

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య
- సీఐటీయూ కార్యాలయంలో పూలే జయంతి



నవతెలంగాణ-అడిక్ మెట్

అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళల అభ్యున్నతి కోసం జోతిరావు పూలే అహర్నిశలూ కృషి చేశారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య అన్నారు. హైదరాబాద్ ముషీరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అధ్యక్షతన జ్యోతిరావు పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ.. పూలే, అతని భార్య సావిత్రిబాయి పూలే దేశంలో మహిళలకు విద్య నేర్పడానికి మార్గదర్శకులుగా నిలిచారన్నారు. పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. 1848లో బాలికల విద్య కోసం పూలే పూణేలో పాఠశాల ప్రారంభించారని, వితంతువుల కోసం ఒక గృహాన్ని స్థాపించారని తెలిపారు. వేదాలను పవిత్రంగా భావించడాన్ని వ్యతిరేకించారని. విగ్రహారాధనను ఖండించారని చెప్పారు. నేటి తరాలకు ఆయన ఆదర్శమని, ఆశయాల సాధన కోసం పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుయ ఎస్‌వి.రమ, పి.జయలక్ష్మి, కార్యదర్శులు జె.వెంకటేష్, బి.మధు, పి.శ్రీకాంత్, కార్యకర్తలు వై.సోమన్న, పి.సుధాకర్, ఎ.సునీత, ఎస్.ఎస్.ఆర్.ఎ. ప్రసాద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎల్బీస్టేడియంలో ఇఫ్తార్

- ఏర్పాట్లు పూర్తి : మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతియేట ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. మంగళవారం ఎల్బీస్టేడియంలో ఇఫ్తార్ విందు ఏర్పాట్లను మంత్రి మహమూద్ అలీతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకర్లతో మాట్లాడారు. మత సామరస్యం వెల్లివిరిసే విధంగా రంజాన్ వేడుకలు నిర్వహించడం జరుగుతున్న దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదా రు ఎకే ఖాన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఇంతియాజ్, హజ్ కమిటీ చైర్మెన్ సలీమ్, వక్ఫ్‌బోర్డు చైర్మెన్ మసీవుల్లా,ఉర్దూ అకాడమీ చైర్మెన్ ముజీబ్, మైనార్టీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ నదీమ్, డైరెక్టర్ షఫీ ఉల్లాఖాన్ ఉన్నారు.

మరో రైతాంగ పోరాటానికి సిద్ధమవుతాం

- ఏఐకేఎస్ జెండావిష్కరణలో టి సాగర్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మరో రైతాంగ పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ పిలుపునిచ్చారు. మంగళరం హైదరాబాద్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంఘం సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, నాయకులు ఆంజనేయులు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం. ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడటమే పూలేకి అర్పించే నివాళి

- వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలను నిర్వహించడమే జ్యోతిరావు పూలేకు అర్పించే నిజమైన నివాళి అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో పూలే 197వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత వర్గాలకు చెందిన వారు అట్టడుగు వర్గాలకు, మహిళలకు చదువును చెప్పేందుకు నిరాకరిస్తే తన భార్యకు స్వయాన చదువు నేర్పి ప్రత్యేక బడులను పెట్టి మహిళలకు చదువు నేర్పించారని గుర్తు చేశారు. పెత్తందారుల దోపిడీ, వివక్షలను వివరిస్తూ గులాంగిరి పుస్తకాన్ని రాశారని చెప్పారు. ఆధునిక సమాజంలో కూడా కులం పేరుతో గ్రామ బహిష్కరణలు, రెండు గ్లాసుల పద్ధతిని పాటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అసమానతలు లేని సమాజ స్థాపన కోసం పోరాటాన్ని నిర్వహించాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ ఆంజనేయులు,గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, జంగారెడ్డి, శోభన్ నాయక్ పాల్గొన్నారు.

త్వరగా కోలుకోవాలి..

- సీపీఐ నేత పువ్వాడను పరామర్శించిన మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అనారోగ్యానికి గురై రెండు వారాలుగా హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీపీఐ జాతీయ నాయకుడు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తండ్రి పువ్వాడ నాగేశ్వరరావును టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పువ్వాడ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

నా కాలికి గాయమైంది..విశ్రాంతి తీసుకుంటున్నా...

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తన కాలికి గాయమవ్వటంతో వైద్యుల సలహా మేరకు మూడు వారాలపాటు విశ్రాంతి తీసుకోనున్నట్టు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా సహకారం కోసం తన కార్యాలయం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.


సంపాదకీయం

నిఘా నీడలో...

'అలలపై నిఘా, అలలు కనే కలలపై నిఘా, చిరుగాలి సితారా సంగీతంపై నిఘా, అలలపై కదిలే పడవలపై నిఘా, పడవల తెరచాపలపై నిఘా, తెరచాపల తెల్లదనంపై నిఘా' ప్రముఖ కవి శివసాగర్ అన్న వ్యాఖ్యలు మోడీ సర్కారుకు సరిగ్గా సరిపోతాయి.

'రైట్స్ అండ్ రిస్క్ అనాలసిస్ గ్రూప్' నివేదిక ప్రకారం ఒక్క 2021లోనే దేశవ్యాప్తంగా ఆరుగురు పాత్రికేయులు దారుణ హత్యలకు గురయ్యారు. వివిధ దాడుల్లో మరో వంద మందికి పైగా బాధితులయ్యారు. పదమూడు వార్తాపత్రికలు, మీడియా సంస్థలు వేధించబడ్డాయి. తమకు ఎదురే ఉండకూడదనే అప్రజాస్వామిక ఆలోచనను నెత్తినమోస్తున్న మోడీ సర్కార్, పత్రికలపై కూడా అదే కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తోంది. విమర్శనాత్మక పాత్రికేయంపై ప్రభుత్వ, ప్రభుత్వేతర పెత్తందారీ శక్తుల్లో పోనుపోను అసహనం పెచ్చరిల్లుతోంది.

సాంకేతిక పురోగతితో పారదర్శకత మెరుగుపడాలి. పౌరులు అభిప్రాయాల వ్యక్తీకరణకీ, భావాల కలబోతకీ గల అవకాశాల్ని విస్తృతం చేయాలి. కానీ, అందుకు విరుద్ధంగా మనుషుల కదలికలపై నిఘా పెంచడమంటే రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛని కాలరాయడమే. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలను తప్పుదోవ పట్టించే అసత్య సమాచారమేదీ ఆన్‌లైన్‌లో వ్యాప్తిచెందకుండా చూడటం కోసమంటూ... సవరించిన 2021 ఐటీ నిబంధనలను నాలుగు రోజుల క్రితం సర్కారు నోటిఫై చేసింది. ఆ ప్రకారం, సామాజిక మాధ్యమాలు, అంతర్జాల సేవలు అందించే సంస్థలు 'సురక్షితం'గా మనగలగాలంటే ఆ సర్కారీ విభాగం నకిలీ వార్తలుగా తేల్చిన వాటిని తక్షణమే తొలగించాల్సి ఉంటుంది. వార్తల తప్పొప్పులను నిర్ధారించే సర్వాధికారాలను ప్రభుత్వం తనకుతాను కట్టబెట్టుకోవడంపై 'ఎడిటర్స్ గిల్డ్' ఆందోళన వ్యక్తంచేసింది. అర్థవంతమైన సంప్రదింపులేవీ లేకుండా ఏకపక్షంగా నిబంధనల మార్పుడమేమిటని ప్రశ్నించింది.



సామాజిక ఉద్రిక్తతలు, హింసాత్మక ఘటనలకు కారణభూతమవుతున్న కల్పిత వార్తలను కట్టడి చేయడం, ప్రజాశ్రేయస్సు దృష్ట్యా కచ్చితంగా అవసరమే! కానీ, ఆ నెపంతో ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన భావస్వేచ్ఛను, మీడియాస్వేచ్ఛను హరించే మంత్రాంగంగా ఐటీ నిబంధనల సవరణపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే మన వ్యక్తిగత సమాచారాన్ని చాటుమాటుగా మార్కెట్‌శక్తులకు అమ్ముకుంటున్నారు. తాజాగా పర్సనల్ కంప్యూటర్‌ను కూడా ఎప్పుడంటే అప్పుడు తనిఖీ చేసే దుర్మార్గానికి పాలకులు తెరదీశారు. మనకంటూ వ్యక్తిగత అభిప్రాయాలు ఉండకూడదని, అధికారంలో ఉన్నవారు చెప్పిందే వేదంగా నమ్మాలన్నది ఏలికల అభిప్రాయం. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలు మార్కెట్‌శక్తులకీ, పాలకపార్టీలకి గులాంగిరీ చేస్తున్న నేపథ్యంలో ప్రజల మనోభావాల వ్యక్తీకరణకు వేదికైంది సోషల్‌మీడియా. జనం గోడును పట్టించుకోని ప్రధాన స్రవంతి మీడియాకి ప్రత్యామ్నాయంగా నిలిచింది. దీనిని కూడా నియంత్రించే మహా కుతంత్రానికి తెరదీశారు కమలనాథులు.

కంప్యూటర్ల వినియోగం, ఇంటర్నెట్ విస్తరణ వంటి అవకాశాలపై ఆంక్షలు విధించడమంటే ఎటూ మెసలకుండా చేయడమే. ఎవరు తుమ్మినా, దగ్గినా బెంబేలెత్తే అభద్రతాభావంలో పాలకులు ఉన్నారనడానికి ఇంతకంటే ఉదాహరణలింకేమి కావాలి? ఒక చిన్న మెసేజ్, ఈమెయిల్ కూడా తమ కంటబడకుండా వెళ్ళరాదనే ధూర్తత్వాన్ని పాలకులు ప్రదర్శిస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు వెల్లడించడం పత్రికలూ ప్రసారమాధ్యమాల విధి. మలయాళ వార్తా ఛానెల్ 'మీడియా వన్'పై కేంద్ర ప్రభుత్వ నిషేధాన్ని తొలగిస్తూ కొద్దిరోజుల క్రితం సర్వోన్నత న్యాయస్థానమే ఈ కీలకాంశాన్ని ఉద్ఘాటించింది. ప్రజాస్వామ్య మనుగడకు మీడియా స్వతంత్రత ముఖ్యమైనదని సుప్రీంకోర్టు చెప్పిన మాటలు అక్షరసత్యాలు. 'లైంగికదాడులపై మీడియా కథనాలే ప్రజల్లో చైతన్యానికి కారణమయ్యాయి... పత్రికలు ఎన్నో సామాజిక, రాజకీయ మార్పులు ప్రేరణగా నిలిచాయి' అంటూ సిజెఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ఇటీవల పత్రికాస్వేచ్ఛా పరిరక్షణకు పిలుపిచ్చారు.

ప్రభుత్వ విధానాలను ప్రజాప్రయోజనాల కోణంలో నిష్పాక్షికంగా విమర్శించే పత్రికలూ ప్రసారమాధ్యమాలపై కత్తిగట్టే ధోరణులు దేశీయంగా కొన్నేళ్లుగా విశృంఖలమవుతున్నాయి. మీడియా సంస్థల పీకనులమడానికి రాజద్రోహం వంటి కఠిన శాసనాలను ప్రయోగించిన ఉదంతాలూ గతంలో వెలుగుచూశాయి. రైట్స్ అండ్ రిస్క్ అనాలసిస్ గ్రూప్' నివేదిక ప్రకారం ఒక్క 2021లోనే దేశవ్యాప్తంగా ఆరుగురు పాత్రికేయులు దారుణ హత్యలకు గురయ్యారు. వివిధ దాడుల్లో మరో వంద మందికి పైగా బాధితులయ్యారు. పదమూడు వార్తాపత్రికలు, మీడియా సంస్థలు వేధించబడ్డాయి. తమకు ఎదురే ఉండకూడదనే అప్రజాస్వామిక ఆలోచనను నెత్తినమోస్తున్న మోడీ సర్కార్, పత్రికలపై కూడా అదే కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తోంది. విమర్శనాత్మక పాత్రికేయంపై ప్రభుత్వ, ప్రభుత్వేతర పెత్తందారీ శక్తుల్లో పోనుపోను అసహనం పెచ్చరిల్లుతోంది. రాజ్యాంగ బద్ధమైన పత్రికాస్వేచ్ఛకు అది ప్రాణసంకటమవుతోంది. అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంలో ప్రజల భావస్వేచ్ఛకు ఇది గొడ్డలిపెట్టు. ఈ పాశవిక విధానాల్ని నిరసించడం, ప్రతిఘటించడం ఆలోచనాపరుల కర్తవ్యం.

అతిరహస్యం బట్టబయలు : మిత్రుల మీదా దొంగకన్నేసిన అమెరికా

అందరికీ జోస్యం చెప్పే బల్లి తానే కుడితి తొట్లో పడికొట్టు కున్నట్టుగా ఉంది అమెరికా పరిస్థితి. పదేండ్ల క్రితం కేవలం వందడాలర్ల(రూ.8,200)తో కొనుగోలుకు అందుబాటులో ఉన్న సాఫ్ట్‌వేర్‌తో ఎడ్వర్డ్ స్నోడెన్ అనే ఒక ప్రయివేటు కంపెనీ ఉద్యోగి లక్షలాది పత్రాలను లీకు చేశాడు. స్నోడెన్‌కు ఇటీవలనే పుతిన్ తమ దేశ పౌరసత్వాన్ని ఇచ్చాడు. అంతకు ముందు 1971లో అమెరికా రక్షణ శాఖ పత్రాలు కూడా వెల్లడయ్యాయి. అదే విధంగా 2006 నుంచి ఇప్పటి వరకు దాదాపు కోటి రహస్య పత్రాలను సేకరించి బహిర్గత పరచిన వికీలీక్స్ లక్షలాది అమెరికా రహస్య పత్రాలను వెల్లడించటంతో ప్రాచుర్యం పొందింది.వాటి గురించి అమెరికాలో ఇంకా విచారణ కొనసాగుతూనే ఉంది. ఆ సంస్థలో ప్రముఖుడైన జూలియన్ అసాంజేను పట్టుకొనేందుకు,జైల్లో పెట్టేందుకు వీలైతే మట్టుపెట్టేందుకు చూస్తూనే ఉంది.



ఎం. కోటేశ్వరరావు

ఇప్పుడు మరోసారి అలాంటి సంచలనం మరో విధంగా చెప్పాలంటే రాసిలో తక్కువైనా వాసిలో ఎక్కువ అన్నట్లుగా వెల్లడైన వందకు పైగా పత్రాలు అమెరికా, నాటో కూటమిని పెద్ద ఇరకాటంలో పెట్టాయనటం అతిశయోక్తి కాదు. రహస్యం, అతి రహస్యం అని దాచుకున్న రక్షణశాఖ ఫైళ్లు బయటకు వస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇంకేం వెల్లడౌతాయోనని అమెరికా మల్లగుల్లాలు పడుతోంది. ప్రపంచంలో ఎక్కడేం జరిగినా పసిగట్టి చెబుతామని చెప్పుకొనే అమెరికా తాజాగా తన ఫైళ్లను వెల్లడి చేసింది ఎవరన్నది తేల్చుకోలేక గిలగిలా కొట్టుకుంటున్నది. ఎవరు వాటిని వెల్లడించిందీ తరువాత సంగతి, అసలు ఎంత అజాగ్రత్తగా ఫైళ్ల నిర్వహణ చేస్తున్నదో లోకానికి వెల్లడైంది. అమెరికన్లతో తామేమి మాట్లాడినా అవి వెల్లడికావటం తథ్యంగా ఉంది కనుక ఒళ్లు దగ్గర పెట్టుకొని వ్యవహరించాలనే ఆలోచన, జాగ్రత్తలకు ఇతర దేశాలకు చెందిన అనేక మందిని పురికొల్పింది. తమ గురించిఎలాంటి సమాచారం సేకరించిందో అదెక్కడ వెల్లడి అవుతుందో అన్న ఆందోళన అమెరికా మిత్రదేశాల్లో కూడా తలెత్తింది.

ఈ ఫైళ్లలో ఉన్న అంశాలు వికీలీక్స్, ఇతర వాటి మాదిరి గతంలో జరిగిన ఉదంతాలు, పరిణామాల సమాచారం కాదు. వర్తమానంలో జరుగుతున్న ఉక్రెయిన్ సంక్షోభం, దాని గురించి అమెరికా అంతర్గత అంచనా, ఆందోళనలతో పాటు ఒకే కంచం ఒకే మంచం అన్నట్లుగా ఉండే ఇజ్రాయెల్, దక్షిణ కొరియా, చివరికి తాను చెప్పినట్లు ఆడుతున్న ఉక్రెయిన్ నేత జెలెనెస్కీ మీద కూడా దొంగకన్నేసినట్లు తేలింది. ఉక్రెయిన్ దళాల వద్ద ఉన్న మందుగుండు, ఇతర ఆయుధాలు ఎప్పటివరకు సరిపోతాయి, మిలిటరీలో తలెత్తిన ఆందోళన, ఆ సంక్షోభంలో రోజువారీ అంశాల్లో అమెరికా ఎంతవరకు నిమగ్నమైంది, పెద్దగా బహిర్గతం గాని ఉపగ్రహాలద్వారా సమాచారాన్ని సేకరించే పద్ధతులతో సహా రష్యా గురించి ఎలా తెలుసుకుంటున్నదీ, మిత్ర దేశాల మీద ఎలా కన్నేసిందీ మొదలైన వివరాలున్న పత్రాలు ఇప్పటివరకు వెలికి వచ్చాయి. రష్యన్లు తమ కంప్యూటర్లలోకి చొరబడి(హాకింగ్) సమాచారాన్ని కొల్లగొట్టారని అమెరికా ఒక కథను ప్రచారంలోకి తెచ్చింది. ఆ పత్రాల్లో ఉన్న వివరాలను బట్టి ఆ కథ అంతగా అతకటం లేదని కొందరు చెప్పారు.దాంతో పత్రాల్లో కొంత వాస్తవం కొంత కల్పన ఉందని అమెరికా అధికారులు చెవులు కొరుకుతున్నారు. తాజాగా వెల్లడైన కొన్ని ఫైళ్లు కుర్రాళ్లు ఆటలాడుకొనే వెబ్‌సైట్లలో తొలుత దర్శనమిచ్చాయి.

ఒక కథనం ప్రకారం ఐదునెలల క్రితం అక్టోబరులో కంప్యూటర్‌గేమ్స్(ఆటలు) ఆడుకొనే ఒక డిస్కార్డ్ వేదిక (ఒక ఛానల్) మీద కొన్ని వివరాలు కనిపించాయి. మన దేశంలో ఇప్పుడు నరేంద్రమోడీ- అదానీ పాత్రలతో(గతంలో అమ్మా-నాన్న ఆట మాదిరి) కొంత మంది పిల్లలు ఆడుకుంటున్నట్లుగా ఉక్రెయిన్ సంక్షోభం మీద ఆడుకుంటున్న కుర్రకారులో ఒకడు తనది పై చేయి అని చూపుకొనేందుకు ఎలుగుబంటితో పంది పోరు అంటూ ఒక వీడియోను వర్ణిస్తూ కొన్ని పత్రాలను పెట్టటంతో కొంత మంది భలే సమాచారం అంటూ స్పందించారు. దాంతో ఆ లీకు వీరుడు మరిన్ని జతచేశాడు. ఆ గేమ్‌లో పాల్గొన్నవారు ఉక్రెయిన్ పోరు పేరుతో అప్పటికే నాటో కూటమి విడుదల చేసిన అనేక కల్పిత వీడియోలను కూడా పోటా పోటీగా తమ వాదనలకు మద్దతుగా చూపారు. అనేక మంది ఆ రహస్యపత్రాలు కూడా అలాంటి వాటిలో భాగమే అనుకొని తరువాత వదలివేశారు. ఐదు నెలల తరువాత మరొక ఆటగాడు తన వాదనలకు మద్దతు పొందేందుకు మరికొన్ని పత్రాలను జత చేశాడు. తరువాత అవి ప్రాచుర్యంలోకి వచ్చాయి. వాటిని రష్యన్ టెలిగ్రామ్ ఛానల్ ఎడిట్ చేసి పెట్టింది. దాన్ని బట్టి వాటిని రష్యన్లు సంపాదించి పెట్టారని భావించారు. అంతకు ముందు వాటిని చూసిన వారు ఉక్రెయిన్ పోరు గురించి ప్రచారం చేస్తున్న అనేక అవాస్తవాల్లో భాగం అనుకున్నారు తప్ప తీవ్రమైనవిగా పరిగణించలేదు. చీమ చిటుక్కుమన్నా పసిగడతామని చెప్పుకొనే అమెరికా నిఘా సంస్థలు వాటిని పసిగట్టలేకపోయినట్లా లేక, జనం ఎవరూ నమ్మరులే అని తెలిసి కూడా ఉపేక్షించారా, ఒక వేళ గేమర్స్ మీద చర్యలు తీసుకుంటే లేనిపోని రచ్చవుతుందని మూసిపెడతామని చూశారా అన్నది ప్రస్తుతానికి సమాధానం లేని ప్రశ్నలు. ఆలోచించేకొద్దీ గందరగోళంగా ఉంది.

వెల్లడైన వందకు పైగా పత్రాల్లోని అనేక అంశాలను ఖరారు చేసేందుకు ఇటీవలనే అమెరికా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ మార్క్ మిలే, ఇతర ఉన్నతాధికారులకు వాటిని సమర్పించారు. ఇంత త్వరగా అవి బహిర్గతం కావటం అమెరికన్లను ఆందోళనకు గురిచేస్తోంది. టాప్ సీక్రెట్లుగా పరిగణించే పత్రాలకు అంగీకారం, వాటిని పరిశీలించేందుకు అనుమతించే వారి సంఖ్య గురించి చెబుతూ 2019లో పన్నెండు లక్షల మందికి అవకాశం ఉన్నట్లు అమెరికా నేషనల్ ఇంటలిజెన్స్ డైరెక్టర్ కార్యాలయం ఇటీవలనే వెల్లడించింది. అందువలన వారిలో ఎవరైనా వాటిని వెల్లడించాలనుకుంటే ఆ పని చేయవచ్చు. అమెరికా ప్రభుత్వ విధానాలు నచ్చని ఎడ్వర్డ్ స్నోడెన్ ఒక కాంట్రాక్టర్ వద్ద పని చేస్తున్నపుడు తనకు అందుబాటులోకి వచ్చిన అనేక అంశాలను బహిర్గతపరిచాడు. టెలికమ్యూనికేషన్ కంపెనీలతో చేతులు కలిపి అమెరికా జాతీయ భద్రతా సంస్థ, ఐదు కళ్ల పేరుతో అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ గూఢచార సంస్థలతో కలసి జరుపుతున్న నిఘా బండారాన్ని వెల్లడించాడు. అమెరికా అధికారపక్షం డెమోక్రాట్లు, ప్రతిపక్షం(పార్లమెంటు దిగువసభలో మెజారిటీ పార్టీ) రిపబ్లికన్ల మధ్య ఉన్న విబేధాలు కూడా ఈ లీకుల వెనుక ఉండవచ్చన్నది

> పదేండ్ల నాటికి ఇప్పటికీ అమెరికాను ఎదుర్కోవటంలో చైనా, రష్యా సామర్థ్యం పెరిగింది. తాజా పత్రాలు అమెరికా ఎత్తుగడలను కూడా కొంత మేరకు వెల్లడించినందున వచ్చే రోజుల్లో వాటిని పక్కన పెట్టి కొత్త పథకాలు రూపొందించాలంటే నిపుణులకు సమయం పడుతుంది. మిగిలిన దేశాలకూ వ్యవధి దొరుకుతుంది. బలాబలాలను అంచనా వేసుకొనేందుకు వీలుకలుగుతుంది. ఇదొకటైతే అనేక దేశాలు అమెరికా, పశ్చిమ దేశాలతో సంబంధాల గురించి పునరాలోచించుకొనే పరిస్థితిని కూడా కల్పించింది.




మరొక కథనం. నాటోలోని పశ్చిమ దేశాలు కొన్ని అమెరికా వైఖరితో పూర్తిగా ఏకీభవించటం లేదు. అందువలన అవి కూడా దీని వెనుక ఉండే అవకాశం ఉంది. ఉక్రెయిన్ పోరులో పుతిన్ సేనలను ఓడించటం అంత తేలిక కాదని భావిస్తున్న అమెరికా కొంత మంది విధాన నిర్ణేతలు వివాదానికి ముగింపు పలికేందుకు ఈ లీక్ దోహదం చేస్తుందని భావించి ఆ పని చేసి ఉండవచ్చని కూడా చెబుతున్నారు. రష్యా గనుక వీటిని సంపాదించి ఉంటే దానిలో ఉన్న అంశాలను తనకు అనుకూలంగా మలచుకొనేందుకు చూస్తుంది తప్ప బహిరంగపరచదు అన్నది ఒక అభిప్రాయం. కష్టపడి సంపాదించిందాన్ని బహిర్గతం చేస్తే శత్రువు ఎత్తుగడలు మారిపోతాయి.

ఉక్రెయిన్ సంక్షోభాన్ని చర్చల ద్వారా పరిష్కరించేందుకు అమెరికా సుముఖంగా లేదని, అతి పెద్ద ఆటంకం అన్నది ఈ పత్రాల్లో తేటతెల్లమైంది. కీలకమైన గగనతల రక్షణ వ్యవస్థల కొరత, బఖ్‌ముట్ పట్టణాన్ని పట్టుకోవటంలో పుతిన్ సేనల విజయం వంటి అనేక అంశాలు ఆ పత్రాల్లో ఉన్నాయి. ఈ పత్రాల్లోని సమాచారం కట్టుకథలైనా అది ప్రచారంలోకి తేవటం మానసికంగా ఉక్రెయిన్‌ను దెబ్బతీసేదిగా ఉంది. ఉద్రిక్తతలు పెరిగి మిలిటరీ రంగంలోకి దిగితే డాన్‌బోస్ ప్రాంతాన్ని పుతిన్ సేనలు అదుపులోకి తీసుకుంటాయని అమెరికాకు ముందుగానే తెలుసునని కూడా వెల్లడైంది. ఇప్పటివరకు ఉక్రెయిన్ పోరులో రెండు లక్షల మంది రష్యన్ సేనలు మరణించినట్లు సిఐఎ, అమెరికా, నాటో కూటమి దేశాలన్నీ ఊదరగొట్టాయి. ఈ పత్రాల ప్రకారం పదహారు నుంచి 17,500 మధ్య మరణించి ఉండవచ్చని పేర్కొన్నారు. అదే విధంగా ఎస్-300 గగనతల రక్షణ వ్యవస్థ క్షిపణులు మే రెండవ తేదీ వరకే సరిపోతాయని పేర్కొన్నారు. ఇవన్నీ ఉక్రెయిన్ మిలిటరీ, దానికి మద్దతు ఇస్తున్న తూర్పు ఐరోపా, ఇతర దేశాల నమ్మకాలను దెబ్బతీసేవే. మిత్రదేశాల కంటే తొత్తు దేశాలుగా పేరు మోసిన ఇజ్రాయెల్, దక్షిణ కొరియాల మీద కూడా అమెరికా దొంగ కన్నేసినట్లు దాని రాయబారులు పంపిన నివేదికలు వెల్లడిస్తున్నాయి. న్యాయవ్యవస్థలో నెతన్యాహు ప్రభుత్వం తలపెట్టిన సంస్కరణలను వ్యతిరేకించాల్సిందిగా జనాన్ని అక్కడి గూఢచార సంస్థ మొసాద్ రెచ్చగొట్టినట్లుగా అమెరికా పత్రాల్లో ఉంది. అదే విధంగా మరొక దేశానికి వ్యతిరేకంగా ఇంకాకరికి ఆయుధాల సరఫరా తమ విధానాలకు వ్యతిరేకం అని చెబుతున్నా ఉక్రెయిన్‌కు మూడులక్షల 30వేల ఫిరంగి మందుగుండు సరఫరా చేయాలని దక్షిణ కొరియాను అమెరికా ఒత్తిడి చేసింది. ఫలానా తేదీలోగా జరగాలని కూడా ఆదేశించింది. ఇదంతా కేవలం నలభై రోజుల క్రితం జరిగింది. ఇది దక్షిణ కొరియాను ఇరుకున పెడుతుంది. పక్కనే ఉన్న రష్యా ఈ పరిణామాన్ని తేలికగా తీసుకోదని అక్కడి పాలక పార్టీ భావిస్తున్నది.

గతంలో స్నోడెన్, మానింగ్, వికీలీక్స్ వెల్లడించిన పత్రాలలో ఉన్న సమాచారం ఎక్కువ భాగం పాతదే కానీ అమెరికా దుష్ట పన్నాగాలను లోకానికి వెల్లడించింది. తాజా సమాచారం వర్తమాన అంశాలది కావటం అమెరికాకు ఆందోళన కలిగిస్తోంది. పదేండ్ల నాటికి ఇప్పటికీ అమెరికాను ఎదుర్కోవటంలో చైనా, రష్యా సామర్థ్యం పెరిగింది. తాజా పత్రాలు అమెరికా ఎత్తుగడలను కూడా కొంత మేరకు వెల్లడించినందున వచ్చే రోజుల్లో వాటిని పక్కన పెట్టి కొత్త పథకాలు రూపొందించాలంటే నిపుణులకు సమయం పడుతుంది. మిగిలిన దేశాలకూ వ్యవధి దొరుకుతుంది. బలాబలాలను అంచనా వేసుకొనేందుకు వీలుకలుగుతుంది. ఇదొకటైతే అనేక దేశాలు అమెరికా, పశ్చిమ దేశాలతో సంబంధాల గురించి పునరాలోచించుకొనే పరిస్థితిని కూడా కల్పించింది. తమ గురించి, తమ అంతర్గత వ్యూహాల్లో ఎలాంటి జోక్యం చేసుకుంటున్నదో అనే అనుమానాలు తలెత్తుతాయి. ఉక్రెయిన్, జెలెనెస్కీ ఏమైనా అమెరికాను ఎక్కువగా ఆందోళన పరుస్తున్నదీ ఈ అంశాలే అని చెప్పవచ్చు. ఇంకెన్ని పత్రాలు బహిర్గతం అవుతాయో చూడాల్సి ఉంది.

సెల్:8331013288



గైర్హాజరు!

మిత్రో!
ప్రతి గైర్హాజరూ
ఒక సత్యాగ్రహం వంటిదే!

వాగ్దాలన్నీ శుష్క వాగ్దానాలైనప్పుడు
కుర్చీ వేసినా మదత మంచమేసినా
పక్కాగా గైర్హాజరే!

ఈ మట్టిది ఆది నుంచీ
వివక్ష ఏ రూపంలో ఉన్నా
ఎదురు నిల్చి పోరాడే తత్వమే!

బలాన్నో బలగాన్నో చూసి
జడిసే స్వభావం
తెగింపున్న తెలంగాణకు లేదు!

దేశమంతా మోకరిల్లుతున్నా
పిడికిలెత్తుతుంది ఇక్కడే
కుట్రలు భగ్నం చేస్తుందిక్కడే!

విడగొట్టు పడగొట్టు
ఎప్పటికైనా అది వితండ వాదమే
నిర్మించు నిలబెట్టు సకల జన సమ్మతమే!

యుద్ధ మేఘాలు కమ్ముకొస్తుంటే
బెదిరింపుల ఉరుముల
మెరుపులు సహజమే
ఎలుగెత్తిన స్వరం ఎప్పటికీ ఒంటరి కాదు!

ఆచరించే మార్గం సరియైనదైతే
అనుసరించే పాదాలు
కాశీ నుండి కన్యాకుమారి వరకు!

అపాత్ర మిత్ర వాత్సల్యమూ
ఎనిమిదో వ్యసనమే
ఇద్దరిలో ఎవరి చేతులు
కాలినా బద్ధ శతత్వమే!


అమ్మకాలు తెలిసి వారిని నమ్మడం
ఒక చేదు అనభవమే
రాబోయే ఫలితాలు విజ్ఞతకు సంకేతాలే!!

- కోట్ల వెంకటేశ్వర రెడ్డి
9440233261.

హాష్మి 'రాజకీయ రంగస్థలం'

ప్రజా జీవితాలకు - రాజకీయాలకు మౌలిక సంబంధం ఉన్నదనే విషయం చాలా సందర్భాల్లో విస్మరణకు గురవుతుంది. ముఖ్యంగా కళారంగంలో...

'నాటు నాటు నాటు' పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిందని పొంగిపోవడం లేదని సంగీతదర్శకులు కీరవాణి అంటే, 'అద్భుతం లాంటి నిజం' అని రచయిత చంద్రబోస్ సంబరపడిపోయారు. 'బలంగం', రంగమార్తాండ' వంటి చిత్రాల్లో భావద్వేగాలే ప్రధాన భూమిక పోషించాయనే విషయం తెలిసిందే. అయితే వాటి ప్రాధాన్యతను తక్కువ చేయడంలేదు. కానీ అదే సందర్భంలో భావోద్వేగాలకు - జీవితంలోని సుఖదుఃఖాలకు తెరవెనుక నడిచే రాజకీయాలే కారణభూతమనే విషయాన్ని కాదనలేం. అందుకే లెనిన్ మహాశయుడు అంటాడు... మీరు రాజకీయాల్లో జోక్యం చేసుకోకపోతే రాజకీయాలే మీ జీవితాల్లో చివరకు జోక్యం చేసుకుంటాయని.



కె శాంతారావు
9959745723

రాజకీయాలను - కళారంగాన్ని తన జీవితకాలం పర్యంతం అనుసంధానించిన వాడు కామ్రేడ్ సఫ్దర్ హష్మి. 1954 ఏప్రిల్ 12వ తేదీన జన్మించిన హష్మి, 1989 జనవరి 1న ఢిల్లీకి సమీపాన ఘజియాబాద్ కార్మికవాడల్లో 'హల్లాబోల్' నాటిక ప్రదర్శిస్తుండగా కాంగ్రెస్ కిరాయి గూండాల చేతిలో అమానుషంగా హత్యగావించబడిన విషయం విదితమే. స్వానుభవంతో తాను రూపొందించిన ఆధునిక వీధినాటిక ప్రక్రియను ఆ విధంగా పోరాటాయుధంగా మలచి పీడిత ప్రజలకు అందించాడు. సమకాలీన ప్రజా కళాకారులకు అలా తిరుగులేని మార్గదర్శకుడయ్యాడు.

అక్రమాలు, దోపిడీ, అణచివేత తీవ్రమవుతున్న కొద్దీ ప్రజా ఉద్యమాలు పెల్లుబుకుతూనే ఉంటాయి. ఈ పెల్లుబికే ప్రజా ఉద్యమాల్లో రంగస్థలాన్ని (థియేటర్‌ను) చైతన్యవంతంగా మమేకం చేయడం, అదీ ఓ రాజకీయ కర్తవ్యంగా గుర్తెరిగి దీక్షగా చేయడం సాధారణమైన పనికాదు, ప్రాపంచిక దృక్పథం, కళానైపుణ్యం, స్థానిక ప్రజల సాంస్కృతిక స్థాయి, అన్నింటిని గమనంలోకి తీసుకుని సందర్భోచిత చాకచక్యంతో పనిచేసినప్పుడు మాత్రమే వీధినాటికను శక్తివంతంగా ఉద్యమాల్లో మమేకం చేయగలం. ఇది కత్తిమీద సాములాంటి కష్టసాధ్యమైన పని అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

హష్మి వీటన్నిటా నిర్మాణాత్మకంగా కృషి చేశాడు గనుకనే అందరికంటే ఓ మెట్టు పైస్థాయిలో ఉన్నాడు. కళకు తప్పనిసరిగా ఓ సామాజిక ప్రయోజనం ఉన్నదని నమ్ముతూ, వీధుల్లో ప్రదర్శించే ప్రతికళను (రంగస్థలంను) ప్రజా కళగా హష్మి భావించలేదు.

ఎక్కడబడితే అక్కడ, ఎలా బడితే అలా, అలరించే కళలు పుంఖాను పుంఖాలుగా ఉంటాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉంటాయి. కానీ వీటిల్లో ఆలోజింపచేసేవి ఎన్ని? కదిలించేవి ఎన్ని? ప్రజలను ఉద్యమబాటన నడిపించేవి ఎన్ని? ఉరకలతో పరుగులెత్తించేవి ఎన్ని? ఇవన్నీ ప్రజా కళాకారులు ఎప్పటికప్పుడు ప్రశ్నించుకోవాల్సిందే. నిత్యవిద్యార్థిలా తమని తాము సరిదిద్దుకోవాల్సిందే.

ఒక పక్క నిరంతరం మారుతున్న రాజకీయాలను అధ్యయనం చేయాలి. మరో పక్క కళారంగంలో వస్తున్న నూతన పోకడల్లో సానుకూలమైన వాటిని అధ్యయనం చేయాలి. ప్రజాకళాకారులు ఈ జోడుగుర్రాల స్వారీ అధ్యయనాన్ని ఆపకుండా నిత్యం కొనసాగించాలని హష్మి నొక్కి చెబుతాడు. ఒకటి ముందుకు పోతే రాజకీయవాదిగాను, మరొకటి ముందుకుపోతే కేవలం కళాకారునిగాను మిగిలిపోయే అవకాశం ఉన్నదని హెచ్చరిస్తాడు. రాజకీయ చైతన్యాన్ని అత్యున్నత చైతన్యంగా హష్మి భావిస్తాడు. తమను ఎవరు ఎలా పాలిస్తున్నారో కచ్చితంగా ప్రజలు తెలుసుకోవాలి. అక్రమాలని ప్రశ్నించాలి. హక్కుల్ని సాధించుకోవాలి. అదీ సమిష్టి ఉద్యమాల ద్వారా, సమరశీల పోరాటాలు ద్వారా. మనప్రజాస్వామ్య జీవన గమనంలోనే ఈ చారిత్రక సత్యం ఇమిడి ఉన్నది. దీనిని విస్మరిస్తే ఎలా..? ప్రజా రాజకీయాలు అంటే ఇవిగాక మరేమిటి?' అని అడుగుతాడు.

'వీధి నాటిక ప్రక్రియ' ఒక వార్తా పత్రికను దృశ్యమాన రూపంలో నడిపించడం వంటిది. సమకాలీన అంశాలమీద, రోజువారీ పరిణామాల మీద, వార్తా పత్రికలకు ఏది మంచి? ఏది చెడు? అన్న వివేచన కలిగించేలా వార్తలు ఇస్తాయో... వీధినాటిక దృశ్యమానరూపంలో ఆపని చేయగలగాలి. వీధినాటికను కేవలం ప్రచారాందోళన సాధనంగా పరిమిత దృష్టితో చూడకూడదు. సాంస్కృతికంగా వెనుకబడి ఉన్న కార్మికులకు కష్టజీవులకు ఆ భర్తీ చేయగల సాధనంగా వీధినాటిక ప్రక్రియను మలచాలి' అని దిశానిర్దేశం చేశాడు హష్మి. అంటే ఆధునిక వీధినాటిక సిద్ధాంత రూపకర్త హష్మీ అని చెప్పక తప్పదు.

1978లో ఆనాటి కార్మికవర్గం సమస్యలపై 'మిషన్' వీధినాటికను తన జనమ్ బృందంచే ప్రదర్శింపజేసాడు హష్మి. అనూహ్య ఆదరణ లభించింది. ఏమిటిది? ఎందుకిలా సాధ్యపడింది? బృందంలోని ప్రతి ఒక్కరిలో అదే మధనం. ఏ హంగులూ లేవు. ఆహార్యం, తెరల ఆర్భాటాలు కానరావు, పట్టపగలు నడిరోడ్డుపై ప్రదర్శన. అప్పుడు అర్థమయింది... విషయం వారిదైతే (ప్రేక్షకులదైతే) ఓ ప్రధాన సమస్యను వారు ఎదుర్కొంటుంటే, దానినే ఇతివృత్తంగా తీసుకుంటే చాలా తేలికగా ఆ కళారూపానికి ఆ ప్రజానీకం ఆకర్షితమవుతుందని. వారి ప్రత్యక్ష అనుభవంలోకి వచ్చింది. 'ఈ ప్రాతిపదికపైనే వీధినాటిక స్వభావాన్ని మనం పసిగట్టాలి. అవసరమైన కొత్త వ్యాకరణం (గ్రామర్) కనిపెట్టాలి' అనే నిర్ణయానికి హష్మి రావడం, ముసాయిదాను రూపొందించి ప్రతిపాదించడం అన్ని వెన్వెంటనే జరిగిపోయాయి. ఈ వీధినాటిక సిద్ధాంత పత్రం చిన్నదే గావచ్చు. కానీ అది భావోద్వేగ పరంగానే కాదు హేతుబద్ధంగా కూడా ఉంటుందని హష్మి సహచరుడు సుధన్వాదేశ్ పాండే తను రచించిన 'హల్లాబోల్' గ్రంథంలో పేర్కొంటాడు.

హష్మి నాటకాలు 'హల్లా బోల్', 'చక్కాజామ్', 'ఔరత్', 'గావ్ సే షెహర్ తక్', 'మత్ బాటో ఇన్‌సాన్ కో' మొదలైనవన్ని ఇదే వ్యాకరణంతో కష్టజీవుల ఇతివృత్తాలతో సాగుతాయి. పాలకుల రాజకీయ విధానాల కారణాన ఆ జీవితాలు ఎలా ఆటుపోట్లకు లోనవుతున్నాయో తెలుపుతూ, సంఘటితంగా పోరాడి సమస్యను పరిష్కరించుకోవాల్సిన సత్యాన్ని చాటుతాయి.

అయితే ఈ చెప్పే పద్ధతి కేవలం నినాదప్రాయంగా ఉంటే ఆ కళారూపం ఆందోళనారూపంగానే ఆగిపోతుంది. కళాత్మకంగా చెప్పగలిగినప్పుడు మాత్రమే అది ప్రజల్ని కదిలించగలదు. ప్రజల హృదయాలను హత్తుకుని కదిలించేలా రసాత్మకంగా చెప్పగలిగామా లేదా అన్నది ప్రజాకళాకారులకు ఎప్పుడూ పరీక్షే.

ఇక్కడే కళాకారుల ప్రతిభ, కౌశల్యం, నైపుణ్యం తప్పనిసరి. ఇది సాధన ద్వారానే వస్తుందని హష్మికి స్పష్టంగా తెలుసుగనుకనే నిత్యం రాజకీయ అవగాహనతో కూడిన కళాకారుల వర్క్‌షాపుల్లో, శిక్షణా శిబిరాల్లో ఓ బోధకుడిగా మునిగితేలేవాడు. అందుకే హష్మి వీధినాటిక ప్రక్రియ రాజకీయ రంగస్థలంగా (పొలిటికల్ థియేటర్) గణతికెక్కింది. ప్రజా కళాకారులకు ఇది శిరోధార్యం.


సాంస్కృతిక సేనాని... కార్మిక పోరాట వారధి

దేశ రాజధాని నుదుట చెరగని నెత్తుటితిలకం హష్మి! భావిస్వర బాస్వరాన్ని మండించే సూర్యరశ్మి హష్మి!! వీధినాటికలతో పాలకుల వైఫల్యాల్ని ఎలుగెత్తిచాటిన కళాకారుడు హష్మి. ప్రజాకళలకే జీవితం అంకితం చేసిన నాయకుడు హష్మీ. చివరకు ఆ కళాప్రాంగణంలోనే ప్రభుత్వ కిరాయిగుండాల చేతిలో హత్యకు గురైన చిరస్మరణీయుడు.

ఆయన గురించి తెలుసుకునే ముందు ఒక్కమాట. పీవీ నరసింహారావు హయాంలో ప్రారంభించబడిన నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష కార్మిక సంఘాలు నిర్వహించిన మొదటి సార్వత్రిక సమ్మె సందర్భంగా నిర్వహించిన "అప్పా-అమ్మకమా" వీధి నాటకం తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రదర్శనలు ఇవ్వ బడింది. అందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సింగరేణి ప్రాంతంలో ఇచ్చిన ప్రదర్శనల్లో ప్రజానాట్యమండలి కళాకారులు సఫ్దర్ హష్మిని స్మరించు కుంటూ పాడే గీతంలోని చరణం, ఆనాటికలో నటులుగా ఉన్న నాకు, ఉద్యమ సహచరుడైన ముత్యంరావు లాంటి వాళ్లకు హష్మీ గురించి అంతగా తెలియదు. కానీ ఆయన రూపొందించిన వీధి నాటికలతో ప్రభుత్వాలను



గీట్ల ముకుందరెడ్డి
9490098857



ఉక్కిరిబిక్కిరి చేసేవి. ఆయనొక వీధి నాటిక అధునిక రూపకర్త. ప్రజల్లో చైతన్యం నింపిన ఉద్యమకర్త.

హష్మి 1954 ఏప్రిల్ 12న హనీఫ్- క్వామర్ ఆజాద్ హష్మిలకు ఢిల్లీలో జన్మించారు. అక్కడే తన పాఠశాల విద్యను పూర్తి చేశాడు. సెయింట్ స్టీఫెన్స్ కళాశాల నుండి ఆంగ్ల సాహిత్యంలో పట్టభద్రుడయ్యాడు. ఢిల్లీ విశ్వ విద్యా లయం నుండి ఆంగ్లంలో ఎం.ఎ. పూర్తి చేశారు. ఆ సమయంలో హష్మీ ఎస్ఎఫ్ఐ సాంస్కృతిక విభాగంతో సంబంధం ఏర్పరచుకున్నారు. 1977 బీహార్లో దళిత వ్యవసాయ కూలీలను కాల్చిచంపిన భయంకరమైన సంఘటన ఆధారంగా ఈ సంఘం మొదటి వీధి నాటకం "బెల్చి" మొదటి ప్రదర్శన 1978లో జరిగింది. మొత్తం 2500 ప్రదర్శనలు జరిగాయి. 1978లో మెషిన్ వీధి నాటికతో పెద్ద ఎత్తున ప్రజల్లోకి వెళ్లారు. 20 నవంబర్ 1978న రెండు లక్షల మంది కార్మికులతో కూడిన ట్రేడ్ యూనియన్ సమావేశంలో ప్రదర్శించ బడింది. బెల్చి, ది మెషిన్ మధ్య అద్భుతమైన సారూప్యతలు ఉన్నాయి. రెండు నాటకాలు ఒకే సంవత్సరంలో నిర్మించబడ్డాయి. రెండూ వాస్తవ హత్యలపై ఆధారపడి ఉన్నాయి. మిషన్ పారిశ్రామిక శ్రామికవర్గం, బెల్చి గ్రామీణ శ్రామికవర్గం రెండూ నాటక పరంగా కొత్త శైలి నాట కాలు. ఎమర్జెన్సీ స్పందన రెండింటిలోనూ వినిపించింది. రెండూ త్వరగా అనువదించబడ్డాయి. దేశవ్యాప్తంగా ఆడబడ్డాయి. బెల్చి సాహిత్యం సి.జి. కృష్ణస్వామి రాశారు. దళిత కవి సిద్ధలింగయ్య పాటలు రాశారు. మురికివాడల్లో పెద్ద ఎత్తున ప్రదర్శించారు. దాని నటీనటులు కూడా మురికివాడల నుండి తీసుకోబడ్డారు. 1977లో ఎమర్జెన్సీ ముగిసిన తర్వాత చిన్న రైతుల కష్టాలు (గావ్ సే షహర్ తక్), మతాధికారుల ఫాసిజం (హత్యారే, అపరాన్ భైచారే కే), నిరు ద్యోగం (టీన్ కోటి), మహిళలపై హింస (ఔరత్), ద్రవ్యోల్బణం (డిటిసి కి దంధ్లీ)పై నాటకాలు ప్రదర్శించబడ్డాయి. హష్మీ దూరదర్శన్ కోసం అనేక డాక్యుమెంటరీలు, టీవీ సీరియల్ని నిర్మించారు, ఇందులో ఖిల్తి కలియన్ (పూలు మొగ్గలు) గ్రామీణ సాధికారతను పరిశీలించారు. అతను పిల్లల కోసం పుస్తకాలు కూడా రాశారు. భారత ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నికలలో రిగ్గింగ్ చేశారని ఆరోపించ బడినప్పుడు "కుర్సీ, కుర్సీ, కుర్సీ" అనే వీధి నాటకాన్ని నిర్మిం చారు. రాజకీయ కార్యకలాపాల కేంద్రంగా ఉన్న న్యూ ఢిల్లీలోని బోట్ క్లబ్ లాన్స్ ఈ నాటకం వారం రోజుల పాటు ప్రతిరోజు ప్రదర్శించబడింది. ఇది జన నాట్య మంచ్ (జెఎన్ఎమ్)కు కీలక మలుపు.

80వ దశకం చివరలో ఢిల్లీ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మిక ఆందోళనలు, సమ్మెలు పెద్దఎత్తున జరిగాయి. 1941లో ఢిల్లీ జనాభా కేవలం 9లక్షలకు పైగా ఉండేది. అది తర్వాత యాభై ఏండ్లలో పది రెట్లు పెరిగి 1991లో 94లక్షలకు చేరుకుంది. ఈ యాభై ఏండ్లలో, విభజన సమయంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు ఢిల్లీ వైపు వచ్చారు. తరువాత సంవత్సరాలలో ఎక్కువ మంది గ్రామీణ వలస కూలీలు చేరారు. క్రమంగా ఢిల్లీ పారిశ్రామిక అభివృద్ధి జరిగింది. 1988 నవంబర్ 22 నుండి 28 వరకు ఘజియాబాద్, ఫరీదాబాద్ పారిశ్రామిక ప్రాంతంలో 13లక్షల మంది కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు చారిత్రాత్మకమైన ఏడురోజుల సమ్మె చేశారు. సమ్మె జయప్రదానికి జన నాట్య మంచ్ నిర్వహించిన "చక్కా జామ్/ హల్లా బోల్" వీధి నాటిక అత్యంత ప్రభావం చూపింది. రచన కార్మికల గుండెను తట్టి లేపింది. నవంబర్ 2 నుండి నవంబర్ 21 వరకు 16 రోజులలో సమ్మె జయప్రదం కోసం 27ప్రదర్శనలు జరిగాయి. ఈ ప్రదర్శనలు కార్మిక నివాసాలు, పారిశ్రామిక ప్రాంతాలలో నిర్వహించారు. 18వేల నుంచి 19వేల మంది కార్మికులు పాల్గొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె జయప్రదం కోసం 6లక్షల 80 వేల కరపత్రాలు, 40 వేల పోస్టర్లు, వెయ్యికి పైగా వీధి సమావేశాలు నిర్వహించబడ్డాయి. కార్మికుల నివాసాలలో ప్రతీ మూలకు ప్రచారం చేరుకుంది. 1989 జనవరి 1న ఘజియాబాద్ జండాపూర్లో "హల్లా బోల్" వీధినాటిక ప్రదర్శిస్తున్నప్పుడు అక్కడి ఇండస్ట్రియల్ ఏరియా పారిశ్రామిక వేత్తల తొత్తులు, కాంగ్రెస్ గుండాలు దాడిచేశారు. జనవరి 2న రామ్‌మనోహర్ లోహియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి చనిపోయారు. సఫ్దర్ హష్మి జీవిత భాగస్వామి, సహనటి అయినా కామ్రేడ్ మలాయశ్రీ జనవరి 4న ఎక్కడైతే సఫ్దర్ హష్మీ తోటి కళాకారులపై దాడి జరిగి, హల్లా బోల్ వీధి నాటిక నిలిపివేయబడిందో అదే స్థలంలో మిగిలిపోయిన నాటిక భాగాన్ని ప్రదర్శించి యజమానులకు వారి గుండాలకు సవాల్ విసిరారు. కార్మికవర్గానికి మనోధైర్యం కల్పించారు. దేశంలో హష్మీ చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలోనూ ఉద్యమించడం కార్మికవర్గం ముందున్న ఏకైక మార్గం.





కుటుంబం, ఉద్యోగ బాధ్యతల్లో ఎంత ఒత్తిడి ఉన్నా రాయడం ఆమెకు ఓ ఇష్టమైన వ్యాపకం. చదవడం అనే అలవాటును వ్యసనంగా మార్చుకొని రాయడం పట్ల మక్కువ పెంచుకున్నారు. రాసే ప్రతి అక్షరానికి ఓ ప్రయోజనం ఉండాలని బలంగా కోరుకునే వ్యక్తిత్వం. పైకి ప్రవహించే గోదావరిలా ఎంతో ప్రశాంతంగా కనిపించినా... గుండె నలిగిపోయిన ప్రతి సారి సముద్రం పోటెత్తినట్టు... అక్షరం ఆమెలో ఉప్పొంగుతుంది. అప్పుడు తెల్లని కాగితాలు నల్ల రంగు పులుముకుంటాయి. తెలంగాణ ప్రజల బతుకులు కథలుగా మన ముందు వాలిపోతాయి. ఆమే రచయిత్రి **కోట్ల వనజాత**. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా పౌరసరఫరాల అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

రాసే ప్రతి అక్షరానికి ఓ ప్రయోజనం వుండాలి

బాల్యం పెరిగిన వాతావరణం?

నల్గొండ జిల్లా, నిడమనూరు మండలం, తుమ్మడం గ్రామం. నాన్న రంగారెడ్డి, అమ్మ లక్ష్మమ్మ. నేను పుట్టింది వ్యవసాయ కుటుంబంలో. అది కూడా పంటలు పండినప్పుడు మధ్య తరగతి, పండనప్పుడు దిగువ మధ్య తరగతి. అలా ఎగుడు దిగుడు ఆర్థిక వ్యవస్థలో పుట్టాను. నలుగురం అక్కచెల్లెళ్ళలో నాకు మాత్రమే చదువుకునే అవకాశం దక్కింది. మా చిన్నమ్మ ఇంట్లో వుండి చదువుకోవడం నాకు దక్కిన సదవకాశం. స్కూలూ కాలేజీ చదువులు దాదాపుగా సూర్యాపేటలోనే సాగింది. ఆ తర్వాత దూర విద్య ద్వారా పి.జి(తెలుగు ఎం.ఎ), పి.జి డిప్లొమా ఇన్ కన్జ్యూమర్ ఎవేర్‌నెస్ చదివాను. చిన్నప్పటి నుండి ప్రత్యేకంగా సాహిత్యం ఇదంటూ చదవకపోయినా కథల పుస్తకాలూ, వార పత్రికలూ అందుబాటులో వున్న నవలలూ చదివేదాన్ని. చదవడం అనే అలవాటు క్రమంగా వ్యసనంగా మారింది. అభిరుచికి తగినట్టు ఎం.ఎ తెలుగు చదవడం అదనంగా ఆనందాన్నిన విషయం.



సాహిత్యంతో మీ పరిచయం..?

చిన్నప్పటి నుండే కథలూ, వారపత్రికలు, దినపత్రికలు చదవడమే సాహిత్యంతో పరిచయానికి తొలి అడుగు. ఎవరైనా అంగీకరించినా అంగీకరించకపోయినా నాకు నచ్చే సాహిత్యం ఎక్కువగా దిన పత్రికల్లో చదివిందే. ఈ రోజుకు కూడా దినపత్రిక గంటసేపు చదువుతాను. వార్తలూ, ఆర్టికల్స్, కాలమ్స్, వ్యాసాలూ, ఉత్తరాలు పెద్ద సాహిత్య సమ్మేళనం కదా దినపత్రికలు. అందుకే దిన పత్రికలు పెద్ద సాహిత్య వారధులు. వార పత్రికల్లో సీరియల్స్ చదవడం, అద్దెకు నవలలు తెచ్చుకొని చదవడం నిజంగా మధురమైన జ్ఞాపకాలు. పూర్తి స్థాయిలో స్వేచ్ఛగా సాహిత్యం చదువుతున్నది మాత్రం గత ఇరవై ఏళ్ళుగా దాదాపుగా ప్రతిరోజూ చదువుతూనే ఉంటాను.

రాయడానికి స్ఫూర్తి ఏమిటి..?

రాయడానికి స్ఫూర్తి ప్రత్యక్షంగా కొందరుంటే, పరోక్షంగా మరికొందరున్నారు. ఎనభైల్లో వచ్చిన సాహిత్యంలో మెజారిటీ నవలలది. ఆ నవలలు ఎక్కువగా ఎగువ మధ్య తరగతి కాస్త ఉన్నతంగా చదువుకున్న వారి జీవితాలని ప్రతిభించించేవి. సైన్స్, ఫిక్షన్, ఊహాత్మక సాహిత్యం ఎక్కువగా వచ్చిన కాలంలో నిజంగా మనకన్నా నాలుగు మెట్లు ఆర్థికంగా, ఉన్నతులు విద్యావంతులు మాత్రమే రాస్తారనే అభిప్రాయముండేది. నిజానికి నామిని సుబ్రమణ్యం నాయుడు ఆ భయాన్ని పోగొట్టారని చెప్పాలి. 'నీ జీవితమే ఒక కథ, నీ అనుభవమే అక్షరాల్లో పెడితే సాహిత్యం' అనే ధైర్యాన్ని నాలాంటి చదువరులకు ఇచ్చారనిపిస్తుంది. ఉద్యోగంలో చేరిన తర్వాత కొంత పాతతరం రచయితలను అధ్యయనం చేయడం ద్వారా ఏమి రాయాలనే స్పష్టత వచ్చింది. అవి సురవరం ప్రతాపరెడ్డి కథలే.

ఇప్పటి వరకు మీరు చేసిన రచనలు..?

మలిదశ తెలంగాణ ఉద్యమం ఊపందుకున్న ఈ శతాబ్దపు తొలి రోజుల్లోనే ముఖ్యంగా తెలంగాణ భాషకు ప్రాధాన్యమిస్తూ కథలు రాయాలనుకొని నిర్ణయించుకుని తెలంగాణా భాషనూ ఇక్కడి సమస్యలను, తెలంగాణ జీవన విధానాన్ని ముప్పేటగా కథలు రాయాలనుకుని అందులో కొంత సఫలీకృతమవుతూ వచ్చాను. అలా రాసిన మొదటి పన్నెండు కథలను 2014లో 'ఇత్తు' పేరుతో కథా సంకలనం తీసుకొని వచ్చాను. ఆ తర్వాత వివిధ పోటీల్లో గెలుపొందిన కథలతో 'మైదాకు వసంతం' కథా సంపుటిని 2022 తీసుకొచ్చాను. అదే విధంగా భూ సమస్యలూ, మైనింగ్, గ్రామీణ రాజకీయాలు ప్రధానాంశంగా 'ఊరుగాని ఊరు' నవల రాశాను. ఆ నవల 'శ్రీ అంపశయ్య నవీన్' తొలి నవలా పురస్కారం 2022 సంవత్సరానికి గెల్చుకున్నది. త్వరలో మరో కథా సంపుటికి సిద్ధమవుతున్నాను.

ఓ మహిళగా ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా..?

ఆడపిల్ల, యువతి, మహిళ... వివక్ష సార్వజనీనం. పొద్దు పొడిచే ప్రతిచోటా వివక్షకు తావుంది. ఈ దేశం - ఆ దేశం, ఈ ఊరు - ఆ ఊరు, ఆ తెగ - ఈ తెగ, ఈ జాతి - ఆ జాతి అని లేదు. ప్రతి చోటా వివక్షే. మహిళను తోటి మనిషిగా చూడకుండా అవసరాలకు పనికొచ్చే మనిషిగా చూడటం వల్ల ఇంటా బయటా సమస్యలు తప్పవు. అందుకే మహిళాదినోత్సవమంటూ, అమ్మల దినోత్సవాలనుకుంటూ ఎవరూ నెత్తిన పెట్టుకోవాల్సిన పనిలేదు. తోటి మనిషి దినోత్సవం జరుపుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం.

సమాజంపై సాహిత్యం ఎలాంటి ప్రభావం చూపిస్తుందనుకుంటున్నారు?

సమాజంపై కొద్దోగొప్పో ప్రభావం చూపించే సాహిత్య ప్రక్రియల్లో మొదటిది పాట. ఆ తర్వాత స్థానం నాటకానిది. అలాగే సినిమా కూడా. ఆ తర్వాతే కవిత్వం కథా, నవలా ఇత్యాదులు. అయితే సాహిత్యం దగ్గరకు వచ్చే సరికి దాన్ని చదివి ప్రభావితమయ్యే వాళ్ళకే పరిమితం. అక్షరజ్ఞానం నిర్బంధం, కాని మనలాంటి దేశాల్లో ఇంట్లో ఒక్క పుస్తకమైనా లేకుండా జీవితాలు గడిచిపోతుంటాయి. అలాంటప్పుడు పుస్తక సాహిత్య ప్రభావం అందరి మీదా ఉంటుందనలేం. ప్రతి ఇంట్లో చదువరులూ, ప్రతి ఇంట్లో సాహిత్యం, దాని వల్ల వచ్చే ప్రభావాలు ఒక కలగా మిగిలిపోతాయేమో అనే భయం నాలో వుంది.

కుటుంబ సహకారం ఎలా ఉంది..?

నా జీవిత భాగస్వామి కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి. ప్రముఖ కవి, కాళోజీ పురస్కార గ్రహీత. అందుకే నాకు చదువుకూ, రాసుకోవడానికి అభ్యంతరాలుండవు. పైగా రాస్తానన్నది రాయకపోతే ఆయనే నన్ను తొందర పెట్టైనా రాయిస్తారు. కాబట్టి నాకు కుటుంబ సహకారం పూర్తిగా వున్నట్టు.



ఉద్యోగం, కుటుంబం, సాహిత్యం సమన్వయం ఏలా సాధ్యం?

పని ఒత్తిడి అధికంగా వుండే ప్రభుత్వ ఉద్యోగంలో వున్నా కుటుంబానికీ సాహిత్యానికీ ప్రధాన్యం కల్పించుకోవలసిందే. కొన్ని సార్లు చదవాలనుకున్నంత చదవలేకపోవచ్చు. రాయాలనుకున్నంత రాయలేకపోవచ్చు. సమయాభావం వల్ల అయినా దేని ప్రాధాన్యం దానికి ఇవ్వాల్సిందే. ఉద్యోగం భుక్తి కోసం, కుటుంబ బంధం, సాహిత్యం ఇష్టమైన వ్యాపకం. సాధ్యమైనంత వరకు అన్నింటినీ ఎంజాయ్ చేస్తూ పని చెయ్యాల్సిందే.

ఓ రచయిత్రిగా మీ కర్తవ్యం..?

మనం రాసిన ప్రతి అక్షరానికి ఒక ప్రయోజనం వుండాలి. అయితే సాహిత్యం ఈరోజు అక్షరాలా పుస్తకాల్లోంచి సోషల్ మీడియాలోకి ఎగబాకింది. దాంతో ఎక్కువ సందర్భాల్లో అక్షరం దుర్వినియోగం అవుతుంది. కించపరచుకోడానికి, తిట్టుకోవడానికి చాలా మంది అక్షరాన్ని ఆయుధం చేసుకుంటున్నారు. దీనిలో మార్పు రావాలి. ఆరోగ్యకరమైన సాహిత్యం సృష్టించబడాలి. అందులో నేను కూడా భాగస్వామిని కావాలి.

మీ భవిష్యత్ ప్రణాళిక, అందుకున్న పురస్కారాలు..?

2012లో నోముల కథా పురస్కారం బహుముఖ కథకు, 2019 అల్లాడి సుబ్బు సాహిత్య పురస్కారం, 2022లోనే అంపశయ్య నవీన్ తొలి నవలా పురస్కారం అందుకున్నాను. ఇక భవిష్యత్ ప్రణాళిక అంటూ ప్రత్యేకంగా ఏమీ లేవు. వీలైనంత ఎక్కువ చదవాలి. రాయాలనిపించినపుడు రాయాలి.

- సలీమ



ఎంచుకున్న వృత్తిలో ఉన్నతంగా ఎదగాలంటే వృత్తికి సంబంధించిన నైపుణ్యాలతో పాటు కొన్ని లక్షణాలు అలవరచుకోవాలి అంటున్నారు నిపుణులు అవేమిటో తెలుసుకుందాం...

ఉన్నంతగా ఎదగాలంటే..?


మన కలలు, లక్ష్యాలను సాధించడంలో ఎప్పుడూ రాజీ పడకూడదు. అనుకున్నది సాధించేంత వరకూ పట్టుదలగా ప్రయత్నిస్తూ ఉండాలి. ఒకవేళ అలా జరగకపోతే తర్వాత ఏం చేయాలన్న దానిపై ప్లాన్ బి కూడా సిద్ధం చేసుకోవాలి. ప్రణాళిక వేసుకునేటప్పుడే దీన్నీ ఆలోచించుకోవాలి.

❄ మన అంతిమ లక్ష్యం కొత్త నైపుణ్యాలు నేర్చుకోవటమే. ఒకేసారి ఎదగాలని ఎప్పుడూ అనుకోవద్దు. డబ్బు సంపాదించటమే ప్రధాన ధ్యేయం కాకుండా ఉద్యోగంలో ఎదుగుదల మీద దృష్టి సారించాలి. అలానే సవాళ్లు ఎదుర్కోవడంలో, కొత్తవి ప్రయత్నించడంలోనూ ఎప్పుడూ వెనకడుగు వేయకూడదు. ఈ ప్రయత్నంలో అపజయాలు ఎదురైనప్పటికీ అది నేర్చుకోవడంలో భాగం అనుకోవాలి. గతంలో ఎదురైన అపజయాల్ని తలుచుకుని భవిష్యత్తులో రిస్క్ తీసుకోడానికి భయపడకూడదు. అలా చేస్తే ఉన్నచోటే ఆగిపోవాల్సి వస్తుంది.

❄ వృత్తి లేదా వ్యక్తిగత జీవితంలో మార్పు సహజం. ఏ విషయం లోనైనా మార్పు అవసరమైతే దాన్ని సాదరంగా ఆహ్వానించండి. ఉద్యోగం, ప్రాజెక్టు ఇలా ఏదైనా సరే పూర్తి శ్రద్ధతో కష్టపడి పనిచేస్తే ప్రయాణం సాఫీగా సాగుతుంది. జట్టులో అందరితో కలిసి పనిచేసినా, కొంతవరకు మాత్రమే వాళ్లపై ఆధారపడండి. అంతేకానీ గుడ్డిగా ఎదుటి వాళ్లను నమ్మొద్దు. చొరవతో మనమే పనులు పూర్తయ్యేలా చూసుకోవాలి. అప్పుడు వృత్తి జీవితంలో ఉన్నతంగా ఎదగగలం.

వ్యాయామం తర్వాత...

వ్యాయామంలో బోలెడు కెలొరీలు కరిగిపోతాయి. ఒళ్లంతా అలసిపోతుంది. అందుకే పూర్తయ్యాక కాస్త నీరసంగా అనిపిస్తుంది. ఒక్కోసారి వెంటనే మరో పని చేయాలనీ అనిపించదు. తక్షణ శక్తి కావాలా? వీటిని తాగేయండి.



చాక్లెట్ మిల్క్: చాలామంది అమ్మాయిల చీట్ డేలో ఇది తప్పనిసరి. అలాంటిది కష్టపడి కెలొరీలు తగ్గించుకున్నాక దీన్ని తాగమంటారేంటి అంటారా? వ్యాయామం తర్వాత దీన్ని తీసుకుంటే తక్షణ శక్తి ఖాయమంటోంది ఓ అధ్యయనం. అదనంగా దీనిలోని కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్ ఎముకల ఆరోగ్యానికీ సాయపడతాయి.

స్మూతీలు: పండ్లు, కూరగాయలతో చేసిన స్మూతీల్లో పోషకాలు పుష్కలం. శక్తి త్వరగా పుంజుకునేలా చేస్తాయివి. వాటికి కాస్త నట్ బటర్‌నీ జోడించుకుంటే ఎముకలకూ దృఢత్వం.

గ్రీన్ టీ: ఉదయం నిద్ర లేవగానే దీన్ని తీసుకునేవారు చాలామందే! కానీ వ్యాయామం తర్వాత తీసుకొని చూడండి. దీనిలో అధిక మోతాదులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఇన్‌ఫ్లమేషన్‌ని దరిచేరనీయవు. కొద్ది మొత్తంలో ఉండే కెఫిన్ సహజంగానే శక్తినిస్తుంది.

కొబ్బరినీళ్లు: వ్యాయామ సమయంలో చెమట రూపంలో నీరంతా బయటకు పోతుంది. డీహైడ్రేషన్‌ను తప్పించడంలో వీటిలోని ఎలక్ట్రోలైట్స్ సాయపడతాయి. కెలొరీలు తక్కువ, శరీరానికి తోడ్పడే పొటాషియం, మెగ్నీషియం వంటి మినరల్స్ ఎక్కువ. శక్తిని కూడగడుతూనే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలూ అందిస్తాయి.

పూలే స్ఫూర్తితో మనువాదంపై పోరు

(మొదటిపేజీ తరువాయి)

వ్యతిరేకంగా పోరాటం చేశారని చెప్పారు. సమాజ మార్పు కోసం కృషి చేశారని వివరించారు. నాడు దేశంలో కులాలు, మతాలు, మూఢ నమ్మకాలు విపరీతంగా ఉన్నాయని, స్త్రీలకు స్వేచ్ఛ లేదని, సమానత్వం లేదని గుర్తు చేశారు. ఈ దురాచారాలకు మూలమైన మనువాదం, వేదాలను పూలే అధ్యయనం చేశారని, బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ప్రశ్నించారని అన్నారు. అందరికీ చదువు ఉండాలని, స్త్రీలకు సమాన హక్కులుండాలని ఉద్యమించారని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లయినా ఇప్పటికీ దేశంలో అలాంటి పరిస్థితులే ఉన్నాయని అన్నారు. ప్రధాని మోడీని విమర్శిస్తే బీసీలను, దేశాన్ని విమర్శించినట్టుగా ప్రచారం చేస్తున్నారని చెప్పారు. అదానీ అక్రమాలను ప్రశ్నిస్తే దేశాన్ని ప్రశ్నించినట్టుగా బీజేపీ నాయకులు అంటున్నారని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం, మనువాదం ప్రకారం మోడీ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఈ మనుస్మృతిని ఆనాడే అంబేద్కర్ తగులబెట్టారని గుర్తు చేశారు. సంఘపరివార్ శక్తులు తెలివిగా మనువాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని చెప్పారు. గాంధీని చంపిన గాడ్సేను దేశభక్తునిగా ప్రచారం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీరామనవమి రోజు గాడ్సే చిత్రపటాన్ని ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రదర్శించడం సిగ్గుచేటని విమర్శించారు. మనువాదం, ఆర్‌ఎస్‌ఎస్-బీజేపీ సిద్ధాంతంపై లోతైన అధ్యయనం చేయాలని, సమాజ మార్పు కోసం బలమైన ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. చాడ మాట్లాడుతూ దేశంలో నిచ్చెనమెట్ల కులవ్యవస్థ ఉందన్నారు. ఆధునిక ప్రపంచంలోనూ గడ్డు పరిస్థితులను ప్రజలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. మనిషిని మనిషిగా చూడని పరిస్థితులున్నాయని వివరించారు. అణగారిన వర్గాల పట్ల ఇప్పటికీ వివక్ష కొనసాగుతున్నదని అన్నారు. 150 ఏండ్ల కింద సామాజిక న్యాయం కోసం పూలే పనిచేశారని గుర్తు చేశారు. 1873లో సత్యశోధక్ సమాజాన్ని ఏర్పాటు చేశారని, బడుగు, బలహీనవర్గాలు, మహిళల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని వివరించారు. భారత్‌లో ఇంకా సామాజిక న్యాయం రాలేదన్నారు. ఆజాదీ కా అమృత మహోత్సవాలు జరుగుతున్నా అణచివేత, వివక్ష పోలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో సామాజిక న్యాయం సాధించడమే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో విషబీజాలను నాటాలని చూస్తున్న ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ విధానాలను, హిందూత్వ ఎజెండాను తిప్పికొట్టాలని కోరారు. పూలే ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ అధ్యక్షత వహించగా, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ నాయకులను వేదికపైకి ఆహ్వానించారు. తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య నాయక్ వందన సమర్పణ చేశారు.

గోమూత్రం హానికరం

- అందులో 14 రకాల హానికర బాక్టీరియా
- ఇది మానవులకు పనికి రాదు : ఐవీఆర్ఐ పరిశోధనలో వెల్లడి

న్యూఢిల్లీ : దేశంలో గోమూత్రంపై అశాస్త్రీయమైన ప్రకటనలు చేసే బీజేపీ, హిందూత్వ సంస్థల మాటలు తప్పని రుజువయ్యాయి. గోమూత్రంలో 14 రకాల హానికర బాక్టీరియా ఉన్నట్టు తాజా అధ్యయనంలో తేలింది. అలాగే, ఈ ఆవు మూత్రం మనుషులక పనికిరాదని స్పష్టం చేసింది. యూపీలోని బరేలీలో గల ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐవీఆర్ఐ) పరిశోధనలో ఇది తేలింది. దేశంలోని ప్రధానమైన జంతు పరిశోధక సంస్థ అయిన ఐవీఆర్ఐ అప్పుడే తీసుకొచ్చిన ఆవు మూత్రాన్ని పరిశోధించింది. అందులో హానికరమైన బాక్టీరియా కలిగి ఉండొచ్చని తెలిపింది. దీనిని నేరుగా వినియోగించడానికి సరిపోదని స్పష్టం చేసింది. కడుపునొప్పిని కలిగించే ఎస్చెరిచియా కోలితో పాటు కనీసం 14 రకాల హానికరమైన బాక్టీరియాను ఆవు మూత్రం కలిగి ఉంటుందని తేలింది. ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన భోజ్‌రాజ్ సింగ్ నేతృత్వంలో ముగ్గురు పీహెచ్‌డీ విద్యార్థులతో ఈ అధ్యయనం జరిగింది. ఈ పరిశోధనను ఆన్‌లైన్ రీసెర్చ్ వెబ్‌సైట్ రీసెర్చ్‌గేట్‌లో ప్రచురించారు.

అంతా అదానీ కోసమే..

(మొదటిపేజీ తరువాయి)

ఎండబెడుతున్నారు.. విశాఖ స్టీల్ ప్లాంట్ పొట్టగొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం చర్యలు... తెలుగు రాష్ట్రాలకు చావు దెబ్బలాంటివని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంత్రులు సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు తదితరులతో కలిసి కేటీఆర్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు, విశాఖ స్టీల్ ప్లాంటుకు గనుల కేటాయింపు తదితర విషయాల్లో మోడీ సర్కారు అనుసరిస్తున్న విధానాలను ఆయన ఈ సందర్భంగా తప్పుబట్టారు. రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచి కోరుతున్నా... కేంద్రం పట్టించుకోవటం లేదని తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి కేసీఆర్ అనేకసార్లు కేంద్రానికి లేఖలు రాశారనీ, ఆనాటి గనుల శాఖ మంత్రిగా తాను ప్రధానికి వినతిపత్రం సమర్పించానని ఆయన గుర్తు చేశారు. బయ్యారంలో దొరికే ముడి ఖనిజం నాణ్యత రీత్యా అక్కడ కర్మాగారం స్థాపించటం సాధ్యం కాదంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పటం శోచనీయమన్నారు. అలాంటప్పుడు పక్కనే ఉన్న ఛత్తీస్‌ఘడ్‌లోని బైలడిల గనుల నుంచి ముడి ఇనుమును సరఫరా చేయటం ద్వారా ఇటు బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయొచ్చు.. అటు విశాఖ స్టీల్ ప్లాంటును



కాపాడుకోవచ్చని తెలిపారు. కానీ ఈ పని చేస్తే బైలడిలలో సమీకృత ముడి ఇనుప ఖనిజ పరిశ్రమ(ఇంటిగ్రేటెడ్ ఐరన్ ఓర్ కంపెనీ)ను నెలకొల్పిన అదానీకి నష్టమని... అందువల్లే ప్రధాని మోడీ దాని గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. అక్కడి ఇనుప ఖనిజం గనులను అదానీకి కట్టబెట్టటమే దీనికి కారణమని చెప్పారు. బైలడిల నుంచి 180 కిలోమీటర్ల దూరంలో ఉన్న బయ్యారానికి, 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న విశాఖకు ఖనిజం సరఫరా చేయటం సాధ్యం కాదని చెప్పిన కేంద్రం...అక్కడి నుంచి 1,800 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుజరాత్‌లోని ముంద్రాకు మాత్రం ఐరన్ ఓర్‌ను సరఫరా చేస్తోందని విమర్శించారు. ఈ రకంగా లాభాలను తన దోస్తులకు దోచి పెడుతున్న మోడీ.. నష్టాలను మాత్రం జాతికి అంకితం చేస్తున్నారని కేటీఆర్ ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. ఇందుకు సంబంధించి తన వద్ద పూర్తి ఆధారాలున్నాయని ఆయన తెలిపారు. ఒకవేళ తాను చెప్పింది తప్పయితే తనపై పరువు నష్టం దావా వేసుకోవచ్చంటూ బీజేపీ నేతలకు ఆయన సవాల్ విసిరారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడుతున్న తమపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్న ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు అసలు విషయ పరిజ్ఞానం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ రకంగా ప్రస్తుతం దేశాన్ని అదానీ, అజ్ఞానులు (బీజేపీ నేతలు) కలిసి నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవటంలో భాగంగా అక్కడి బిడ్డింగ్ ప్రక్రియలో తమ ప్రభుత్వం పాల్గొంటుందని తెలిపారు. ఈ క్రమంలో సాధ్యాసాధ్యాలను, వాస్తవాలను పరిశీలించేందుకు రాష్ట్ర అధికారులు విశాఖకు వెళ్లారని వివరించారు. వారిచ్చే నివేదిక ఆధారంగా తగు నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవటమనేది తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. వైజాగ్ స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరి గురించి ప్రశ్నించగా... 'దానిపై ఎలాంటి ఆసక్తి లేదు.. ఇక్కడ ఏపీ ప్రభుత్వం కాదు, కేంద్రం ఏం చేస్తున్నదనేదే ముఖ్యం...' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. నిజాం చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరించేందుకు, సిర్పూర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు.

నిబంధనలకు విరుద్ధంగా భూ కేటాయింపు

(మొదటిపేజీ తరువాయి)

యశోద సంస్థకు భూముల కట్టబెట్టడం వెనుక జరిగిన కుట్రను బయటపెట్టారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు అంజన్‌కుమార్‌యాదవ్, మల్లు రవి, జగదీశ్వర్‌రావు, చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. హైటెక్ సిటీ సమీపంలో రూ.800 కోట్ల విలువైన భూమిని కేవలం రూ. 100 కోట్లకే యశోద ఆస్పత్రి యాజమాన్యాకి కేటాయించినట్లు ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో 2010లో వైద్య ఆరోగ్య రంగంలో పరిశోధనలు, మౌలిక సదుపాయాల కల్పన కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అమెరికాకు చెందిన అలగ్జాండ్రియా అనే కంపెనీకి శేరిలింగంపల్లి మండలం, ఖానాపూర్ గ్రామం సర్వే నెంబర్ 41/14లో ఐదు ఎకరాల స్థలాన్ని, ఎకరా రూ.10 కోట్ల చొప్పున ధర నిర్ణయించి కేటాయిస్తూ సేల్ డీడ్ చేసుకుందని గుర్తు చేశారు. జీవో నెంబర్ 1484, లోకాయుక్త అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని అక్కడ ఎకర ధర రూ. 10 కోట్లు కాదు...రూ.12 కోట్లు ఉందని నిర్ధారణ కావడంతో ఈ మేరకు ఆ సర్వే నెంబర్‌లో స్థలం పొందిన అలగ్జాండ్రియాతో పాటు మారుతి సుజుకీ కంపెనీలకు 5.6.2012న హెచ్ఎండీఏ లేఖ రాసిందన్నారు. సదరు సర్వే నెంబర్‌లో ఎకర రూ.12 కోట్లు ధర పలుకుతున్నందున ముందుగా చెల్లించిన మొత్తానికి అదనంగా... ఎకరానికి రూ.2 కోట్లు చెల్లించాలని ఆ లేఖలో పేర్కొందని గుర్తు చేశారు. ఈ లేఖపై స్పందించిన మారుతి సుజుకీ తనకు కేటాయించి రెండు ఎకరాల స్థలానికి అదనంగా చెల్లించాల్సిన రూ.4 కోట్లు చెల్లించిందని తెలిపారు. అలగ్జాండ్రియా మాత్రం ఈ అంశంపై కోర్టుకు వెళ్లిందని చెప్పారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఖానామెట్ గ్రామంలో సర్వే నెంబర్ 41/14లో ఉన్న భూమిపై కల్వకుంట్ల మాఫియా కన్నుపడిందని ఆరోపించారు. అప్పటికే అలగ్జాండ్రియాకు కేటాయించిన భూమి ధర వివాదం కోర్టులో ఉండటంతో దానిని సాకుగా చూపి అలగ్జాండ్రియాను బెదిరించి 2016లో అలగ్జాండ్రియా కంపెనీలోకి కల్వకుంట్ల జగన్నాథరావు, గోరుకంటి రవీందర్‌రావు, గోరుకంటి దేవేందర్ రావు డైరెక్టర్లుగా చొరబడ్డారని వివరించారు. జగన్నాథరావుకు కల్వకుంట్ల అనే ఇంటి పేరు తప్ప ఎటువంటి అర్హత లేదని ఎద్దేవా చేశారు. ఆ విధంగా అలగ్జాండ్రియా అనే కంపెనీ కల్వకుంట్ల మాఫియా సొంతమైందని చెప్పారు. ఆ తర్వాత కోర్టులో ఉద్దేశపూర్వకంగానే కేసు ఓడిపోయి తన మాఫియా సభ్యులుగా ఉన్న డైరెక్టర్లకు రూ.500 కోట్ల విలువైన భూమిని దారాదత్తం చేసిందన్నారు. ఈ కారణంగా ప్రభుత్వ ఖజానాకు అదనంగా రావాల్సిన రూ.10 కోట్లు రాలేదనీ, రూ.500 కోట్ల అత్యంత విలువైన ప్రభుత్వ భూమి వారికి దక్కిందన్నారు. అర్హత లేకపోయినా వారికి కట్టబెట్టిన భూమిని వెనక్కి తీసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంటుందన్నారు. వాస్తవానికి హైటెక్ సిటీ సమీపంలో ఉన్న ఈ భూమి ధర 2017లో గజానికి రూ. రెండు లక్షలకు తక్కువ లేదన్నారు. యశోద గ్రూప్ గజం రూ.37,611కు కొనుగోలు చేసిందన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధర ఎకరాకు రూ.33.70 కోట్లు ఉందని తెలిపారు. ఈ భూదోపిడీలో అలగ్జాండ్రియాలో రూ.500 కోట్లు, యశోద గ్రూప్‌కు రూ.300 కోట్ల విలువైన భూములను కేవలం రూ 100 కోట్లకే కట్టబెట్టిందన్నారు. నిరుద్యోగ కుటుంబానికో లక్ష రూపాయలు సాయం చేయాలని కేసీఆర్ ఎందుకు ఆలోచించలేదన్నారు. ఆ భూములను అమ్మితే రూ.2500 కోట్లు వస్తాయనీ, ఆ సొమ్ముతో నిరుద్యోగులను ఆదుకోవచ్చు అని తెలిపారు. అత్యంత కీలకమైన లిక్కర్ కుంభకోణంలో ఉన్న వ్యక్తులకు కేటాయించిన భూముల వివరాలను, వారి బంధాన్ని బుధవారం బయటపెడతానని వెల్లడించారు. తాను ప్రభుత్వంపై చేసిన ఆరోపణలు తప్పని నిరూపించాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు.

ప్రజాస్వామ్య మూల స్తంభాలపై దాడి

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తావించారు. . నిరుద్యోగం, ధరల పెరుగుదల, సామాజిక అంశాలు, అదానీ కుంభకోణం, బడ్జెట్ వంటి అంశాలపై చర్చను మరుగునపడేసేందుకు, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలను అడ్డుకోవడం దారుణమని ఆమె మండిపడ్డారు. కీలక సమస్యలు, సున్నిత అంశాలను వదిలివేయడం లేదా ఘాటైన పద ప్రయోగాలతో ఆ అంశాల నుండి పక్కకు తప్పుకోవడం మోడీ ప్రకటనలు ప్రస్ఫుటం చేస్తాయని సోనియా మండిపడ్డారు.

ప్రతిపక్షాలు సమైక్యంగా ప్రభుత్వంపై పోరాడుతుండటంతో వాటిని ఎదుర్కొనేందుకు కేంద్రం అసాధారణ చర్యలను ఆశ్రయిస్తూ.. ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని దుయ్యబట్టారు. లోక్‌సభ ఎంపీగా రాహుల్ గాంధీపై అనర్హత వేటుతో పాటు ఆయన ప్రసంగంలోని కొంత భాగాన్ని పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించడాన్ని సోనియా ప్రస్తావించారు.

పార్లమెంట్‌లో ఎలాంటి చర్చా చేపట్టకుండా రూ. 45 లక్షల కోట్ల బడ్జెట్‌ను ఆమోదించడానికి రాహుల్ అంశాన్ని లేవనెత్తారని దుయ్యబట్టారు. ఆర్థిక బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టినపుడు ప్రధాని మోడీ మీడియా కవరేజీతో తన నియోజకవర్గంలో ప్రాజెక్టుల ప్రారంభోత్సవంలో బిజీగా ఉన్నారని అన్నారు. తన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గురించి ప్రస్తావించలేదని మండిపడ్డారు. అంటే దేశంలో 'సమస్యలు లేనట్లే' నా అని ప్రశ్నించారు.

కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని, ఈడీ, సీబీఐ కేసుల్లో 95 శాతానికి పైగా ప్రతిపక్ష నేతలపైనే బనాయించారని సోనియా గాంధీ మండిపడ్డారు. అయితే బీజేపీలో చేరిన వారిపై కేసులు మాత్రం ఆవిరవుతున్నాయని ఆరోపించారు. జర్నలిస్టులు,కార్యకర్తలు, ప్రముఖ హక్కుల సంస్థలపై జాతీయ భద్రతా చట్టాలను ప్రయోగిస్తోందని మండిపడ్డారు. అలాగే కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు రిటైర్డ్ జడ్జీలపై చేసిన వ్యాఖ్యలను కూడా తప్పుపట్టారు. న్యాయవ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసే వ్యవస్థాగత ప్రయత్నమని అన్నారు. ప్రజలను తప్పు దారి పట్టించడానికి, విద్వేషాలను రెచ్చగొట్టడానికి మరియు సేవచేస్తున్న న్యాయమూర్తులను భయపెట్టడానికి ఉద్దేశపూర్వకంగా ఈ వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. "రాజకీయజోక్యం, బీజేపీ కార్పొరేట్ స్నేహితుల ఆర్థిక బలం" కారణంగా మీడియా తన స్వేచ్ఛలో రాజీపడాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ఎస్‌లు విద్వేషాలను రెచ్చగొడుతూ, హింసకు పాల్పడుతున్నా ప్రధాని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రధాని ఒక్కసారి కూడా శాంతి సామరస్యాల కోసం పిలుపునివ్వలేదని ధ్వజమెత్తారు. మతపరమైన పండుగలను ఉత్సాహంగా, వేడుకగా జరుపుకోవడానికి బదులుగా ఇతరులను భయపెట్టేందుకు, వేధించేందుకు వినియోగిస్తున్నారని దుయ్యబట్టారు. పండుగల్లో ఆనందానికి బదులుగా మతం, ఆహారం, కులం, లింగం, భాషల ఆధారంగా వివక్షకు గురవుతున్నారని విమర్శించారు. 2024లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయని, దీంతో రాబోయే కొద్ది నెలలు మన ప్రజాస్వామ్యానికి కీలకమైన పరీక్ష కానుందని అన్నారు. మోడీ ప్రభుత్వం పలుకీలక రాష్ట్రాల్లో అధికారాన్ని, ఎన్నికలను దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు భావసారూప్యత ఉన్న పార్టీలన్నింటితోనూ కాంగ్రెస్ చేతులు కలుపుతోందని గతంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన ప్రకటనను సోనియాగాంధీ పునరుద్ఘాటించారు.

ఏ పార్టీకి లొంగి పనిచేయను

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కుతుంటారని, వారికి న్యాయం చేయడానికి మాత్రమే కృషి చేస్తానని అన్నారు. అంతేగాక స్పెషల్ ఆఫీసర్‌గా నందిగామకు తనను పంపించారని, సత్యంబాబు కేసులో తాను ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కాదని క్లారిటీ ఇచ్చారు. వరంగల్ హిందీ పేపర్‌ది లీకేజీ కేసు కాదని, ఇది కేవలం మాల్ ప్రాక్టీస్ కేసు మాత్రమేనన్నారు. మాల్ ప్రాక్టీస్ జరిగిందని ముందుగా చెప్పింది కూడా తానేనని వెల్లడించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : మేయర్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

క్రీడలతోనే విద్యార్థిని, విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు మనోధైర్యం కలుగుతుందని మేయర్ చిగిరింత నర్సింహారెడ్డి అన్నారు. గత నెల నిజామాబాద్ జిల్లా ఆర్మూరులో జరిగిన 37వ రాష్ట్రస్థాయి క్రీడల్లో బ్రహ్మ ప్రకాష్ డి.ఏ.వి పాఠశాల విద్యార్థి పాల్గొని విజయం సాధించి, జాతీయస్థాయి క్రీడాపోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచింది. ఈ సందర్భంగా విద్యార్థి పి.ఆశిష్‌ను మేయర్ అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విద్యార్థులను క్రీడారంగంలో ప్రోత్సహించేందుకు స్థానిక పాఠశాలలన్ని కషి చేసి వారిలోని ప్రతిభను వెలికి తీయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ గౌరీ శంకరరావు, డి.ఏ.వి. పాఠశాలల ఏ.ఆర్.ఓ. వసంత ఎస్ రామన్, ప్రిన్సిపల్ వి.ఎస్. ప్రశాంత్, వ్యాయామ ఉపాధ్యాయులు తగరం మల్లేష్, రంగారెడ్డి జిల్లా హ్యాండ్ బాల్ సెక్రటరీ తిరుమల్ రెడ్డి, మురళీకష్ణ,స్థానిక నాయకులు గట్టు బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అండ

- మేయర్ జక్క వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసాను కల్పిస్తున్నదని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఎస్. వెంకటేష్ శర్మ కు రూ.1,00,000/-, బి. ప్రవీణ్‌కు రూ. 55,000/-, ఆర్ సావిత్రి రూ.60,000/- ల చెక్కులను లబ్ధిదారులకు మేయర్ అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్,భీం రెడ్డి నవీన్ రెడ్డి, నాయకులు మాడుగుల చంద్రారెడ్డి, తూముకుంట్ల శ్రీధర్ రెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్, బైటింటి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'పది' పరీక్షలు

- నగరంలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు
- చివరిరోజు పరీక్ష రాసిన 68,687 మంది విద్యార్థులు
- సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు : డీఈవో



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈనెల 3న ప్రారంభమైన ఈ పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. అయితే పదోతరగతి పరీక్షల మొదలైన తొలిరోజే ఇతర జిల్లాల్లో తెలుగు పేపర్ లీక్, మరుసటి రోజు హిందీ పేపర్ లీక్ అయిన వార్తలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. ఒకదశలో పరీక్షలు జరగుతాయో లేదోనన్న అనుమానాలు వక్తం అయ్యాయి. కానీ సకాలంలో ప్రభుత్వం, అధికార వర్గాలు స్పందించి తగిన చర్యలు తీసుకోవడంతో పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ముఖ్యంగా హైదరాబాద్ జిల్లాలో డీఈవో ఆర్.రోహిణీ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు చీఫ్ సూపరిటెండెంట్లు, డిపార్టుమెంట్ ఆఫీసర్లతో పాటు ఇన్విజిలేటర్లకు జూమ్ మీటింగ్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను అప్రమత్తం చేయడంతో పాటు డీఈవో సైతం స్వయంగా సెంటర్లను విజిట్ చేశారు.

గత కొన్ని రోజులుగా పుస్తకాలతో కుస్తీ పట్టి వార్షిక పరీక్షలు రాసిన విద్యార్థులు చివరిరోజు ఉత్సాహంగా.. ఉల్లాసంగా ఇంటి ముఖం పట్టారు. ఇదిలావుండగా పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఒక్క మాస్‌కాపింగ్ కేసు కూడా నమోదు కాలేదు. గతను భావాలతో పాటు తొలిరోజే పేపర్ లీక్ వార్తల కలకలంతో మరింత అలర్ట్ అయి తగిన జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

పది పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరీక్షలు సజావుగా సాగేందుకు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. నగరవ్యాప్తంగా 344 పరీక్ష కేంద్రాల్లో మంగళవారం జరిగిన సోషల్ స్టడీస్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. ఈ పరీక్షకు 69,240 మంది విద్యార్థులకుగాను 68,687 మంది హాజరైనట్టు వివరించారు. ఈ పరీక్ష సందర్భంగా 104 ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు పరీక్ష కేంద్రాలు సందర్శించగా, డీఈవో ఆర్.రోహిణి 4 కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించగా.. ఒక్క మాస్ కాపింగ్ కేసు నమోదు కాలేదని తెలిపారు. ఇదిలా ఉంటే ఈ ఏడాది రెగ్యులర్ విద్యార్థులు 68,744 మంది, ప్రయివేటు 3,370 మంది మొత్తం 72,114 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాశారు. ఈ పరీక్షలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు 17 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు పరిశీలన బృందాలను సైతం ఏర్పాటు చేశారు. కాగా పరీక్షల సందర్భంగా ఈ బృందాలు ఆయా సెంటర్లను సందర్శించి మాల్ ప్రాక్టీస్ జరగకుండా గట్టి చర్యలు తీసుకున్నారు.

అత్తింటి వేధింపులు తాళలేక గృహిణి ఆత్మహత్య..!

నవతెలంగాణ-వనస్థలిపురం

వివాహమై నెల రోజులు తర్వాత నుంచి కట్టుకున్న భర్త, అత్తింటి వారి వేధింపులతో మానసికంగా కృంగిపోయిన ఓ గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మల్కాజిగిరి మేడిచర్ల వైయస్సార్ నగర్ కాలనీలో నివసిస్తున్న అనిత తివారి కుమార్తె అయిన శ్వేత తివారికి 2020 డిసెంబర్ 24న పెద్దల సమక్షంలో వనస్థలిపురం వైదేహి నగర్ పోస్ట్ ఆఫీస్ సమీపంలో నివసిస్తున్న సంతోష్ దేశముఖ్ కుమారుడైన గోవింద్ దేశముఖతో వివాహం జరిగింది. మొదట నెల రోజులు ఇద్దరు బాగానే ఉండగా ఫిబ్రవరి నెలలో గోవింద్ దేశముఖ్ తన భార్య శ్వేత దేశముఖ్‌తో గొడవ పడి ఆమెను పుట్టింట్లో వదిలేశాడు. 27 ఫిబ్రవరి2 021 న అతను మద్యం సేవించి గర్భవతి అయిన తన భార్యను బండి మీద తీసుకువెళుతూ కింద పడేశాడు. కడుపునొప్పితో బాధపడుతున్న శ్వేతను ఆస్పత్రికి తీసుకు వెళ్లగా డాక్టర్లు అబార్షన్ చేశారు. అనంతరం 11 రోజుల తర్వాత శ్వేత దేశముఖ్‌ను భర్త కొట్టడంతో తల్లి అనిత తివారి పుట్టింటికి తన కూతుర్ని తీసుకొచ్చింది. ఇదిలా ఉండగా గోవింద్ దేశముఖ్ (శ్వేతా దేశముఖ్ ప్రమేయం లేకుండా) విడాకులకు అప్లై చేయడంతో 22 అక్టోబర్2021న జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఇద్దరికీ కౌన్సిలింగ్ ఇచ్చారు. గోవింద్ దేశముఖ్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసి తన భార్య అయిన శ్వేత దేశముఖ్‌తో మాట్లాడడానికి అవకాశం కల్పించాలని కోరడంతో పోలీస్ స్టేషన్‌లో ఇద్దరికీ సమావేశం ఏర్పాటు చేశారు. గోవింద్.. తన భార్యను ఏ రకంగా బాధించనని, తన వదినతో ఉన్న వివాహేతర సంబంధాన్ని వదిలేస్తానని నమ్మ పలకడంతో శ్వేతదేశముఖ్, అతను కలిసి వెళ్లిపోయారు. శ్వేతాను కొన్ని రోజులు భర్త మంచిగా చూసుకున్నాడు. తదుపరి శ్వేతను అత్త కల్పన దేశముఖ్, మామసతోష్ దేశముఖ్, బావ గోపా ల్ దేశముఖ్, వదిన మనిషా దేశముఖ్, భర్త గోవింద్ దేశముఖ్‌లు వేధిస్తూ ఆమె దగ్గర ఉన్న సెల్ ఫోన్ కూడా తీసుకున్నారు. దాంతో శ్వేత తన తల్లి కి సమాచారం ఇవ్వ లేక మానసికంగా కృంగిపోయి వేధింపులను భరిస్తూ వస్తోంది. తాజాగా మంగళవారం ఉదయం 9.30 సమయంలో శ్వేత వదిన మనిషా దేశముఖ్ శ్వేత తల్లికి ఫోన్ చేసి శ్వేత చనిపోయిందని తెలిపింది. దాంతో ఆమె మృతదేహాన్ని చూడడానికి వెళ్లగా అప్పటికే పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించినట్టు తెలిసింది. దాంతో అక్కడకు ఆమె చేరుకుని తన కూతురును చివరి చూపు చూసింది. అనంతరం తన కూతురు మృతికి ఆమె భర్త, పుట్టింటి వారే కారణమని ఆరోపిస్తూ రాతపూర్వకంగా వనస్థలిపురం స్టేషన్‌లో మృతురాలి తల్లి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి తగిన కృషి

- ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్



నవతెలంగాణ-ఘట్కేసర్

విద్యుత్ సమస్యల పరిష్కారానికి తగిన కషి చేస్తానని ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపాల్టీ పరిధిలోని 11వ వార్డు రాఘవవేంద్ర నగర్‌లో రూ. 6 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో రోజులుగా రాఘవేంద్ర నగర్ వాసుల కల ఈ రోజు సాకారమైందన్నారు. 100 కె.వి నూతన కరెంటు ట్రాన్స్ఫార్మర్‌ను స్థానిక కౌన్సిలర్, ప్రజలతో కలిసి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు, మంత్రి మల్లారెడ్డి సహకారంతో అదేవిధంగా మున్సిపల్ పాలక వర్గం సహకారంతో ఘట్కేసర్ మున్సిపాల్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు తో అక్కడి ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ మరికొన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పలుగుల మాధవ రెడ్డి, కౌన్సిలర్ కడుపోల మల్లేష్, చందుపట్ల వెంకట్ రెడ్డి, బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్, మేకల పద్మా రావు జహంగీర్, కుతాది రవీందర్ ఏడి శ్రీనివాస్ రెడ్డి, ఏతి సతీష్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు చిలుగురి గోపాల్ రెడ్డి, బర్ల రాధాకష్ణ ముదిరాజ్, కడుపోల్లా రాజు, కాలనీ ప్రజలు నంద గోపాల్, మీసాల మల్లేష్, రఫిక్, ప్రవీణ్ గౌడ్, తోక బాలయ్య, మల్లేష్ యాదవ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

ఫూలేకు ఎమ్మెల్యే నివాళ్లు



నవతెలంగాణ-హయత్ నగర్

ఎల్బీనగర్ చౌరస్తాలో ఉన్న పూలే విగ్రహానికి ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ దాయనంద్ గుప్తాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట రాములు, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఎల్బీనగర్ చౌరస్తాలో,హయత్ నగర్ లో ఉన్న పూలే విగ్రహాలకు కాంగ్రెస్ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కార్పొరేటర్ కొప్పుల నర్సింహ రెడ్డి,తెలంగాణ టూరిజం డేవలప్మెంట్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, బీఆర్ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్, గజ్జి భాస్కర్,రాజ్ కుమార్,దళిత బహుజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణను సద్వినియోగించుకోవాలి

- తహసీల్దార్ సంధ్యారాణి



నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న అర్హులైన లబ్దిదారులు క్రమబద్ధీకరణను సద్వినియోగం చేసుకోవాలని హయత్‌నగర్ మండల తహసీల్దార్ సంధ్యారాణి సూచించారు. మంగళవారం క్రమబద్ధీకరణ 58జీవో కింద మంజూరైన పట్టా సర్టిఫికెటు లబ్దిదారులకు తహసీల్దార్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగొని శ్రీధర్ గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి లేకుంటే
సంక్షేమ సంఘం నాయకులు తిరగబడతారు

- కార్పొరేటర్ లచ్చిరెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

కాలనీలోని సమస్యలు పరిశికరించకపోతే సంక్షేమ సంఘ నాయకులు అధికారులపై తిరగబడతారని బి.యస్. రెడ్డి డివిజన్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి అన్నారు కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎస్‌కేడీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో, సాగర్ కాంప్లెక్స్‌లో జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయా కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీ వాసులు అధికారులతో వారి సమస్యలను పరిష్కరించాలని వారి ముందు ఉంచారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ 100 రోజు కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు హాజరవ్వాలని, కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయనక్కరలేదని, ఎల్బీనగర్ నియోజకవర్గంలో నివసిస్తున్న ప్రజలు జీహెచ్ఎంసీకి పన్ను రూపాన చెల్లిస్తున్న డబ్బుతో ఈ అభివద్ధి పనులు నిర్వహిస్తే చాలు అన్నారు. కాలనీలో కుక్కలు బెడద ఎక్కువ అయిందని, పట్టుకున్న కుక్కలను పక్క కాలనీలో వదిలివేయడం ఎంతవరకు సమంజసం అని అధికారులపై మండిపడ్డారు. ఎస్‌కేడీ నగర్ కమ్యూనిటీ హాల్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని అధికారులు ముందు ఉంచారు. కాలనీని శుభ్రపరిచే శానిటేషన్ సిబ్బందిని పెంచాలని అధికారులతో తెలిపారు. జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ మాట్లాడుతూ ఎస్ కేడీ నగర్, సాగర్ కాంప్లెక్స్ లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, అదేవిధంగా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అభివద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ప్రతిరోజు ఒక కాలనీలో ఆయా కాలనీలో సమస్యలను తెలుసుకోవడానికి సమావేశం నిర్వహిస్తున్నట్టు డీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ దామోదర్, వాటర్ వర్క్స్ అధికారి శ్రీ వెన్నెల, కరెంట్ అధికారి దివ్య, శానిటేషన్ అధికారి అజముద్దీన్, నరేందర్ రెడ్డి, జవాన్ లక్ష్మయ్య బీజేపీ నాయకుడు రఘురాం నేత, వనస్థలిపురం పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ స్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి రథసారథి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

- బీఆర్ఎస్ యువజన నాయకులు మొగుళ్ల జీవన్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

సంక్షేమ రథసారథి,అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి అని బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం నియోజక వర్గయువజన విభాగం నాయకులు మొగుళ్ల జీవన్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలను మొగుళ్ల జీవన్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు మొగుళ్ళ వినయ్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ కుమార్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ అభివృద్ధి ప్రదాత, పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మంచి రెడ్డి కిషన్ రెడ్డి అని కొనియాడారు. ప్రభుత్వం ఇచ్చే ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజలు చెంతకు చేరువేస్తూ ప్రజలే ఊపిరిగా, సంక్షేమ అభివద్దే ధ్యేయంగా ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిన గొప్ప నాయకులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. దశాబ్దాలుగా ప్రజలతో మమేకమవుతూ ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ప్రజలకు భరోసా కల్పిస్తూ అభివృద్ధి బాటలో చైతన్య రథమై ముందుకు సాగుతున్నారన్నారు. వేలాది కార్యకర్తలు ఆయన అడుగుల్లో అడుగేస్తూ అభివద్ధి లో పాలుపంచుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మున్ముందు మరెన్నో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పన్నీర్ రాజేష్, ఇమ్రాన్ వెంకటేష్, కొండల్, అఖిల్, సంతోష్, శివ, శ్రీధర్, సాయి, మహేష్, మధు, గణేష్,శ్రీకాంత్, సోను తదితరులు పాల్గొన్నారు.

గరిష్ట శిక్షా రేటును సాధించడమే లక్ష్యంగా పని చేయాలి

- సీపీ డీఎస్ చౌహాన్

నవతెలంగాణ-సిటీ బ్యూరో/హయత్ నగర్



రాచకొండ కమిషనరేట్ పరిధిలో నేర పరిశోధన, నేర నిరూపణ ద్వారా 2023 జనవరి నెల నుంచి మార్చి నెలల కాలానికి గాను గరిష్ట శిక్షా రేటు, మంచి ఫలితాలు సాధించిన అధికారులు,ఇతర సిబ్బందికి రివార్డ్ మేళా నిర్వహించారు.తార్నాక లోని ఐపీసీటీ సంస్థలో మంగళవారం నిర్వహించిన రాచకొండ పోలీస్ రివార్డ్ మేళా కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ మాట్లా డుతూ నేర పరిశోధన దర్యాప్తులో పాల్గొనే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులు నేరస్తులకు శిక్ష పడే ఒకే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. నేరం ఎవరు చేసినా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి చట్ట ప్రకారం శిక్షలు పడేలా పనిచేస్తామని తెలిపారు.శిక్షా రేటును పెంచే లక్ష్యంతో రాచకొండ కమీషనరేట్ పరిదిలో కేసుల దర్యాప్తు సమయంలో పాటించవలసిన విధానాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను తెలుపుతూ క్రిమినల్ జస్టిస్ సిస్టంలోని అందరూ సమన్వయం తో పనిచేస్తే నేరస్తునికి తగిన శిక్ష పడుతుందన్నారు.అదే విధంగా పోలీసులు, ప్రోసిక్యూటర్స్ కలసి కేసుకు సంబందించిన విషయాలను చర్చించి నేరస్తులకు తగిన శిక్ష పడే విధం గా పనిచేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో గరిష్ట శిక్షా రేటులో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు అందరు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ లను, కోర్టు డ్యూటి ఆఫీసర్ ల కృషిని అభినందించారు.అదే విధంగా ఎన్డీపీఎస్ కేసులలో కూడా ఎస్‌ఓపీ, చెక్ లిస్ట్ లను అనుసరిస్తూ నేరస్తులకు తగిన శిక్ష పడే విదంగా చేయాలని సూచించారు. జాయింట్ కమీషనర్ సత్యనారాయణ, తో పాటు రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లోని నాలుగు జోనల్ డి.సి.పి లు, క్రైమ్ డి.సి.పి, ఏ.సి. పి.



సి.సి.ఆర్.బి, ఇన్వెస్టి గేషన్ అధికారులు, సి.డి.ఓ లు, ప్రాసిక్యూషన్ తరపున డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి కస్తూరి ,జాయింట్ డైరెక్టర్ రాజి రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు.

విశ్వకర్మ రాష్ట్ర కార్యదర్శికి మంత్రి సన్మానం



నవతెలంగాణ ఘట్కేసర్

ఇటీవల అఖిల భారత విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో తెలంగాణ విశ్వకర్మ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన ఘట్కేసర్ మండల్ కొర్రెముల గ్రామానికి చెందిన తరిణి మహేంద్రా చారి మంత్రి మల్లారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మహేంద్రా చారిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఘట్కేసర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బైనగారి నాగరాజు, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గ్యార రవి, కొర్రెముల గ్రామ అధ్యక్షులు కుర్రి ఆనంద్, కొర్రెముల యూత్ మాజీ అధ్యక్షులు కోళ్ల యాదగిరి, నాయకులు కొప్పుల శంకర్ పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే కృషి

- జలమండలి ఎండీ దానకిశోర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహాత్మ జ్యోతి రావు పూలే లాంటి ఎందరో మహానుభావుల త్యాగాల వల్లే మనం నేడు హక్కుల్ని అనుభవిస్తున్నామని జలమండలి ఎండీ దానకిశోర్ అన్నారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బోర్డు బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే జయంతిని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎండీ హాజరై పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే వంటి మహనీయులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ ఆపరేషన్స్ -1 డైరెక్టర్ అజ్మీరా కష్ణ, ఆపరేషన్స్ -2 డైరెక్టర్ స్వామి, బీసీ కమిషన్ సభ్యుడు కిశోర్ గౌడ్, సీజీఎంలు వినోద్ భార్గవ, అమరేందర్ రెడ్డి, జీఎంలు, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, జలమండలి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ల అధ్యక్షులు రామరాజు, జయరాజు, ఇతర నాయకులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఫూలే ఆశయ సాధనకు యువత ముందుండాలి

- సీఐటీయూ హైదరాబాద్ సౌత్ కమిటీ కార్యదర్శి ఎం.శ్రవణ్ కుమార్
- ఘనంగా జ్యోతిరావు ఫూలే జయంతి



నవతెలంగాణ-సంతోష్‌నగర్

జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు యువత ముందుండాలని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ కమిటీ కార్యదర్శి ఎం.శ్రవణ్ కుమార్ అన్నారు. సీఐటీయూ హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పూలే గొప్ప సంఘ సంస్కర్త గా అని కొనియాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మతం, కులం పేరిట దాడులు ఎక్కువ య్యాయన్నారు. రాష్ట్రంలో 76 కుల దురహంకార హత్యలు జరిగా యన్నారు. ఇంకా కొన్ని హొటళ్లలో రెండు గ్లాసుల విధానం, గుడి లో రానివ్వకపోవడం వంటివి జరుగుతున్నాయని.. వాటిని ఖండి స్తూ ప్రజా చైతన్యం చేయాలని కార్మికులకు పిలుపు ఇచ్చారు. సీఐటీ యూ జిల్లా ఓ.బి సభ్యులు మీనా, కిషన్,కోటయ్య, జంగయ్య, రాంకుమార్, బాబా, పి.మురళి, రాములు, సురేష్ పాల్గొన్నారు.



సైదాబాద్ డివిజన్ పరిధిలో పూలే చిత్రపటానికి సైదాబాద్ మాజీ కార్పొరేటర్ సింగి రెడ్డి స్వర్ణలత రెడ్డి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ ఠాకూర్, శ్రీరామ్, మధు,రమేష్, ప్రవీణ్, షేకర్, అనిత,జగదీష్, ప్రేమలత, మల్లేష్, బీఆర్ ఎస్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



వనస్థలిపురం : పూలే జయంతి వారోత్సవాలు ఘనంగా వనస్థలిపురం లేబర్ అడ్డా దగ్గర అడ్డా అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రొఫెసర్ బలవంత్ రెడ్డి, బీజేయం రెడ్డి, సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్యలు హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని వారన్నారు. కార్యక్రమంలో అంజయ్య గౌడ్, ఎల్ లక్ష్మణ్, సైదులు, నరసింహ, రామస్వామి, రాములు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ : సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో మహాత్మా జ్యోతి రావు పూలె జయంతి ఉత్సవాల కమిటీ చైర్మెన్ ఆకుల అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితా దయాకర్ రెడ్డి ,మాజీ వార్డ్ మెంబర్ లోడి నర్సింహ గౌడ్, అడ్వకేట్ వెంకట్ కుమార్ , జె.ఎ.సి నాయకులు పల్లె వినయ్ కుమార్ గౌడ్ , సరూర్ నగర్ డివిజన్ ట్రెజరీ



తాటికొండ రాఘవేంద్ర గుప్తా ,జంగా రెడ్డి ,కాసారపు లక్ష్మీ నారాయణ, బుట్టా సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కారదర్శి జి మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



సీఐటీయూ సరూర్ నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర సహా కార్యదర్శి సీహెచ్ వెంకన్న, వత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్, ఎం గోపి నాయక్, కేవీపీఎస్ సరూర్‌నగర్ సర్కిల్ కార్యదర్శి ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద పూలే విగ్రహానికి పీసీసీ డెలిగేట్, కాంగ్రెస్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉన్న కుల, మత, ఆర్థిక అసమానాలతను తొలగించడానికి విద్యను ఒక సాధనంగా ఉపయోగించిన మహానుభావుడు పూలే అన్నారు.

ఎల్బీనగర్‌లో పూలే విగ్రహానికి కాంగ్రెస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాం రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహా యాదవ్, లింగాల కిషోర్ గౌడ్,మతిన్ బాయ్,రమేష్ నాయక్,రాజశేఖర్,సురేందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, జానీ బాబా,అరుణ్,శరత్ రెడ్డి, సౌమ్య రెడ్డి, భాను, శ్రీకాంత్ పాల్గొన్నారు .





తుర్కయాంజల్ : తుర్కయాంజల్‌లో సావిత్రి భాయ్ పూలే ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కాంగ్రెస్ తుర్కయాంజల్ మున్సిపాల్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి మహాత్మా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పులామాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సంస్థ నిర్వాకురాలు సుజాత,మహిళ సంఘం నాయకురాలు చెక్క రేణుక, మహిళలు ఖానాపురం స్రవంతి, మేతరి సరిత, కొమ్మని కవిత, మేతరి నవనీత పాల్గొన్నారు.



సరూర్‌నగర్ : రంగారెడ్డి కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డికొండ రవిందర్, ప్రధాన కార్యదర్శ పట్లోళ్ల మాధవరెడ్డి ఆధ్వర్యంలో పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. సీనియర్ న్యాయవాది గోవర్ధన రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సల్లా వినోద్ , జాయింట్ సెక్రటరీ సి.రామచెందర్, బార్ కౌన్సిల్ సభ్యులు అనంతసేన రెడ్డి, రామారావు గోకుల్ తదితరులు పాల్గొన్నారు.



నాగోల్ : నాగోల్ డివిజన్ లోని జైపూరి కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్యామల యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ నాథ్ యాదవ్ హాజరై పూలే చిత్ర పట్టానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. డీఈ పుననాయక్ , ఏఈ చంద్రశేఖర్ , వాటర్ వర్క్స్ శాఖ అధికారులు ,కాలనీ ప్రెసిడెంట్ యాదయ్య యానిమల్ కేర్ సిబ్బంది, జై పూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎస్సార్ గంగాధర్ , వైస్ ప్రెసిడెంట్ శంకర్ శ్రీనివాసులు ,జనరల్ సెక్రెటరీ రాహుల్ పోతని, జాయింట్ సెక్రెటరీ అశోక్ యాదిలాల్, ట్రెజరర్ వేణుగోపాల్ నాగరాజు, ఆర్గనైజర్ సెక్రెటరీ శివకుమార్, యాదవ్, జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ వాసులు మమత, మాధవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి

- మరో ఇద్దరికి గాయాలు



నవతెలంగాణ-జవహర్‌నగర్

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి చెందిన ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జవహర్ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ లోని ఫైరింగ్ కట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షేక్ అమినీ(14) 8వ తరగతి చదువుతోంది. స్కూలు నుంచి నడుచుకుంటూ ముగ్గురు విద్యార్థులు ఇంటికి వచ్చే క్రమంలో మార్కెట్ గల్లీ సమీపంలోకి రాగానే వేగంగా దూసుకొచ్చిన వేగనార్ కారు వారిని వెనక నుంచి ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన విద్యార్థులను వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే షేక్ అమినీ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందగా, మరో ఇద్దరు విద్యార్థులకు గాయలయ్యాయి. ఈ మేరకు తండ్రి మునీరుద్దీన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు పూలే'



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయినపల్లి సౌజన్య కాలనీలో గల క్యాంపు కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మర్రి రాజశేఖర్ రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్‌లు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. మహిళోద్ధరణకు పూలే కృషి చేశారన్నారు. రాజు సింగ్ , ప్రభాకర్, రమణ రెడ్డి , ఫాయిం బాయి, ప్రవీణ్ యాదవ్, సురేష్, మంజుల , భాగ్య రెడ్డి, వసంత, లక్ష్మి లతోపాటు కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ఆశా వర్కర్లు, మెప్మా వాలెంటర్లు , బీఆర్ఎస్ నాయకులు, వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా నియమితులైన మర్రి రాజశేఖర్ రెడ్డిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి

- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. పూలే 197వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో బి .సి సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిరావుపూలే ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆడ వాళ్లు చదువుకోవాలని, చదువు వల్లనే ఈ సమాజం లో ఆడపిల్లలకు భరోసా ఉంటుందని భావించి ఆ రోజుల్లోనే స్త్రీ విద్య కోసం పాటుపడ్డారన్నారు. జ్యోతి బాపూలే తన భార్యను మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తయారు చేశారని గుర్తు చేశారు. మహాత్ముల జీవిత చరిత్రలను తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడిస్తే మన జీవితాలకు సంతృప్తి కలుగుతుందని, వారి జీవిత ఆశయాలను నెరవేర్చడంలో నలుగురికి సహాయపడే అవకాశం కలుగుతుందని తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ అధికారిణి జాన్సీ రాణి, లా ఆఫీసర్ చంద్రావతి, కలెక్టరేట్ ఏఓ వెంకటేశ్వర్లు, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు వి. వెంకట నర్సయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బి. రమేష్ దారి, యం.బి.సి.సంఘం కన్వీనర్ యస్.భాస్కర్ ప్రజాపతి, జిల్లా బి.సి. ప్రతినిధులు, జిల్లా అధికారులు, బి.సి. సంక్షేమ వసతి గృహాల అధికారులు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్య పరిష్కారానికి కృషి

- కార్పోరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ పరిధిలోని నాచారం ఓల్డ్ విలేజిలో నెలకొన్న డ్రయినేజీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. మంగళవారం నాచారం ఓల్డ్ విలేజ్ భర్త సమాజం సమీపంలో డ్రయినేజీ పొంగిపొర్లుతుందని స్థానికులు తెలిపిన ఫిర్యాదు మేరకు సీవరేజ్ సూపర్వైజర్ రాకేష్‌తో కలిసి పర్యటించి డ్రయినేజీ సమస్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్షణమే డ్రయినేజీ సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. నాచారం ఓల్డ్ విలేజిలో భూగర్భ డ్రయినేజీ నిర్మాణం చేసేంతవరకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం నాచారం సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు ప్రేమ్ కుమార్, సాయి బాబా, ఎల్లేష్, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చి గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాల సాధనకు కేవీపీఎస్ జన జాతరలు

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-కాప్రా

సామాజిక విప్లవ స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావుపూలే ఆశయ సాధన కోసం ఏప్రిల్ 15 నుంచి జరిగే పూలే, అంబేడ్కర్ జన జాతరలను జయప్రదం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం ఈసీఐఎల్‌లోని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి సంఘం జిల్లా నాయకులు, నిర్మాణ బాధ్యులు చింతల యాదయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 15 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పూలే అంబేద్కర్ జన జాతరలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ దేశంలో కుల వ్యవస్థకు, కుల అసమానతలు, కుల వివక్షకు, అంటరానితనానికి ప్రధాన కారణం మనుధర్మశాస్త్రమన్నారు. మనుధర్మ శాస్త్రాన్ని మట్టుబెట్టాలని బాహటంగా ప్రకటించి, ధైర్యంగా పోరాడిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. నేడు ఆధునిక భారతదేశంలో మతోన్మాదులు, కార్పొరేట్ శక్తులు కలిసిపోయి దేశ సౌర్వభౌమాధికారాలను, రాజ్యాంగ హక్కులను కాల రాస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలనే కుయుక్తులు పన్నుతున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు పోరాటాలు చేయడమే పూలే అంబేద్కర్‌లకు మనమిచ్చే నివాళి అన్నారు. ఈ సమావేశానికి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం కృపాసాగర్ అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి ఎన్ బాల పీరు, జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి లక్ష్మణ్, జిల్లా నాయకులు బాలయ్య మోహన్, నర్సింహ్మా, సత్యానారాయణ, మహేశ్వరి, రాకేష్, రాము పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లను పెంచాలని కోటి సంతకాల సేకరణ



నవతెలంగాణ-నాచారం

బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ పనిచేస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం అనితారెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని మల్లాపూర్ చౌరస్తాలో డీఎస్పీ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎడ్ల పరమేష్ ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్లను 27 శాతం నుంచి 52 శాతానికి పెంచాలని కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీల జనగణ ప్రకారం రాబోయే ఎన్నికల్లో 60 నుంచి 70 శాతం బీసీలను చట్టసభల్లోకి పంపించేందుకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇప్పటికే ప్రకటించి గడిచిన ఉప ఎన్నికల్లో బీసీ బిడ్డలకు టిక్కెట్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. టీఎస్పీఎస్సీ కమిషనర్, కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా పాల్గొని సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఇన్చార్జి గౌడ సుదర్శన్, సుల్తాన్, రఘు, రవీందర్ నాయక్, మల్లేష్, అంబేద్కర్, శ్రీహరి, జ్ఞానేశ్వర్, దాసరి రాధా ముదిరాజ్, ప్రవీణ్, అంజి, శివ కృష్ణ, మంగ, ప్రభాకర్, సుమన్, సురేష్, ప్రశాంత్, భూపతి వేణు, శాంతమ్మ, ప్రేమలత, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

నాగారం మున్సిపాల్టీ రాంపల్లి గ్రామంలోని పీర్ల కొట్టం దగ్గర రోడ్డు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కీసర సహకార సొసైటీ మాజీ వైస్ చైర్మెన్ రామరం నర్సింహ్మా గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కమిషనర్ వాణిరెడ్డిలకు వారు ఫిర్యాదు చేశారు. పీర్ల కొట్టం దగ్గర ప్రతి ఏటా దసరా పండుగ నాడు రావణ దహనం పెద్ద ఎత్తున గ్రామస్తులు నిర్వహిస్తారని రోడ్డు స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తున్నారని చైర్మెన్ , కమిషనర్ లకు తెలియజేశారు. ఈ మేరకు చైర్మెన్ , కమిషనర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇంటి నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి పనులు నిలుపుదల చేస్తామని హామీ ఇచ్చారు.

ఫ్లిప్‌కార్ట్‌పై అగ్రగామి ల్యాప్‌టాప్‌లలో సత్తా చాటిన ప్రైమ్‌బుక్ 4జీ

నవతెలంగాణ-హైదరాబాద్

షార్క్ ట్యాంక్ నిధులను సమకూర్చిన, విద్యార్థులు, అభ్యాసకుల కోసం ఆండ్రాయిడ్ ఓఎస్ ఆధారిత ల్యాప్‌టాప్ తయారీ బ్రాండ్ ప్రైమ్‌బుక్ ఇటీవలనే ప్రైమ్‌బుక్ 4జీని విడుదల చేసింది. ఇది భారతీయ మార్కెట్లో గణనీయమైన ప్రభావం చూపింది. ప్రైమ్‌బుక్ ఇప్పటికే 20వేల రూపాయలలోపు అగ్రగామి ల్యాప్‌టాప్‌లలో ఒకటిగా ఖ్యాతి గడించింది. గణనీయమైన సంఖ్యలో ఈ ల్యాప్‌టాప్ లకు ముందస్తు ఆర్డర్లు జరగడం, ఈ నూతన మోడల్‌ను సాదరంగా భారతీయ మార్కెట్ స్వాగతిస్తుందనేదానికి సంకేతాలనిస్తుంది. ప్రైమ్‌బుక్ 4జీలో 4జీ వైర్‌లెస్ సిమ్ కనెక్టివిటీ ఉంది. ఇది ప్రైమ్ ఓఎస్పై నడుస్తుంది. ఈ బ్రాండ్ వినూత్న ఆపరేటింగ్ సిస్టమ్ ఆండ్రాయిడ్ 11 ఆధారితం. దాదాపు 200కు పైగా అభ్యాస, విద్యా కేంద్రీకృత అప్లికేషన్లను పరిశీలించడం వల్ల ఇది పలు ఆండ్రాయిడ్ యాప్స్‌ను ప్రైమ్ స్టోర్ ద్వారా పొందే అవకాశం అందిస్తుంది. అదనంగా, ఈ ల్యాప్‌టాప్ యొక్క మల్టీ విండో ఫీచర్, మరింత ఉత్పాదక అనుభవాలను మొబైల్ ఫోన్ లేదా టాబ్లెట్ కంటే మిన్నగా అందిస్తుంది. దీనిలో మీడియా టెక్ ప్రాసెసర్ ఉండటంతో పాటుగా 64జీబీ స్టోరేజీ (200జీబీ వరకూ విస్తరించవచ్చు) ఉంటాయని ఆనంన్ల ... లి పింది.

'సామాజిక చైతన్యానికి విద్య ఆవశ్యకత'పై సదస్సు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సైనిక్ పురి చౌరస్తాలో "సామాజిక చైతన్యానికి విద్య ఆవశ్యకత" అనే అంశంపై సదస్సు జరిగింది. ప్రముఖ విద్యావేత్త కంచె ఐలయ్య , టీపీఎస్ కే కన్వీనర్ జీ రాములు , ప్రముఖ రచయిత్రి జ్యోతి, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఈఆర్పీఎస్ నాయకులు సీహెచ్ నాగేశ్వరరావు, ప్రముఖ సామాజిక నాయకులు ప్రసాద్ బాబు ప్రసంగించారు. సదస్సుకు ముందు పూలే విగ్రహానికి కంచె ఐలయ్య , ఆహ్వానితులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళ్లర్పిం చారు. ఈ సదస్సుకు స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్ష వహించారు. సదస్సుకు ప్రారంభ సూచికగా గురజాడ అప్పారావు దేశభక్తి గీతం ప్రారంభ గీతంగా స్ఫూర్తి గ్రూపు బాధ్యులు ఆలపించారు. అనంత రం కంచె ఐలయ్య మాట్లాడుతూ '1820 నాటికి శూద్రులకు చదువు నిషేధించారు. ఈ క్రమంలో పూలేను ఆయన తండ్రి ఏడవ తరగతిలోనే చదువు మాన్పించారు. బాల్య వివాహం కూడా ఆయనకు జరిగింది. అయితే చిన్నతనంలో ఉన్నప్పటికీ ఆయన తన భార్యకు చదువు చెప్పి తీర్చి దిద్దిన సందర్భం అది. అంతేకాదు ఆడపిల్లకు చదువు చెప్పటం అరిష్టం అంటూ కొందరు అతని తండ్రికి చెప్పి మాన్పిం చాలని ప్రయత్నించినప్పుడు, జ్యోతిరావు పూలే, భార్య సావిత్రిబాయి పూలే ఇద్దరూ కలిసి ఇంటి నుంచి బయటకు వచ్చి పూల వ్యాపారం చేశారు. విద్య ఆవశ్యకతను అర్థం చేసుకొని తాను పాఠశాలలు పెట్టడమే కాకుండా మహిళ టీచర్‌గా సావిత్రిబాయి పూలేని తయారుచేసి నిమ్న కులాల బాలికలకు పాఠశాలలో పెట్టి చదివించారు. అనంతరం ప్రజా చైతన్యం కి తమ వంతు కృషి చేస్తామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు' అని తెలిపారు. ప్రముఖ రచయిత్రి జ్యోతి మాట్లాడుతూ విద్యాధికులుగా ఉన్నవారు కూడా మూఢనమ్మకాల్లో పోతున్నారని, దానికి వ్యతిరేకంగా నిలబడాలని కోరారు. నాగేశ్వరావు ప్రసాద్ బాబు, శ్రీమన్నారాయణ, నాగయ్య స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు, సమాచార హక్కు సాధన నాయకులు గగన్ కుమార్ ,ఈసీఐఎల్ డివిజన్ హెడ్, ఓటీసీ నాయకులు శ్రీనివాస్ , కృపా సాగర్, తాడూరి శ్రీనివాస్ , వెంకటసుబ్బయ్య , బీడీఎల్ విజయ్ కుమార్ ప్రముఖ లాయర్ ప్రభుదాసు, ట్రేడ్ యూనియన్ నాయకుల అశోక్ తదితరులు ప్రసంగించారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు జి శివరామకృష్ణ వందన సమర్పణ చేశారు. సమావేశంలో ఆర్ఎస్ఆర్ ప్రసాద్ , బసవ పున్నయ్య , వెంకట్ , కోమటి రవి , కొత్త రామారావు, పూలే విగ్రహం నిర్వహణ నాయకులు, ప్రముఖ లాయర్ భాస్కర్, వంశ రాజ్ మల్లేష్, నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్, ఉన్నికృష్ణ, మహిళా సంఘం నాయకులు చల్లా లీలావతి, శారద, స్ఫూర్తి గ్రూప్ నాయకులు పాషా పాల్గొన్నారు.

ప్రారంభమైన బెస్ట్ హైదరాబాద్ చెఫ్ సీజన్ -2 పోటీలు

నవతెలంగాణ-హైదరాబాద్

మరోమారు హైదరాబాద్ మహిళలకు తమ పాకశాస్త్ర ప్రావీణ్యం చూపించుకునే అవకాశం వచ్చింది. మరీ ముఖ్యంగా హై రైజ్ గేటెడ్ కమ్యూనిటీలలో నివాసముంటు న్న మహిళలకు గత సంవత్సరం అపూర్వ విజయం సాధించిన ఇంటర్ హై రైజ్ గేటెడ్ కమ్యూనిటీ లైవ్ కుకింగ్ పోటీలు మరోమారు నగరంలో జరుగుతున్నాయి. నగరంలో దాదాపు 30కుపైగా హై రైజ్ గేటెడ్ కమ్యూనిటీల్లో ఈ పోటీలు జరుగుతున్నాయి. ప్రతి గేటెడ్ కమ్యూనిటీ నుంచి ఒక విజేతను ఎన్నుకుని వారితో ఫైనల్స్ను నిర్వహించి బెస్ట్ చెఫ్ హైదరాబాద్ సీజన్ 2 విజేతగా ఒకరిని ఎంపిక చేయనున్నారు. ఈ పోటీలకు టైటిల్ స్పాన్సర్ రత్నదీప్ సూపర్ మార్కెట్ వ్యవహరిస్తుంటే, అసోసియేట్ స్పాన్సర్గా ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్, స్వస్తిక్ స్పైసెస్, పవర్డ్ బై పార్టనర్‌గా దేశీ న్యూట్రి, డ్రివెన్ బై పార్టనర్ గా మహవీర్ స్కోడా, జెమ్ సుజుకీ, హాస్పిటాలిటీ పార్టనర్‌గా లైమ్ బొటిక్ హొటల్ వ్యవహరిస్తున్నాయి. ఈ పోటీలకు ఇస్కాన్ అత్తాపూర్, రిసైకల్ ఫౌండేషన్ మద్దతు అందిస్తున్నాయి. ఈ సందర్భంగా రత్నదీప్ మార్కెటింగ్ డైరెక్టర్ యష్ అగర్వాల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగమైనందుకు సంతోషంగా ఉందన్నారు. కుకింగ్ ప్రేమికులకు ఓ వేదికగా బెస్ట్ చెఫ్ హైదరాబాద్ సీజన్ 2 నిలువనుందని ఫ్రీడమ్ హెల్తీ ఆయిల్స్ సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి చంద్రశేఖర రెడ్డి అన్నారు. దేశీ న్యూట్రి బిజినెస్ హెడ్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... తమ బ్రాండ్ మిల్లెట్, మిల్లెట్ ఆధారిత ఆహారాన్ని అందిస్తుందని, మా వినియోగదారులను నేరుగా చేరుకునే అవకాశం ఈ పోటీ తమకు అందిస్తుందన్నారు.

'మహిళల అభ్యున్నతికి పూలె దంపతుల కృషి'



నవతెలంగాణ-మల్కాజిగిరి

మహిళల అభ్యున్నతికి కృషి చేసింది పూలే దంపతులని ఐద్వా మల్కాజిగిరి అధ్యక్షురాలు సోమనపల్లి నాగరాని అన్నారు. పూలే జయంతి సందర్భంగా ఆయనకు సీపీఐ(ఎం) అంతయ్య కాలనీ కార్యదర్శి, ఐద్వా మల్కాజిగిరి అధ్యక్షురాలు సోమనపల్లి నాగమణి నివాళ్లర్పించారు. పార్టీ కార్యకర్తలు నర్సమ్మ ,మంజుల, లత, సునం ద, విజయలక్ష్మి, బుజ్జమ్మ ,మంజులమ్మ గంగమ్మ, స్వరూప, భీమమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my Clients Mr.Ch. Naga Surender S/o. Ch. Shatrupulu, R/o. H. No.18-19-56-5c-1, Adarsh Nagar, Siddipet , Medak Dist, and Mr. Tholum Govind Raju, S/o. tholum apparao, R/o.Ho.No.3-67, Old Galgolupdau, Kakinada, East Godaviri Dist. A.P has entered Agreement of Sale dated 04-04-2023 with Mr.Goopu Rayapu Reddy, s/o. Rajapu Reddy, R/o. Mariapuram, Tharigoppulla Village, Narameta Mandal, Warangal Dist, T.S to purchase Open Plot bearing No.64, Admeasuring 266.66 Sq.Yards in Sy.No.272, 273, 273/Part, 273/Part, 279/Part, 279, 285, 286, 287,288, 289, 290 & 292 situated at Dommara Pochampally Village, Dundigal & Gandimaisamma Mandal, Medchal-Malkajgiri Dist.T.S The Boundaries for the said Plot are-**North**: 30' Wide Road, **South**: Plot No.63, **East**: Plot No.61 and **West**: 40, Wide Road That my clients also had paid Advance Seal Consideration for the said Plot (vide Regd. Sale deed No.26662/2006 dated 30-11-2006).

Therefore the General Public are hereby requested that not to enter any type of Agreement/Mortgage/Sale Deed or Cancel the same if the same is entered in respect of above said Plot and the same is not the binding on my Client and such person/s will not get any right or share In the said Plot or contact Our Office Address, otherwise my Clients will not responsible for the same.

M.Srinivas Rao
Advocate
H.No.5-5-5, Markendeya Nagar, GR. Road, Jeedimetla, Hyderabad - 55.
Cell No. 9705711272

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE:: RANGA REDDY DISTRICT:: AT HAYATHNAGAR.
O.S.No. 281of 2023

Between:
Mahendrakar Meera Babu Rao & Others .....Plaintiffs
AND
The State of T.S.-Rep.by Tahasildhar/ Mandal Revenue Officer, Hayathnagar Mandal & Another ... Defendants

To
All Concerned ... Defendant No.2

Please take notice that the above named Plaintiffs have filed the above suit against the Defendants for Declaration to declare the Plaintiffs are the legal heirs of Late Mahendrakar Nageshwara Rao and same is posted to 27-04-2023 for objections of the Defendant No.2. If any person or persons have any objection, right, claim, title or interest on behalf of the Defendant No.2 may appear before the above mentioned court on 27-04-2023 at 10.30 A.M. through person or their advocate, otherwise the Hon'ble Court may be pleased to pass an appropriate order in the above case.

// BY ORDER OF THE HON'BLE COURT //

C . Vijayakumar,
Advocate
H.No.4-3-128, Plot No.25, Sri Sai Colony, Phase-2, Opp:A.I.R.Transmission Centre, Hayathnagar – 501 505. Ranga Reddy District, Telangana State.
Cell No.98481-38993
Counsel for the Plaintiffs.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT ALAIR
O.S.NO. 80 OF 2020

Between:
R.Sricharan Reddy and another .....Plaintiffs
AND
Rondla Narsimha @ Narsi Reddy and others .....Defendants

To
1. Rondla Narsimha @ Narsi Reddy, S/o, Late Malla Reddy, Age: 79 years, R/o, Plot No. 45, B.N.Reddy Colony, Road No. 14 Banjara Hills, Hyderabad.
2. Rondla Archana, D/o, Narsimha @ Narsi Reddy, Age: 51 years, R/o, plot No. 45, B.N.Reddy Colony, Road No. 14 Banjara Hills, Hyderabad.
3. Banjara Tribal Ministries a Society brearing Reg. No. 3597/1991 R/by Rev. Christopher Boda, S/o, Late. Peter, Aged: 54 years, R/o, BTM Campus, Secretariat Colony, RL Nagar, Rampally, RR District.

Whereas the above named plaintiffs have instituted a suit against you for partition and separate possession of their share in the suit properties and for declaration that the Reg. sale deed No. No.2000/2000 dated 26-12-2000 on the file of SRO, Yadagirigutta are null and void and not binding on them., you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed, and able to answer all material questions relating to the suit on **17-04-2023** at 10-30 Am to answer the. claim; Take notice that in default of your appearance on the above said day the suit will be heard and determined in your absence.

// BY ORDER OF THE. COURT //

C.Satyanarayana Reddy
Counsel for the Plaintiffs

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTE REDRESSAL COMMISSION- II: AT HYDERABAD.
C.C. No. 457 of 2022

BETWEEN :-
Karan Mohan Sood ...Complainant
AND
1. Make My Trip India Pvt. Ltd Banjara Hills,Hyderabad-34.
2. Make My Trip India Pvt. Ltd., Gurugram, Haryana- 122002.
3. Malaysian Airlines Pvt. Ltd Hyderguda-Basheer Bagh, Hyderabad-29 ...Opposite Parties

To,
Malayasian Airlines
Door No 3-5-874/A, Ground Floor, R K Vipanchi Estates, Main Road, Hyderguda - Basheer Bagh, Hyderabad - 500029, Near Old MLA Quarters, Opposite D Mart (Map) ...Opposite Party 3

Please take notice that the above Consumer Complaint is filed against you by the Complainant under Section 35(1) of the Consumer Protection Act, 2019. You are hereby required to enter appearance on 24.04.2023 at 10:30 a.m. in the forenoon in person or by a Pleader/Advocate. Take Notice that in case of default the Consumer Complaint will be heard and determined in your absence.

By the order of Hon'ble District Consumer Dispute Redressal Commission- II : At Hyderabad

Smt.P.Viswajanani
Advocate,
6-3-1219/7, Umanagar, Street No.2, Begumpet, Hyderabad – 500 016

IN THE COURT OF THE Prl DISTRICT JUDGE : AT BHONGIR
I.A.No.1 OF 2021
IN
A.S.NO. 35 OF 2017

Linga Kranthi Kumar ......Petitioner/Appellant
AND
1. Dushetti Krishna Swamy
2. Gunti Srinivas ......Respondents/Respondents

To
GUNTI SRINIVAS S/o. Late Pentaiah, aged about 38 years,Occ: Business, R/o. H.No.5-5-1025 Plot No.103, Mallikarjun Nagar Colony, Chintalakunta, Checkpost L.B. Nagar R.V. Ranga Reddy District.

Take Notice that above named Petitioner/Appellant filed suit for specific performance of agreeement of sale against you, So for as number of times Notices were sent through court and Regd. Post and also courier to your address, but one reason or the other it is not served upon you the above case is poste to 19.04.2023 for your appearance, you will be present before the above said court by 10.30 a.m on the said date by person or pleader otherwise the court will pass appropriate orers against you.

// BY ORDER OF THE COURT //

CH.VENKATESHAM
S.VIJAYA LAXMI
CH.RAJANI
Advocates, Bhongir.

IN THE COURT OF THE SPL.COURT FOR ATTROCITY AGAINST WOMEN-CUM-IV ADDL.DISTRICT & SESSIONS JUDGE AT : MAHABUBNAGAR
O.S.No. 21 OF 2021

Between:
Choudani Mahesh and others **......Petitioners/plaintiff**
AND
Choudani Rangamma and others **...Respondent/Defendants**

NOTICE

To
D-8
MOHD MUNEER S/O PAKIR AHMED aged 57 Years.Occ: Business.R/o.#22-2-363.Noorkhan Bazar.(Dablipura).Hyderabad.& #19-4-368/16/8.Kishanbagh.Hyderabad.

WHEREAS the above named Petitioners/Plaintiffs had filed a suit for patition and Separate possession of the suit sehedule property against defendant No.1 to 7 and you.as Defendant No.8 and the same is coming for your appearance on 28-04-2023 and same is pending before the above said court.Therefore you are here by directed to appear before the above said Hon'ble Court on 28-04-2023 at 10:30 A.M. in person or through pleader.Other wise the matter will be decided as Ex-parte in absence of you.

(BY ORDER OF THE COURT)

D.THIRUPATHI,
Advocate,
JADCHERLA,
Mahabubnagar -Dist.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT AT IBRAHIMPATNAN
I.A.No 8 OF 2022
IN
O.S. No 513 OF 2021

Between :-
A.Janga Reddy died per Lrs
Ani Reddy Narayan Reddy and Others .....Plaintiffs/Petitioners
AND
A.Ram Reddy and others ..Defendants/Respondents NO. 4 and 5

To,
1. Ravinder Reddy, S/o. Bhoopal Reddy, Aged 65 years, Occ : Agriculture, H.NO. 3-53, R/O. Badangapet Village Ranga Reddy District. (R4)
2. Ashamgari Haritha, W/O. A. Venkat Reddy, Aged 37 years, Occ: Agriculture, R/O. H.NO. 3-53, Badangpet Village, Saroornagar Mandal, Ranga Reddy District. (R5)

NOTICE

Please take the notice, that the above named Plaintiff has filed the above suit against for Partition and Separate possession in respect of agricultural land in Sy.No. 133 Ac.O-22 gts, Sy.No. 134 Ac.0.5 gts, Sy.No. 139 AC 0-15 gts, Sy No.160 Ac 7-07 gts, Sy. NO. 161 Ac.2-3 gts, Sy.No 163 Ac. 2-06 gts, Sy.No.164 Ac. 0-15 gts, Sy. No. 166 Ac.2-01 gts, 167 Ac 1-37 gts, Sy.No.182 Ac 3-28 gts, Sy. No. 183 Ac. -39 gts, Sy.No. Sy No 184 Ac 1-13 gts, Sy.No. 185 Ac.0-17 gts, Sy.No. 189 Ac.0-39 gts, Sy No.190Ac 1-1 gts, Sy.No. 191 Ac 1-14 gts, Sy.No.192 Ac.1-24 gts, Sy No. 193 Ac 0-1 gts, Sy.No. 194 Ac. 1-13 gts, total an extent of Ac.29-32 gts, situated at Lingampally village, Manchal Mandal, Ranga Reddy District. The said suit in the said suit Lrs filed petition to bring them on record, in I.A NO. 8 OF 2022 is posted to 25-04-2023 for your (R4, R5) appearance. Therefore you may appear in person or through an advocate by 10: 30. A. M. On 25-04-2023. In case of your absence on the said date and time before the said court, the matter will be decided in accordance with Law.

(BY THE ORDER OF THE HON'BLE COURT)

B.Srinivasulu
Jamuna Tiwari
Asma Begum
Advocates
Flat no 211, Sanotsh Plaza Apartments, Nagarjuna Sagar Road, Vijayanagar Colony, Saidabad, Hyderabad - 500059,
Cell No:: 9849097394

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT AT : IBRAHIMPATNAN
O.S. No 513 OF 2021

Between :-
A.Janga Reddy died per Lrs
Ani Reddy Narayan Reddy and Others .....Plaintiffs
AND
A.Ram Reddy and others ..DefendantsNo. 4 and 5

To,
1. Ravinder Reddy, S/o. Bhoopal Reddy, Aged 65 years, Occ : Agriculture, H.NO. 3-53, R/O. Badangapet Village, Ranga Reddy District. (R4)
2. Ashamgari Haritha, W/O. A. Venkat Reddy, Aged 37 years, Occ: Agriculture, R/O. H.NO. 3-53, Badangpet Village, Saroornagar Mandal, Ranga Reddy District. (R5)

NOTICE

Please take the notice, that the above named Plaintiff has filed the above suit against for Partition and Separate possession in respect of agricultural land in Sy.No. 133 Ac.0-22 gts, Sy.No. 134 Ac.0.5 gts, Sy.No. 139 AC.0-1S gts, Sy No.160 AC.7'07 gts, Sy. NO.161 Ac.2-3 gts, Sy.NO. 163 Ac. 2-06 gts, Sy. No.164 AC. 0-15 gts, Sy. No. 166 Ac.2-01 gts, Sy.No. 167 Ac.1-37 gts, Sy.No.182 Ac 3-28 gts, Sy.No. 183 Ac. -39 gts, Sy.No.184 Ac.1-13 gts, Sy.No. 185 Ac.0-17 gts, Sy.No. 189 Ac.0-39 gts, Sy.No.190Ac.1-1 gts, Sy.No.191 Ac.1-14 gts, Sy.No.192 Ac.1-24 gts, Sy.No. 193 Ac.0-1 gts, Sy.No. 194 Ac.1-13 gts, total an extent of Ac.29-32 gts, situated at lingampally village, Manchal Mandal, Ranga Reddy District. The said suit is posted to 25-04-2023 for your (D4, D5) appearance. Therefore you may appear In person or through an advocate by **10 : 30. A. M. On 25-04-2023**. In case of your absence on the said date and time before the said court, the matter will be decided in accordance with Law.

(BY THE ORDER OF THE HON'BLE COURT)

B.Srinivasulu
Jamuna Tiwari
Asma Begum
Advocates
Flat no 211, Sanotsh Plaza Apartments, Nagarjuna Sagar Road, Vijayanagar Colony, Saidabad, Hyderabad - 500059,
Cell No: 9849097394

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT AT : IBRAHIMPATNAN
I.A.NO. 127 OF 2021
IN
O.S. No 513 OF 2021

Between :-
A.Janga Reddy died per Lrs
Ani Reddy Narayan Reddy and Others .....Plaintiffs/Petitioners
AND
A.Ram Reddy and others ..Defendants/Respondents NO. 4 and 5

To,
1. Ravinder Reddy, S/o. Bhoopal Reddy, Aged 65 years, Occ : Agriculture, H.NO. 3-53, R/O. Badangapet Village, Ranga Reddy District. (R4)
2. Ashamgari Haritha, W/O. A. Venkat Reddy, Aged 37 years, Occ: Agriculture, R/O. H.NO. 3-53, Badangpet Village, Saroornagar Mandal, Ranga Reddy District. (R5)

NOTICE

Please take the notice, that the above named Plaintiff has filed the above suit against for Partition and Separate possession in respect of agricultural land in Sy.No. 133 Ac.0-22 gts, Sy.No. 134 Ac.0.5 gts, Sy.No. 139 AC.0-15 gts, Sy No.160 AC.7-07 gts, Sy. NO.161 Ac.2-3 gts, Sy.NO. 163 Ac. 2-06 gts, Sy. No.164 AC. 0-15 gts, Sy. No. 166 Ac.2-01 gts, Sy.No. 167 Ac.1-37 gts, Sy.No.182 Ac 3-28 gts, Sy.No. 183 Ac. -39 gts, Sy.No.184 Ac.1-13 gts, Sy.No. 185 Ac.0-17 gts, Sy.No. 189 Ac.0-39 gts, Sy.No.190Ac.1-1 gts, Sy.No.191 Ac.1-14 gts, Sy.No.192 Ac.1-24 gts, Sy.No. 193 Ac.0-1 gts, Sy.No. 194 Ac.1-13 gts, total an extent of Ac.29-32 gts, situated at lingampally village, Manchal Mandal, Ranga Reddy District. The said suit in the said suit Lrs filed petition for Injunction in I.A.NO. 127 OF 2021 is posted to 25-04-2023 for your (R4, R5) appearance. Therefore you may appear In person or through an advocate by **10 : 30. A. M. On 25-04-2023**. In case of your absence on the said date and time before the said court, the matter will be decided in accordance with Law.

(BY THE ORDER OF THE HON'BLE COURT)

B.Srinivasulu
Jamuna Tiwari
Asma Begum
Advocates
Flat no 211, Sanotsh Plaza Apartments, Nagarjuna Sagar Road, Vijayanagar Colony, Saidabad, Hyderabad - 500059,
Cell No: 9849097394

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, R.R.DISTRICT
I.A. No. 122 OF 2023
IN
O.S.No. 1120 OF 2001

Between:
Smt Velumula Rama Devi W/o Rapolu Vishnuvardhan Rao, Aged about 46 years, Occ : Govt Employee.
R/o Flat No 504, Vasundhara Grand, Gandhinagar, Secunderabad, Hyderabad - 500080 .....Petitioner
AND
R-2-K Mohan Reddy S/a. K.Sathi Reddy Aged 58 years, Occ: Business.
R-4-S Ranga Reddy S/o. S.Malla Reddy Aged 57 years. Occ: Business
R-7-R Penta Reddy S/o Late Ram Reddy Aged Major, Occ : Retd.,
R-15-Smt M Balamani W/o Bal Reddy Aged 61 yrs, Occ : Household, all above are R/o Gandicheruvu Village, Abdullapunnet Mandal, R.R. Dist
R-26-Baddam Ranga Reddy S/o Late Krishna Reddy, Aged Major R/o Hayathnagar (old). Abdullapurmet Mandal R.R. District. Occ: Real Estate
R-27-Belide Srinivas S/o. B.Venkatesham aged 50 years, R/o Flat No 305, Hill Residency, Vanasthalipuram Hyderabad, Occ : Real Estate
R-29-V Narasimha Reddy S/o Malla Reddy, Aged Major, R/o. H No. 11-13-1156/2, Flat No.G-3, Prashanti Residency, Dwarkanagar, RK Puram, Saroomagar Mandal, R.R. District
R-30-Rukkam Padma W/o R.Janardhan Reddy Aged Major, R/o Plot No. 18, Flat No.101, Kranthi Hills, Vanasthalipuramn Hyderabad Occ : Household.
R-31-J Hema Devi Wo Surendar Rao, Aged Major, R/o H.No 8-2-293/K/332 Flat No 301, Somnath Residency, Kamalapuri Colony Phase-III, Srinagar Colony, Hyderabad. Occ Household
R-34-Rukkam Chandrakanth Reddy S/o. R.Janardhan Reddy. Aged 28 years R/o. Plot No. 18, Flat No 101, Kranthi Hills, Vanasthalipuram Hyderabad,Occ: Student ....Respondents/

Respected Sir,
Please take notice that petitioner V. Ramadevi has filed implead petition of 1A No. 122 of 2023 in OS No. 1120 of 2001 the notices sent to you were not served hence the Hon'ble Court has ordered substituted service of summons by way of paper publication therefore your hereby ordered to appear before the Hon'ble Court either in person or duly authorized advocate on 02-06-2023.

"BY ORDER OF THE COURT"

D. Sharat Chander,
Advocate
Flat No. 101, Sai Sannidhi Apts. Lane No. 44C, Phanigiri Coloy, Kothapet, R.R. Dist. Cell No 9573169730
Council for Petitioner

IN THE COURT OF THE HON'BLE IIIrd JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT HYDERABAD
O.S.NO. 3025 OF 2020

BETWEEN:
M/s. **IDBI Bank Limited,**
Registered Office at IDBI Tower, World Trade Complex, Cuffe Parade, Mumbai - 400005 and a branch office at 1st Floor, Mahavir House, Basheerbagh Square, Hyderabad-500029, represented by its Power of Attorney Holder Mr. Shri Sachin Harale S/o. Nagnathrao Harale Aged 41 years, Occ: Branch Manager, R/o. Hyderabad. ....Plaintiff
AND
3. Mr. Mendu Jugal Kishore, S/o. M. Venkateshwar Rao Aged about 32 years, Occ: Business, R/o. H.No.6-3-221, 8th Cross, Hastinapuri Colony Opp: Srinivasa Hospital, Sainikpuri, Malkajgiri, Hyderabad-500094. .....Defendant

Please take notice that the above named plaintiff bank has filed above O.S. against you, for recovery of its Rs.**4,42,557.09/-** and also along with subsequent interest you are here by summoned to appear in the above court on 25.4.2023.at 10:30 A.M. for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

BY ORDERED OF THE COURT

Sd/- V.Suresh Babu
Advocate
F.No.104, Padmaja Residency, Cto Colony, kothapet, Hyderabad -35.

అంతర్జాతీయ సదస్సుకు ప్రొ.రోజారాణికి ఆహ్వానం

నవతెలంగాణ-ఓయూ



ఓయూ సైన్స్ కళాశాల జనటిక్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ అనుపల్లి రోజా రాణికి అంతర్జాతీయ సదస్సుల్లో ప్రసంగించాలని ఆహ్వానం అందింది. జులై 19, 20వ తేదీల్లో జరిగే ప్రపంచ సెమినార్‌లో క్యాన్సర్ రీసెర్చ్ అండ్ థెరపీలో నోవేల్ డిస్కవరీస్ ఇన్ క్యాన్సర్ రీసెర్చ్ అండ్ ట్రీట్మెంట్ అనే అంశంపై ప్రసంగించనున్నారు. మే 2, 3 తేదీల్లో లండన్‌లో జరిగే ఎక్స్ ప్లోరింగ్ న్యూ ఫ్రాంటీయర్స్ ఇన్ బ్రెస్ట్ క్యాన్సర్ అండ్ తిరఫీస్ అనే అంశంపై ప్రొ.రోజారాణి ప్రసంగించనున్నారు. ఆమె గతంలో అమెరికాలో కూడా పరిశోధనలు చేశారు. అక్కడే జాబ్ చేశారు. ఇటీవలే నేచర్ జనరల్‌లో ఆమె పరిశోధన పత్రంను అమోదించారు. ఆమెను పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

అంబర్‌పేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

నవతెలంగాణ-అంబర్‌పేట



అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధికి ముసరంబాగ్ బ్రిడ్జి, రిటైనింగ్ వాల్, డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనుల ఆలస్యంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, తదితర అంశాల పైన మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన పులిజల గెల్వయ్యను కేటీఆర్ అభినందించారు. రాబోయే రోజుల్లో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలనీ, భవిష్యత్తులో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, దిలీప్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి




నవతెలంగాణ-ఓయూ

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తార్నాక



డివిజన్లోని లాలాపేట్ ఇసుక బావి వద్ద పూలే విగ్రహానికి నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పూలమాల నివాళ్ల ర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సునీల్ ముదిరాజ్, నాగేశ్వర గౌడ్, ఎర్ర నాగరాజు, మంజరి వెంకటేష్, కృష్ణ స్వామి, శ్రీను, మంత్రి, రాజలింగం, అనసూయ, విజయ, మనమ్మ సూర్య భాయ్, జాల్ల బాబు పాల్గొన్నారు.

బంజారాహిల్స్ : విద్యా అనే ఆయుధాన్ని కట్టడుగు వర్గాలకు చేరువచేసి ఆత్మగౌరవ పోరాటానికి విద్య ఆయుధమని విషయాన్ని తెలియపరిచిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని ప్రముఖ రాజకీయ నాయకులు కార్పొరేటర్లు అన్నారు. మంగళ వారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లో పరిధిలో ఆయన జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, బీఆర్ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి, బీఎస్పీ ఖైరతాబాద్ ఇన్‌చార్జి రమేష్, కాంగ్రెస్



జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్, ఖైరతాబాద్ మధుకర్ యాదవ్, మహేందర్ బాబు, సోమాజిగూడ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో ..

టీడీపీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఆరిఫ్, జూబ్లీహిల్స్ ఇన్‌చార్జి నర్సింలు, వెంకటేశ్వర కాలనీ ఇన్‌చార్జి బాలాజీ పాల్గొన్నారు.

అంబర్‌పేట : అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్,



సీనియర్ నాయకులు లింగారావు, లవంగు ఆంజనేయులు, రచకట్ల దేవేందర్, శ్రీనివాస్ గుప్తా, మహేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, మాజీ కార్పొరేటర్ పద్మావతి దుర్గా ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు తూర్పు రామచందర్, దడిగే జగన్, సోను, రాజు గుప్త పాల్గొన్నారు.



కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని కేవీపీఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, రాష్ట్ర నాయకులు మహేందర్, సుబ్బారావు, రాములు, మోహన్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ ఓబీసీ సెల్ రంగ ప్రదీప్ గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ సాయి కిరణ్, శశి గౌడ్, శ్రీధర్ రెడ్డి, సాయిరాం, సునీల్‌గౌడ్, రోహన్‌గౌడ్, ఎడెల్లి విజయ్ పాల్గొన్నారు.

అలీ కేఫ్ చౌరస్తాలో..



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అంబర్‌పేట అలీ కేఫ్ చౌరస్తాలో గల జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వకులాభవరణం కృష్ణమోహన్, సీనియర్ నాయకులు పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, పోలినేని రామ్మోహన్ రావు, జమీల్ పాల్గొన్నారు.

గోల్నాక కార్పొరేటర్ ఆధ్వర్యంలో..

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని



నివాళులర్పించిన గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్



గౌడ్, బీఆర్ఎస్ మాజీ ఇంచార్జి చిట్టేడి నరసింహారెడ్డి, నర్సింగ్ యాదవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని నివాళులర్పించిన తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్స్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎంబీ కృష్ణ యాదవ్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు రూబీ స్టీవెన్ సన్, ఉప్పు సత్యనారాయణ, శశిధర్, రవీందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ధూల్‌పేట్ : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా లాల్ దర్వాజాలోని చార్మినార్ ప్రభుత్వ బీసీ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ అధికార



ప్రతినిధి ఎస్.పి.క్రాంతి కుమార్ పాల్గొని పూలే చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు జి.నవీన్ కుమార్, బి.వెంకటేష్, మొక్షిత్, హాస్టల్ విద్యార్థులు అభిరామ్, శివకుమార్, మనోజ్, గణేష్, రాకేష్, లక్ష్మణ్, సతీష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మెహిదీపట్నం : మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని సీఐటీయూ ఆధ్వర్యంలో నిలోఫర్ హాస్పిటల్ ఆటో ట్రాలీ స్టాండ్ వద్ద నిర్వహించారు. ఈ సభకు ఆటో యూనియన్ నాయకులు శ్యామ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్ బాబు, సీఐటీయూ నాంపల్లి జోన్ కన్వీనర్ సి.మల్లేష్, ఆవాజ్ నగర్ నాయకులు ఎండి అలీ, ఆటో యూనియన్ నాయకులు సురేష్ పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ : మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా కుల అసమానత నిర్మూలనా పోరాట సమితి ఆధ్వర్యంలో



బీసీసీఈలో పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, ప్రొఫెసర్ కె.శ్రీనివాసులు, రిటైర్డ్ ప్రొఫెసర్, ఉస్మానియా యూనివర్సిటీ, ప్రొఫెసర్ కె.వైరత్నం, ఇంద్రవెల్లి రమేష్, గన్నారపు సరోజన, గురుమిళ్ళ రాజు, జె.చక్రవర్తి, హెచ్.వెంకటయ్య మోహనకృష్ణ, తంపుల మొగిలి, ఎస్.లక్ష్మయ్య రమేష్, అశోక్, రామచంద్రయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రినాక చౌరస్తా వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సుశీల్ కుమార్, అల్లం భాస్కర్, రాజు యాదవ్, సత్యనారాయణ, చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు సి.విజయ్ కుమార్, డబ్బు శివ, జి.కిరన్, నర్సింహ, అమర్‌నాథ్, సాయికిరణ్ షిండే, సాయికుమార్, శ్రావన్ పాల్గొన్నారు.

ప్రపంచంతో పోటీ పడేలా ఉన్నత విద్యావకాశాలు

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-ఓయూ



ప్రతి తెలంగాణ బిడ్డ ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యావకాశాలను కల్పిస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఇందుకు సీఎం కేసీఆర్ విద్యారంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించామని గుర్తు చేశారు. విభిన్న రంగాల్లో ఆణిముత్యాలను అందించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్ వసతిగృహ సముదాయానికి హోంశాఖ మంత్రి మహమూద్ అలీతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. రూ.39.50 కోట్లతో 500 మంది విద్యార్థులకు సరిపోయేలా హాస్టల్ భవన నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ విద్యారంగానికి ఏటికేడు బడ్జెట్‌లో నిధులు పెంచుతున్నారని హోంశాఖ మాత్యులు మహమూద్ అలీ అన్నారు. కేవలం ఆరు నెలల వ్యవధిలోనే మౌళిక వసతుల కల్పన కోసం రూ.113 కోట్లతో ఓయూలో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. విద్యారంగంలో మౌళిక వసతుల కల్పన కోసం విద్యాశాఖ మంత్రి కష్టపడి పని చేస్తున్నారని ప్రశంసించారు. ఓయూలో ఏడాది వ్యవధిలో ఎప్పుడూ లేని విధంగా పెద్దఎత్తున మౌళిక వసతుల కల్పన జరుగుతోందని ఓయూ వీసీ ప్రొ.రవీందర్ వెల్లడించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో సముచిత నిధులు సమకూరుస్తోందన్నారు. గిరిజన సంక్షేమశాఖ నుంచి మరో రెండు విద్యార్థుల వసతి గృహాల నిర్మాణం కోసం రూ.40 కోట్లు మంజూరు అయ్యాయనీ, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వివరించారు. అనంతరం ఓయూ ఎస్సీ, ఎస్టీ సెల్, బీసీ సెల్, మైనారిటీ సెల్ నిర్వహిస్తున్న మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, రావుల శ్రీధర్‌రెడ్డి, తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ.లింబాద్రి, రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేశ్, ప్రొ.జి.మల్లేశం, ప్రొ.మంగు, ప్రొఫెసర్ నవీన్, డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు ఆయా విభాగాల డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే కాలేరు



నవతెలంగాణ-అంబర్‌పేట

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని ఓవైసీ నగర్ మసీద్ ఈ లతీఫా వద్ద రంజాన్ తోఫాలను అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాదీ కులమతాలకు అతీతంగా అన్ని పండుగలకు కానుకలను ఇస్తుందన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో కానుకలను అందిస్తున్నామని తెలిపారు. పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మసీదు కమిటీ పెద్దలు ఖలీల్, బాబా బాయ్, జమీల్, మొయిన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, అతిక్, సలీం, రఫిక్, జమీల్, మహేష్ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, హైమద్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తాం

నవతెలంగాణ-ముషీరాబాద్



పేదలకు నాణ్యమైన విద్య, వైద్యంతో పాటు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ పని చేస్తోందని పైడి రాకేష్ రెడ్డి తెలిపారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు సమీపంలో జీజీ హాస్పిటల్ ట్రస్ట్ సహకారంతో పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఒక్క రూపాయికే ఓపీ సేవలు అందించడంతో పాటు డయాగ్నస్టిక్స్‌పై 50 శాతం, మందుల కొనుగోలుపై 20 నుంచి 50 శాతం వరకూ రాయితీ ఇవ్వనున్నట్టు చెప్పారు. పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ హాస్పిటల్‌లో ఆర్థోపెడిక్, గైనకాలజీ, చిల్డ్రన్ స్పెషలిస్ట్, జనరల్ సర్జన్‌తోపాటు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. రానున్న రోజుల్లో తిరుపతి, వైజాగ్ ప్రాంతాల్లో కూడా రూ.1కే ఓపీ సేవలను ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ రవిచారి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ముఠా జైసింహ, బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్, బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజన్లు పాల్గొని అభినందనలు తెలియజేశారు. రాకేష్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ పైడి సుచరిత రెడ్డి, జీజీ చారిటీ హాస్పిటల్ చైర్మన్ గంగాధర్‌గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

అందరం ఏకమై ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుందాం



నవతెలంగాణ-అంబర్‌పేట

అందరం ఏకమై ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుందాం అని బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకరవ్గ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం 6 నెంబర్ ఎక్స్ రోడ్డులోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు పులి జగన్, పద్మావతి దుర్గ ప్రసాద్ రెడ్డి, గరిగంటి రమేష్, ఎక్కాల కన్నా, తోలుప నూరి కృష్ణ గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఏమైనా విభేదాలు వస్తే అందరం కలిసికట్టుగా సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ బహిరంగంగా విమర్శలు చేసుకోకూడదన్నారు. రాబోయే రోజుల్లో అంబర్‌పేట నియోజకవర్గంలో జెండా ఎగరేయాలన్నారు. బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాలకి సీనియర్లను పట్టించుకోవడం లేదన్నారు. పార్టీలో అందరు నాయకులు, కార్యకర్తలను కలుపు కుని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలన్నారు. త్వరలోనే మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి పార్టీ అబి. వృద్ధి, భవిష్యత్తులో తీసుకుపోయే నిర్ణయాల గురించి చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకు లు నాగేష్‌గౌడ్, చందర్ చారి, జనార్ధన్, రాహుల్ పాల్గొన్నారు.

గుట్టుగా గంజాయి స్మగ్లింగ్

- ఏడుగురు నిందితుల అరెస్టు
- రూ.30లక్షల విలువగల 80కిలోల గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో



నగరంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముఠా గుట్టును హైదరాబాద్ నార్కొటెక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (హెచ్-ఎన్‌ఈడబ్ల్యూ) వింగ్ రట్టు చేసింది. ఏడుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి రూ.30లక్షల విలువగల 80 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పురాణాపూల్‌లోని డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ జీ.చక్రవర్తి వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పీ.పాండన్న, కే.సీతారామ్, కే.సుబ్బన్న, పీ.క్రిష్ణ మూర్తిల నుంచి వరంగల్‌కు చెందిన తేజావత్ కోటేష్ తక్కువ ధరలకు గంజాయిని కొనుగోలు చేస్తున్నాడు. 2018లో బస్సులల్లో గంజాయిని స్మగ్లింగ్ చేసేవాడు. 2022లో లారీని కొనుగోలు చేసిన నిందితుడు గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని తీసుకొచ్చి హైదరాబాద్‌లోని ధూల్‌పేట్‌తోపాటు తదితర ప్రాంతాల్లో కావాల్సినవారికి, తెలిసిన వారికి గంజాయిని విక్రయించడం మొదలు పెట్టాడు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. అతనిచ్చిన సమాచారంతో వినియోగదరాలు, సరఫరా దారులను సైతం అరెస్టు చేసినట్టు డీసీపీ తెలిపారు. చాకచక్యంగా కేసును ఛేదించిన వారికి రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు పీ.రాజేష్, ఏ.సుధాకర్, ఎస్ఐ డానియేల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా కార్యాయంలో జ్యోతిరావు పూలే జయంతి

నవతెలంగాణ-సిటీబ్యూరో



టీడీపీ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సికింద్రాబాద్ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా జ్యోతిరావు పూలె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. పూలే మహనీయుడని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన ప్రథమ సంఘసంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శులు పి.బాల్‌రాజ్ గౌడ్, ఇన్ చార్జ్ బిల్డర్ ప్రవీణ్, కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, జి.యాదగిరిరావు, కట్టరా ములు, ఆర్.భాస్కర్, ఓ.వెంకటేష్, కె.చిరంజీవి, రాహుల్ యాదవ్, సుధాకర్, రవిగౌడ్, సత్యనారాయణ, మజ్జి యాదగిరి, జోగింధర్ సింగ్, చంద్రమోహన్ గౌడ్, బానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టడం అందరి బాధ్యత

- ఎస్ వరల్డ్ సేవ్ ఎర్త్ కార్యకర్త సందీప్ చౌదరి

నవతెలంగాణ-సిటీబ్యూరో



వాతావరణ మార్పు ద్వారా మానవ జాతికి ముప్పు సంభవిస్తుందని సేవ్ ఎర్త్ కార్యకర్త, ఎస్ వరల్డ్ క్లైమేట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సీఈవో సందీప్ చౌదరి అన్నారు. జూబ్లీహిల్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అనే ప్రచారాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమన్నారు. శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం గ్లోబల్ వార్మింగ్ అనేది భయకరమైన సమస్య అనీ, ఈ సమస్యను పరిష్కరించకపోతే 2040 నాటికి భూమి అంతరించిపోతుందన్నారు. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పుల వల్ల మానవ జాతి ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం అనేక సమావేశాలు నిర్వహించినా, వాగ్దానాలు చేసినా ఇంతవరకు ఎలాంటి ఖచ్చితమైన ఫలితాలు రాకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రధానంగా కార్బన్ వాడకాన్ని తగ్గించడంలోనైనా కృషి చేయాలన్నారు. ఇందుకోసం భూమిపై నివసించే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పర్యావరణ మార్పులను నియంత్రించడంలో కృషి చేయాలన్నారు. తమ అంకుర సంస్థ అయిన ఎస్ వరల్డ్ ఇదే విషయంపై పని చేస్తుందన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే మొట్టమొదటి గృహ, వాణిజ్య నిర్మాణాలకు సంబంధించి కార్బను నివారించే గాజుతో కూడిన ఉత్పత్తులను సేవ్ ఎర్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్‌గా సాయికిరణ్

నవతెలంగాణ-అంబర్‌పేట



కాంగ్రెస్ ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్‌గా అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన ఎడెల్లి కిరణ్‌కి ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ ప్రీతం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన పార్టీ పెద్దలు ప్రీతం, ఓబీసీ సెల్ చైర్మన్ మూర్తి శ్రీకాంత్ గౌడ్, కో-ఆర్డినేటర్ రంగ ప్రదీప్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు అవసరం

నవతెలంగాణ-బంజారాహిల్స్



గర్భిణులు వారి ఆహారపు అలవాట్లు జీవనశైలి విధానాన్ని మార్చుకోవాలనీ, వారి శ్రేయస్సు కోరి లోపాముద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉచితంగా ప్రసవాలు నిర్వహించనున్నట్టు ట్రస్ట్ చైర్ పర్సన్ మాధవి లత తెలిపారు. సోమవారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. పేదరికం కారణంగా ఏ ఒక్క మహిళ ప్రసవం కోసం యాతన పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి విరించి హాస్పిటల్ వైద్యులు సహాయ సహకారాలు తీసుకోవడంతో పాటు స్వచ్ఛంద సంస్థ తోడ్పాటును తీసుకుంటామని చెప్పారు. నగరంలోని పాతబస్తీతో పాటు పేదలు అధికంగా నివసించే ప్రాంతాల్లో పర్యటించి అవసరమైన వారిని గుర్తించి వారికి మొదటి కాన్పు పూర్తి ఉచితంగా చేస్తామని చెప్పారు. ఈ ఏడాది 1008 మందికి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు చెప్పారు.

నాణ్యతా లోపం ఉండరాదు : కార్పొరేటర్

నవతెలంగాణ-బంజారాహిల్స్



నాణ్యతా లోపం లేకుండా పనులను అనుకున్న సమయంలో పూర్తి చేయాలని జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్‌లో నూతన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరం ఉన్న చోట సిసి రోడ్డు పనులను చేపడుతామన్నారు. రూ.25 లక్షలతో చేపడుతున్న పనులను స్థానిక బస్తీ ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ ఘని, రమేష్, శేఖర్, మహేష్, రహీం, హనీఫ్, జీహెచ్ఎంసీ అధికారులు ఏఈ వెంకటేష్, వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు, మేనేజర్ పవన్,స్ట్రీట్ లైట్స్ డిపార్ట్మెంట్ అధికారులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ అదరహో..

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఇంటర్స్) పరీక్షల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్, చింతల్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యద్భుత ప్రతిభ కనబరిచి అదరహో అనిపించారని పాఠశాల ఏజీఎం శివరామకృష్ణ అన్నారు. ఈ పోటీ పరీక్షల్లో సత్తా చాటిన 251 మంది విద్యార్థులకు పాఠశాల క్యాంపస్ హాల్‌లో ఆర్ఐ పద్మజ, ప్రిన్సిపాల్ బోయపాటి భార్గవితో కలిసి బహుమతులను ప్రధానం చేసి విద్యార్థులను అభినందించారు. ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ పాఠశాల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కో-ఆర్డినేటర్ మురళీకృష్ణ, డీన్ ప్రసాద్, సి.బ్యాచ్ ఇన్‌చార్జి రమేష్, పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

నవతెలంగాణ-సిటీబ్యూరో



మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తరతరాలుగా దోపిడికి, నిర్లక్ష్యానికి, అణిచివేతకు గురైన ప్రజలకు దిక్సూచిగా మహాత్మా జ్యోతిబా పూలే తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో సూర్యలత, డిప్యూటీ కలెక్టర్ సంతోషి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

భావి తరాలకు నిత్య స్ఫూర్తి పూలే

- జీహెచ్ఎంసీ కమిషనర్ డీ.ఎస్.లోకేష్ కుమార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహాత్మ జ్యోతిరావు గోవిందరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందటానికి ఒక సొసైటీని ఏర్పాటు చేసిన



మహనీయుడన్నారు. విద్యా అవశ్యకతను ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసి సమర్థించిన మొదటి సంస్కర్తగా పేరుగాంచారని తెలిపారు. సమానత్వం కోసం ఎనలేని కృషి చేశారని నేటి తరం ఆ మహనీయుని ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే వారు చేసిన కృషికి సార్థకత ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు ఆయా విభాగాల హెచ్.ఓ.డీలు, సీసీపీ దేవేందర్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ బి.కృష్ణ, జయరాజ్ కేనడి, సరోజ, అకౌంట్ ఎగ్జామినేర్ వెంకటేశ్వర్ రెడ్డి, సెక్రెటరీ లక్ష్మి, సీపీఆర్ఓ మహమ్మద్ ముర్తుజ, ఎ.ఎం.సీ.కే. వెంకటరమణ, జీవన్ కుమార్, పీఆర్ఓ పద్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ కేంద్రానికి మరమ్మత్తులు

నవతెలంగాణ-మేడ్చల్



మేడ్చల్ మండల పరిధిలోని నూతన్ కల్ గ్రామంలో సర్పంచ్ చిన్నోళ్ల కవిత జీవన్ ఆధ్వర్యంలో సైగల్ ఫౌండేషన్ వారి సహకారంతో అంగన్వాడీ కేంద్రానికి మరమ్మత్తులు చేసి చిన్నపిల్లలు ఆడుకోవడానికి పరికరాలను అందజేసినట్లుగా సర్పంచ్ చిన్నోళ్ల కవిత జీవన్ తెలిపారు. గ్రామంలో నాలుగేండ్లుగా దాతల సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు మహిళలకు, రుతు ఆరోగ్య పరిశుభ్రత గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైగల్ ఫౌండేషన్ ప్రతినిధులు షఫీ, స్వాతి, బాలరాజు, అంగన్వాడీ సిడిపివో ఉదయశ్రీ, సూపర్వైజర్ హైమావతి, పిఎసిఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యురాలు రుక్సానా యూనిస్ పాషా, ఉప సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు యూనిస్ పాషా, పద్మారావు, మమతా మహేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్, అంగన్వాడీ టీచర్లు పోచమని, ఉదయశ్రీ, ఆశ వర్కర్ బాలమణి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబాపూలే జయంతి



నవతెలంగాణ-గద్దిరిగుట్ట

బ్రాహ్మణ, క్షత్రియులకే కాకుండా సబ్బండ వర్ణాల ప్రజలకు విద్యనందించిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని సీపీఐ మండల కార్యదర్శి ఈ.ఉమా మహేష్ అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే జయంతి పురస్కరించుకుని మంగళవారం జగద్గిరి గుట్ట సీపీఐ కార్యాలయ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర నాయకులు



ఏసురత్నం, మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య, ఏఐటీయూసీ అధ్యక్షుడు ఉజ్జిని హరినాథ్ రావు, సీపీఐ నాయకులు సహదేవ్ రెడ్డి, చర్లపల్లి రాములు, ముసలయ్య, వెంకటేష్, మల్లేష్, చంద్రయ్య, ఇమామ్, యాదగిరి, సామెల్ పాల్గొన్నారు.

దుండిగల్ : హక్కుల పోరాట సమితి దుండిగల్ మండల అధ్యక్షుడు ఇందారపు ఎల్లయ్య ఆధ్వర్యంలో సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం గండి



మైసమ్మ చౌరస్తా వద్దపూలే చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ మురళి, దళిత హక్కుల పోరాట సంఘం సభ్యులు ఇందారపు నవీన్, సాయిలు, జావేద్, కావలి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నరసింగరావు ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తేళ్ల హరికృష్ణ అధ్యక్షతన పూలే జయంతిని కూకట్‌పల్లి, మూసాపేట్, అంజయ్యనగర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమానికి కూకట్‌పల్లి బీఆర్ఎస్ సీనియర్ యువ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు హాజరై నివాళులు అర్పించారు.

కుత్బుల్లాపూర్ : సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో షాపునగర్ రైతు బజార్ దగ్గర మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), సీపీఐ మండల



కార్యదర్శులు కీలుకాని లక్ష్మణ్, ఉమామహేష్, నాయకులు కామ్రేడ్ సత్యం, బీరప్ప, దేవదానం, స్వాతి, అశోక్ రెడ్డి, సుంకిరెడ్డి, రాము, తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : షాపూర్‌నగర్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, సహాయ కార్యదర్శి రాము, సీపీఐ నాయకులు అశోక్ రెడ్డి, నరసింహారెడ్డి, కనకయ్య, సీపీఐ(ఎం) నాయకులు సత్యం, బీరప్ప, దేవదానం పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, దళిత సంఘాల



ఐక్యవేదిక కమిటీ ఆధ్వర్యంలో సూరారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ భవనంలో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బూదాల విజయభాస్కరరావు, కాటం దేవయ్య, హనుమకొండ ప్రేమ్ కుమార్, సిలు వేరు శ్రీనివాస్, భూరు రవి రాస మల్ల యాదగిరి, మట్టా నర్సింలు, దొంతుల బిక్షపతి, సాంబ ఆర్టిఐ రంగారావు, ప్రసాద్ శ్రీనివాస్, మహిళా నాయకురాలు రాణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి : మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, ఓబీసీ అధ్యక్షుడు దిలీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్షణపల్లి సూర్యారావు, బీజేపీ సీనియర్ నాయకుడు నాయినేని సూర్యప్రకాష్ రావు, నాయినేని పద్మారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, యంజాల పద్మయ, చౌదరి ధర్మారావు, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, డివిజన్ నాయకులు



ఈరంటి సాయికుమార్, చెరుకూరి మహేష్, జంగంపల్లి సాయి, కట్ట శంకర్ రెడ్డి, కృష్ణప్రియ, రాఘవేందర్, రమణారెడ్డి, శ్రీధర్, అఖిల్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి : మహాత్మ జ్యోతి రావు ఫులే జయం సందర్భంగా తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నరసింగరావు ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తేళ్ల హరిక్రిష్ణ అధ్యక్షతన కూకట్ పల్లి, మూసాపేట్, అంజయ్య నగర్ చౌరస్తాలో నిర్వహించిన మహాత్మ జ్యోతి రావు ఫూలే జయంతి వేడుకలకు పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, క్రిష్టా రాజ్ పుత్, నర్సింహా యాదవ్, సురేష్, శేఖర్ గౌడ్, పాండు పాల్గొన్నారు.





జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో " ప్రగతి యాత్ర " లో భాగంగా 41వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా జయరాం నగర్, రుక్మిణి ఎస్టేట్, మహా నగర్ కాలనీల్లో పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. మిగిలి ఉన్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, పార్క్ అభివృద్ధి, పారిశుధ్య నివారణ వంటి పనుల గురించి తెలుసుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా వేగంగా వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. గతంలో అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ ,మంచినీటి వసతులు కల్పించినందుకు ప్రజలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, బస్తీ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



శాశ్వత వాటర్ ప్యూరిఫైర్ ప్రారంభం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని జయరాం నగర్ హెచ్‌పీ పెట్రోల్ పంపులో ఉచితంగా ప్రజల దాహార్తిని తీర్చడానికి నూతనంగా ఏర్పాటు చేసిన శాశ్వత వాటర్ ప్యూరిఫైర్‌ను మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమానికి ముందుకు వచ్చిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మ్యూజిగల్ మ్యూజిక్ అకాడమీ సమ్మర్ క్యాంప్ ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్

మ్యూజిగల్ మ్యూజిక్ అకాడమీ తమ సమ్మర్ క్యాంప్ ప్రోగ్రామ్ ప్రారంభించినట్లు వెల్లడించింది. సంగీతంలో వినూత్న అభ్యాస అనుభవాలను విద్యార్థులు పొందే రీతిలో ఈ తరగతులకు రూపకల్పన చేశారు. ఆరు వారాల పాటు జరిగే ఈ సంగీత శిక్షణ కార్యక్రమం ఏప్రిల్ మధ్య నుంచి జూన్ మొదటి వారం వరకూ జరుగుతుంది. సంగీతం నేర్చుకోవాలనే ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరూ ఈ వేసవి శిబిరంలో పాల్గొనవచ్చు.

ఈసమ్మర్ క్యాంప్ ప్రధానంగా నాలుగు అంశాలు.. పియానో, గిటార్, డ్రమ్స్, వోకల్స్ జరుగుతాయి. ప్రతి సజెక్ట్ నూ అనుభవజ్ఞులైన నిపుణులు బోధిస్తారు. ఈసందర్భంగా మ్యూజిగల్ మ్యూజిక్ అకాడమీ ఫౌండర్ లక్ష్మీ నారాయణ యేలూరి మాట్లాడుతూ... ఈ వినూత్న అభ్యాస అనుభవాలను తమ విద్యార్థులకు అందిస్తుండటం పట్ల సంతోషంగా ఉన్నామన్నారు. వారి సంగీత నైపుణ్యాన్ని వినోద, అనుసంధానిత వాతావరణంలో మెరుగు పరుచుకునే అవకాశం దీని ద్వారా అందిస్తున్నామన్నారు. తమ వేసవి శిబిరం సంగీతంలో ఓనమాలు నేర్చుకునే వారితో పాటుగా కాస్త నైపుణ్యం ఉన్న వారికి సైతం అందుబాటులో ఉంటుందని అన్నారు.

భారతీయును ప్రోత్సహించేందుకు సెన్సొడైన్ బీ సెన్సిటివ్ టూ ఓరల్ హెల్త్

నవతెలంగాణ-హైదరాబాద్

హలియాన్ వారి నుండి ఒక అగ్రగామి నోటి సంరక్షణ బ్రాండు అయిన సెన్సోడైన్, ప్రపంచ నోటి ఆరోగ్య దినాచరణను జరుపుకోవడానికి ఒక ప్రచారోద్యమాన్ని ప్రారంభించింది. వినియోగదారులు తమంత తాముగా నోటి సంరక్షణ గురించి తెలుసుకునేలా వారికి అవగాహన కల్పించడానికి, ఒక ప్రాథమిక దంత నిపుణుడి సంప్రదింపుకు వారికి వీలు కలిగించడానికి ఈ ప్రచారోద్యమం బిసెన్సిటివ్ టూరల్ హెల్త్ ప్రారంభించబడింది. ఈసందర్భంగా ఇండియా ఉపఖండపు హలియాన్ (మునుపటి గ్లాక్సోస్మిత్ క్లైన్ కన్స్యూమర్ హెల్త్ కేర్), ఓరల్ కేర్ హెడ్ ఆఫ్ మార్కెటింగ్ కుమారి అనురితా చోప్రా మాట్లాడుతూ... ఇప్పటికి ఒక దశాబ్ద కాలానికి మించి సెన్సోడైన్, వినియోగదారుల వ్యాప్తంగా స్థితి అవగాహనను ముందుకు నడిపే తన విధానంతో సుపరిచితమై ఇండియాలో ఒక విశ్వసనీయమైన బ్రాండుగా ఉంటోందన్నారు. ఈ ప్రపంచ నోటి ఆరోగ్య దినాచరణ రోజున, మెరుగైన నోటి ఆరోగ్యం, అవసరం పట్ల ప్రజలను చైతన్యవంతం చేయడం, తద్వారా వారి జీవన నాణ్యతను మెరుగు పరచడమనేది తమ ధ్యేయమన్నారు. ఈ ప్రచారోద్యమం ద్వారా, ప్రజలు తమ నోటి ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల బాధ్యతాయుతమైన శ్రద్ధ తీసుకునేలా తాము వారిని ప్రోత్సహించగలిగామన్నారు. హలియాన్, ఓరల్ హెల్త్ కేర్ - కేటగరీ హెడ్ భావనా సిక్కా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మంచి నోటి ఆరోగ్య సంరక్షణ, ప్రాప్యతా హక్కును కలిగి ఉంటారన్నారు. అందువల్ల బి సెన్సిటివ్ టూరల్ హెల్త్ ప్రచారోద్యమంతో, భారతీయులు తమ నోటి ఆరోగ్యం పట్ల మెరుగైన శ్రద్ధ తీసుకొనేలా, దంతవైద్యుల సంప్రదింపులకు వారికి ప్రాప్యత కలిగించేలా సరైన పరిజ్ఞానము, పరిష్కారాలతో వారిని సాధికారపరచడంలో తాము విజయవంతమయ్యామన్నారు.

నెల్లూరు నగరంలో ఓలా ఎలక్ట్రిక్ సేవలు

నవతెలంగాణ-హైదరాబాద్

భారత దేశంలో అతి పెద్ద ఈవీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ దేశ వ్యాప్తంగా ఒకే రోజున 50 ఎక్స్పీరియన్స్ సెంటర్లను ప్రారంభిం చింది. అందులో భాగంగా నెల్లూరులోని మాగుంట లేఅవుట్ మినీబైపాస్ రోడ్డులో ఉన్న జీఎస్టీభవన్లో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓలా మార్కెటింగ్ ఆఫీసర్ అన్షుల్ ఖండేల్వాల్ మాట్లాడుతూ కొనుగోలు ప్రయాణాన్ని మరింత లీనమయ్యే, యాక్సిక్ చేయగల అనుభవంగా మార్చేందుకు అన్ని ప్రధాన నగరాల్లో తమ ఆఫ్‌లైన్ ఉనికిని దూకుడుగా విస్తరిస్తున్నామన్నారు. అందులో భాగంగా నెల్లూరులో డీ2సీని విస్తరించనున్నట్లు తెలిపారు. దేశంలోని మారు మూల ప్రాంతాల్లో ఉన్న లక్షలాది భారతీయులు తమ ఉత్పత్తులు, సేవలను సత్వరమే పొందేలా వీలు కల్పిస్తామన్నారు. ప్రస్తుత సెంటర్ల ఏర్పాటుతో దాదాపు 90 శాతం మంది ఓలా ఎలక్ట్రిక్ వినియోగదారులు ఎక్స్పీరియన్స్ సెంటర్లకు 20 కిలో మీటర్ల పరిధిలోకి వచ్చాయన్నారు. ఇవి ఎస్ 1, ఎస్1 ప్రో మోడల్స్ టెస్టు రైడ్ చేసే అవకా శాన్ని కల్పిస్తాయన్నారు. భారతదేశంలో 2025 నాటికి మొత్తం టూ వీలర్స్‌ను ఎలక్ట్రిక్‌గా మార్చాలనే దృక్పథంతో ఓలా ఎలక్ట్రిక్ ధృడమైన ప్రణాళికను చురుగ్గా అమలు చేస్తుందన్నారు.



స్టేడియాలకు కొత్త రూపు!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మీడియా హక్కుల వేలంతో బీసీసీఐ దక్కించుకున్న సొమ్ము రూ.48390 కోట్లు. టీమ్ ఇండియా స్వదేశంలో ఆడే ప్రతి మ్యాచ్‌కు మీడియా హక్కుల రూపంలో రూ.100 కోట్లకు పైగానే భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆర్జిస్తోంది. గత పదేండ్లలో బీసీసీఐ ఆదాయం జెట్ స్పీడ్‌తో పెరిగింది. అయినా, క్రికెట్‌కు చూసేందుకు స్టేడియాలకు వచ్చే ప్రేక్షకులకు కల్పించే సదుపాయాలు మాత్రం అత్యంత దారుణంగా ఉన్నాయి. 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ ముంగిట స్టేడియాల్లో మౌళిక సౌకర్యాల కల్పనపై బీసీసీఐ దృష్టి సారించనుంది!.

నవతెలంగాణ-న్యూఢిల్లీ

- సౌకర్యాల కల్పనకు రూ.500 కోట్లు
- ఉప్పల్ సహా ఐదు స్టేడియాల ఆధునీకరణ
- మాస్టర్‌ప్లాన్ రూపొందించిన బీసీసీఐ

ఈ ఏడాది ఆరంభంలో న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు వచ్చింది. హైదరాబాద్‌లో భారత్, న్యూజిలాండ్ వైట్‌బాల్ పోరు. ఆ మ్యాచ్‌కు బీసీసీఐ ఓ ప్రత్యేక బృందాన్ని ఉప్పల్ స్టేడియానికి పంపించింది. స్టేడియానికి వచ్చిన ప్రేక్షకులతో సర్వే నిర్వహించిన ఆ బృందం.. ఉప్పల్ మైదానంలో సదుపాయాలు ఎలా ఉన్నాయి? సాధారణ స్టాండ్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచుతున్నారా? సీటింగ్ సౌకర్యం ఎలా ఉంది? అంటూ ప్రశ్నలు సంధించింది. ప్రేక్షకుల అభిప్రాయాలను సేకరించటంతో పాటు స్టేడియంలో నలువైపులా తిరిగిన ఆ బృందం ఫోటోలను తీసుకుంది. ఇదే తరహాలో న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలోనూ కనిపించింది. భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్ సందర్భంగా కోట్ల మైదానంలో ఏకంగా అభిమానులు టాయిలెట్ల నిర్వహణపై బోర్డుకు సోషల్ మీడియా వేదికగా ఫిర్యాదు చేశారు. క్రికెట్ మ్యాచుల నిర్వహణ, మీడియా హక్కులు, విలువైన స్పాన్సర్‌షిప్‌లతో రూ. వేల కోట్లు ఆర్జిస్తున్న భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ).. దేశవ్యాప్తంగా పలు స్టేడియాల్లో సౌకర్యాల కల్పనకు నడుం బిగించనుంది. 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌ను దృష్టిలో ఉంచుకుని, మెగా ఈవెంట్‌లో అభిమానులకు మెరుగైన సౌకర్యాలు, సదుపాయాలు కల్పించేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం బీసీసీఐ ఇప్పటికే మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేసింది.

ఉప్పల్‌కు రూ.117.17 కోట్లు : దేశవ్యాప్తంగా ఐదు స్టేడియాలను ఆధునీకరించేందుకు బీసీసీఐ ప్రణాళికలు తయారు చేసింది. అందులో హైదరాబాద్ సహా న్యూఢిల్లీ, కోల్‌కత, మొహాలి, ముంబయి స్టేడియాలు ఉన్నాయి. ఈ ఐదు స్టేడియాల్లో మౌళిక వసతుల కల్పనకు బీసీసీఐ ఏకంగా రూ.500 కోట్లు వెచ్చించనుంది. ఢిల్లీ కోట్ల మైదానం డిజైన్ పరంగా సమస్యలు ఎదుర్కొంటుంది. ఈ స్టేడియాన్ని పూర్తిగా మార్చివేసేందుకు భారీగా నిధులు అవసరం. ప్రస్తుతానికి ఆ స్టేడియంలో అవసరమైన మార్పుల కోసం రూ.100 కోట్లు కేటాయించనున్నారు. ఇక హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ పనులకు రూ.117.17 కోట్లు ఖర్చు చేయనున్నారు. కోల్‌కతలోని ఈడెన్‌గార్డెన్స్ స్టేడియం కోసం రూ.127.47 కోట్లు, మొహాలిలోని పిసిఎ స్టేడియానికి రూ.79.46 కోట్లు, ముంబయిలోని వాంఖడె మైదానానికి రూ.78.82 కోట్లతో ఆధునీకరణ పనులు చేయనున్నారు. రూ.500 కోట్ల నిధులతో చేసే సౌకర్యాల కల్పన పనులను స్వయంగా బీసీసీఐ పర్యవేక్షించే అవకాశం ఉంది. రాష్ట్ర సంఘాల నుంచి కాంట్రాక్టులు ఇవ్వకుండా నేరుగా ఒప్పందాలు చేసుకునేందుకు బోర్డు ఆలోచిస్తోంది. ఇందులో కొన్ని స్టేడియాల్లో పైకప్పు పనులు సైతం పెండింగ్‌లో ఉన్నాయి. తాజాగా రూపొందించిన అంచనాల్లో పైకప్పు నిర్మాణ వ్యయం పరిగణనలోకి తీసుకోలేదు. ఒకవేళ పైకప్పు పనులనూ కలుపుకుంటే.. స్టేడియాల ఆధునీకరణకు మరిన్ని నిధులు అవసరం అవుతాయి.



12 వేదికల్లో ప్రపంచకప్! : 2023 ఐసీసీ వరల్డ్‌కప్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనున్న సంగతి తెలిసిందే. చివరగా 2011 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌కు ఆతిథ్యం ఇచ్చిన భారత్.. మళ్లీ ఇప్పుడే మెగా ఈవెంట్‌కు సిద్ధమవుతోంది. ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో జరుగనున్న ప్రతిష్టాత్మక టోర్నీలో 48 మ్యాచులకు ఆతిథ్యం ఇచ్చేందుకు బీసీసీఐ 12 స్టేడియాలను ఎంపిక చేసింది. వన్డే వరల్డ్‌కప్ 46 రోజుల పాటు సాగనుంది. బెంగళూర్, చెన్నై, ఢిల్లీ, ధర్మశాల, గువహటి, హైదరాబాద్, కోల్‌కత, లక్నో, ఇండోర్, రాజ్‌కోట్, ముంబయి, అహ్మదాబాద్ ఆ జాబితాలో ఉన్నాయి. ప్రపంచకప్ ఫైనల్‌కు అహ్మదాబాద్‌లోని అతిపెద్ద స్టేడియం వేదికగా నిలువనుంది!. ఎంపిక చేసిన ప్రతి స్టేడియంలో 3-4 ప్రపంచకప్ మ్యాచులు జరిగే అవకాశం ఉంది. ప్రపంచకప్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు వచ్చిన అభిమానుల అనుభూతిని మరింత మెరుగు పర్చేందుకు బీసీసీఐ స్టేడియాలకు సరికొత్త రూపు తీసుకురానుంది.



ముంబయి మురిసింది


- ఉత్కంఠ మ్యాచ్‌లో ఢిల్లీ ఓటమి

న్యూఢిల్లీ: ఉత్కంఠ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ మురిసింది. ఛేదనలో బ్యాటర్లు రాణించటంతో హ్యాట్రిక్ పరాజయం నుంచి బయటపడింది. ఆరు వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై మెరుపు విజయం సాధించింది. కెప్టెన్ రోహిత్ శర్మ (65, 45 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో చెలరేగాడు. ఓపెనర్ ఇషాన్ కిషన్ (31, 26 బంతుల్లో 6 ఫోర్లు)తో కలిసి తొలి వికెట్‌కు 71 పరుగులు జోడించిన రోహిత్.. తెలుగు తేజం తిలక్ వర్మ (41, 29 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు)తో కలిసి ముంబయిని గెలుపు దిశగా నడిపించాడు. సూర్యకుమార్ యాదవ్ (0), తిలక్, రోహిత్‌లు వరుసగా వికెట్లు చేజార్చుకోగా.. మ్యాచ్ ఉత్కంఠకు దారితీసింది. చివరి ఓవర్లో 5 పరుగులు అవసరం కాగా.. క్యాపిటల్స్ పేసర్ ఎన్రిచ్ నోకియా తొలి ఐదు బంతులకు 3 పరుగులే ఇచ్చాడు. చివరి బంతికి రెండు పరుగులు సాధించిన టిమ్ డెవిడ్ (13 నాటౌట్, 11 బంతుల్లో 1 సిక్స్), కామెరూన్ గ్రీన్ (17 నాటౌట్, 8 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) సీజన్లో ముంబయి ఇండియన్స్‌కు తొలి విజయం అందించారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్

అక్షర్ పటేల్ (54, 25 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు), కెప్టెన్ డెవిడ్ వార్నర్ (51, 47 బంతుల్లో 6 ఫోర్లు) అర్ధ శతకాలు బాదటంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 19.4 ఓవర్లలో 172 పరుగులకు ఆలౌటైంది. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో జేసన్ బెహన్‌డార్ఫ్ (3/23), పియూశ్ చావ్లా (3/22) మూడు వికెట్ల ప్రదర్శనతో మెరిశారు. ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇది వరుసగా నాల్గో పరాజయం.

సూపర్‌కింగ్స్‌కు ఎదురుందా?

నేడు చెన్నైతో రాజస్థాన్ ఢీ



చెన్నై: ఐపీఎల్16 ఆరంభ మ్యాచ్‌లో ఓడినా.. ఆ తర్వాత వరుసగా రెండు మ్యాచుల్లో ఎదురులేని విజయాలు చెన్నై సూపర్‌కింగ్స్ సొంతం. పంజాబ్ కింగ్స్‌తో వర్షం ప్రభావిత మ్యాచ్‌లో పరాజయం పాలైనా.. పుంజుకుని రెండు మ్యాచుల్లో తిరుగులేని విజయాలు సాధించింది రాజస్థాన్ రాయల్స్. అటు సూపర్‌కింగ్స్, ఇటు రాయల్స్ సీజన్లో నాల్గో మ్యాచ్‌కు సిద్ధమయ్యాయి. ఈ పోరుకు చెన్నై చెపాక్ స్టేడియం వేదిక కానుంది. సొంతగడ్డపై సూపర్‌కింగ్స్‌కు ఘనమైన రికార్డుంది. ఇక్కడ ఆడిన 57 మ్యాచుల్లో ధోనీసేన ఏకంగా 41 విజయాలు సాధించింది. గెలుపు శాతం 72తో చెన్నై సూపర్‌కింగ్స్ చెపాక్‌ను కోటగా చేసుకుంది. స్పిన్ అనుకూల చెపాక్‌లో రాజస్థాన్ రాయల్స్ విజయంపై కన్నేసింది. రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్ రాయల్స్ శిబిరంలో ఉండగా.. సూపర్‌కింగ్స్‌కు సొంతగడ్డ అదనపు ప్రయోజనం ఉండదని ఆ జట్టు డ్రెస్సింగ్‌రూమ్ ఆలోచన.

రవీంద్ర జడేజా, మిచెల్ శాంట్నర్‌లకు తోడు మోయిన్ అలీ సూపర్‌కింగ్స్ తరఫున మాయజాలం చేస్తున్నారు. రాయల్స్ మాత్రం అశ్విన్, చాహల్‌పైనే ఆశలు పెట్టుకుంది. రుతురాజ్ గైక్వాడ్, డెవాన్ కాన్వేలకు తోడు అజింక్య రహానె సూపర్‌కింగ్స్ బ్యాటింగ్‌ను మరింత బలోపేతం చేశాడు. టాప్ ఆర్డర్‌లో దుమ్మురేపే ఇన్నింగ్స్‌లు నమోదు కావటంతో చెన్నై అలవోక విజయాలు సాధిస్తోంది. ఆ జట్టు మిడిల్ ఆర్డర్‌కు నిజమైన సవాల్ ఎదురుకాలేదు. ఆ సవాల్ విసిరేందుకు రాయల్స్ ఎదురుచూస్తోంది.

ఇక రాయల్స్ బ్యాటింగ్ ఆర్డర్ ప్రమాదకరంగా ఉంది. యశస్వి జైస్వాల్, జోశ్ బట్లర్, సంజు శాంసన్‌లు భీకర ఫామ్‌లో ఉన్నారు. రియాన్ పరాగ్, షిమ్రోన్ హెట్‌మయర్‌లు జోరుమీదున్నారు. సూపర్‌కింగ్స్ పేసర్లు తడబాటుకు లోనవుతుండగా.. రాయల్స్ పేసర్లు అంచనాలను అందుకుంటున్నారు. సూపర్‌కింగ్స్‌తో పోల్చితే మెరుగైన పేస్ విభాగం కలిగిన రాజస్థాన్ రాయల్స్.. అశ్విన్, చాహల్ మాయతో చెపాక్ కోటను బద్దలు కొట్టేందుకు సిద్ధమవుతోంది. చెన్నై సూపర్‌కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ పోరు నేడు.

1846 మ్యాచులతో..

- 2023-24 దేశవాళీ షెడ్యూల్
- జనవరి 5 నుంచి రంజీ ట్రోఫీ



ముంబయి : భారత క్రికెట్ దేశవాళీ సీజన్ ఈ ఏడాది కాస్త ముందుగానే ఆరంభం కానుంది. మూడేండ్ల అనంతరం దేవదర్ ట్రోఫీ పున ప్రారంభం కానుండగా, దులీప్ ట్రోఫీతో దేశవాళీ క్రికెట్ షురూ అవనుంది. దులీప్ ట్రోఫీ, దేవదర్ ట్రోఫీల్లో ఆరు జోన్ల జట్లు పోటీపడతాయి. సెంట్రల్, సౌత్, నార్త్, ఈస్ట్, వెస్ట్, నార్త్‌ఈస్ట్ జోన్లు ఈ రెండు టోర్నీల్లో పోటీపడతాయి. దులీప్ ట్రోఫీ జూన్ 28 నుంచి ఆరంభం కానుండగా, ఇరానీ కప్ అక్టోబర్ 1 నుంచి జరుగనుంది. సౌరాష్ట్రతో రెస్ట్ ఆఫ్ ఇండియా ఇరానీ కప్ కోసం ఆడనుంది. ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ జనవరి 5-మార్చి 14 వరకు సాగనుంది. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ అక్టోబర్ 16-నవంబర్ 6.. విజయ్ హజారే ట్రోఫీ నవంబర్ 23-డిసెంబర్ 15 వరకు జరుగనున్నాయి. రంజీ ట్రోఫీ, విజయ్ హజారే, సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీల్లో 38 జట్లు పోటీపడనున్నాయి. రంజీ ట్రోఫీ ఎలైట్ డివిజన్‌లో నాలుగు గ్రూపుల్లో ఎనిమిదేసి జట్ల చొప్పున 32 టీమ్స్ పోటీపడనున్నాయి. ప్రతి గ్రూప్ నుంచి టాప్-2 జట్లు క్వార్టర్‌ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. ప్రతి గ్రూప్‌లో చివరి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ప్లేట్ డివిజన్‌కు పడిపోతాయి. ప్లేట్ డివిజన్‌లో ఆరు జట్లు ఆడనుండగా.. టాప్-4లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్లో, ఆ తర్వాత గ్రూప్ ఫైనల్లో ఆడతాయి. దేశవాళీ మహిళల క్రికెట్ సీజన్ అక్టోబర్ 19-నవంబర్ 9న టీ20 ట్రోఫీతో ఆరంభం కానుంది. ఇంటర్ జోనల్ ట్రోఫీ (నవంబర్ 14-డిసెంబర్ 4), వన్డే ట్రోఫీ (జనవరి 4-26) ఈ సీజన్లో షెడ్యూల్ చేశారు. 2023-24 దేశవాళీ సీజన్‌లో ఓవరాల్‌గా 1846 మ్యాచులు ఉండనున్నాయి. ఇక ఈ ఏడాది రంజీ ట్రోఫీలో హైదరాబాద్ ఎలైట్ నుంచి దిగజారి ప్లేట్ విభాగంలో ఆడనున్న సంగతి తెలిసిందే. గత సీజన్లో హైదరాబాద్ ఎలైట్ గ్రూప్-బిలో చివరి స్థానంలో నిలిచింది.

ఐపీఎల్‌లో నేడు
చెన్నై X రాజస్థాన్
వేదిక : చెన్నై, సమయం : రా: 7.30
స్టార్‌స్పోర్ట్స్, జియో సినిమాలో

నవచిత్రం

'బలగం' మొగిలయ్య ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం



బలగం సినిమాలో తన పాటతో కోట్లాదిమంది హృదయాలను కదిలించిన మొగిలయ్య ఆరోగ్యం మంగళవారం మరింతగా క్షీణించింది. ఇప్పటికే రెండు కిడ్నీలు సరిగా పనిచేయకపోవడంతో వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయించుకుంటున్న మొగిలయ్య.. అస్వస్థతకు గురవడంతో వరంగల్ నగరంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాలంటూ వైద్యులు సూచించడంతో.. విషయం తెలిసిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సంరక్ష హాస్పిటల్‌కు చేరుకొని మొగిలయ్యను పరామర్శించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని కిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొగిలయ్య ఆరోగ్య పరిస్థితి గురించి మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావుతో తాను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నానని తెలిపారు. నేడు మొగిలయ్య ఆరోగ్య స్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం కోసం కిమ్స్‌కు తరలించినట్టు తెలిపారు. కాగా ఎమ్మెల్యే నరేందర్ మొగులయ్యకు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే వెంట సంరక్ష హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పోలా నటరాజ్, తదితరులు ఉన్నారు.

క్లైమాక్స్ ఎమోషన్‌కి క్లాప్స్ కొట్టా : అల్లు అరవింద్



వెట్రిమారన్, అల్లు అరవింద్

అల్లు అరవింద్ గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తమిళ చిత్రం 'విడుతలై పార్ట్ 1' తెలుగు వెర్షన్ 'విడుదల పార్ట్ 1'గా ఈనెల 15న విడుదలకు సిద్ధంగా ఉంది. ఇందులో భాగంగా మీడియా ప్రతినిధులకు ఈ చిత్రాన్ని ప్రదర్శించారు.

నిర్మాత ఎల్రెడ్ కుమార్ మాట్లాడుతూ,'ఈ సినిమా కంప్లీట్‌గా కాన్సెప్ట్ మీద డిపెండ్ అయి ఉంటుంది. తమిళ్‌లో అరవింద్ చూసి అప్రిషియేట్ చేసి, సినిమాని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇంత అద్భుతమైన సినిమాని వెట్రిమారన్ నాకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు' అని తెలిపారు. 'నేను తీసే సినిమాలు ఎప్పుడు రూటెడ్‌గానే ఉంటాయి. ఈ సినిమా తెలుగులో రిలీజ్ అవుతుంది అనుకోలేదు. ఈ సినిమాను తెలుగులో అల్లు అరవింద్ రిలీజ్ చేయడానికి ఒప్పుకున్నందుకు థ్యాంక్యూ. నిర్మాత ఎల్రెడ్ కుమార్ ఎక్కడ కాంప్రమైజ్ కాలేదు. ఇళయరాజా మంచి ట్యూన్స్ అందించారు. ఈ సినిమాను మీరు ఆదరిస్తారని ఆశిస్తున్నాను' అని దర్శకుడు వెట్రిమారన్ అన్నారు.

నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ,'ఈ సినిమా చూసిన తర్వాత క్లైమాక్స్‌లో ఎమోషన్‌కి కనెక్ట్ అయి లేచి చప్పట్లు కొట్టేసాను. వెట్రిమారన్ అంటే నాకు ఇష్టం. ఆయన సినిమాలు అన్ని చూస్తాను. ఆయన సినిమాలే కాకుండా ఆయన ఇన్వాల్ అయ్యే సినిమాలు కూడా చూస్తాను. ఇది చాలా గొప్ప సినిమా. మన రూట్స్ నుంచి సినిమా తీస్తే అది ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఒక వరల్డ్ క్రియేట్ చేసి ఆడియన్స్‌ను ఆ వరల్డ్‌లోకి తీసుకెళ్తే ఆ సినిమాలు సక్సెస్ అవుతాయి. ఈ సినిమాలో కూడా అలాంటి వరల్డ్‌ను క్రియేట్ చేసి ఆసక్తిని పెంచాడు వెట్రిమారన్. ' అని చెప్పారు.

ఎన్టీఆర్‌తో సినిమా

చాలా కాలంగా ఎన్టీఆర్‌తో సినిమా చేస్తారనే వార్తలకు దర్శకుడు వెట్రిమారన్ స్పందించారు. లాక్‌డౌన్ తర్వాత ఎన్టీఆర్‌తో కలిసి చాలా విషయాలను చర్చించాను. ఆయనతో సినిమా చేసే ఛాన్స్ ఉంది. అయితే దానికి చాలా సమయం పట్టే అవకాశం. అలాగే అది మల్టీస్టారరా కాదా అనేది కూడా అప్పుడే తెలుస్తుందన్నారు.

కథని నమ్మి తీసిన సినిమా



సమంత

"రుద్రమదేవి'కి నేనే సోలో నిర్మాత. ఆ సినిమాని ఎలాంటి లెక్కలూ వేసుకోకుండా తీశాను. 'శాకుంతలం' కూడా అంతే. కథని నమ్మి తెరకెక్కించిన చిత్రమిది' అని దర్శకుడు గుణశేఖర్ చెప్పారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'శాకుంతలం'. సమంత కథానాయిక. నీలిమ గుణ నిర్మాత. దిల్ రాజు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 14న విడుదల అవుతోంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సమంత మాట్లాడుతూ, 'నా కెరీర్‌లో చాలా ముఖ్యమైన సినిమా ఇది. మూడు భాషల్లోనూ నేనే డబ్బింగ్ చెప్పాను. ఈ సినిమా కోసం ఎలాంటి రిఫరెన్సులూ చూడలేదు. గుణశేఖర్ మనసులో ఈ పాత్ర ఎలా ఉండాలో స్పష్టంగా ఉంది. దాన్ని నేను ఫాలో అయిపోయాను. చిన్నప్పుడు త్రీడీ సినిమాలు చూసి థ్రిల్ ఫీలయ్యేదాన్ని. ఇప్పుడు నా సినిమా త్రీడీలో రావడం ఆనందాన్ని కలిగిస్తోంది. త్రీడీ ఎఫెక్ట్ చిన్నపిల్లలకు బాగా నచ్చుతాయి' అని తెలిపారు. 'స్టార్ హీరోల సినిమాలకు థియేటర్లు ఎలాగూ నిండిపోతాయి. కానీ ఓ మంచి సినిమా తీసినప్పుడు మాత్రం ప్రణాళికాబద్ధంగా ప్రమోషన్లు చేసుకోవాలి. ఈ సినిమాకి అదే చేస్తున్నాం. టికెట్ రేట్లు కూడా ప్రేక్షకులకు అందుబాటులో ఉంచేలా ప్రయత్నిస్తున్నాం' అని దిల్‌రాజు చెప్పారు.

కుందేలు కరిచింది..

నాకు పూలు అంటే ఎలర్జీ. ఈ సినిమా కోసం తప్పనిసరిగా వాడాల్సి రావడంతో దద్దుర్లు వచ్చాయి. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్వయంగా డబ్బింగ్ చెప్పా. దీంతో నిద్రలో కూడా డైలాగ్స్‌ని కలవరించా. సెట్‌లో చాలా కుందేళ్ళు ఉండేవి. వాటిల్లో ఒకటి నన్ను కరిచింది. ఒక పాటలో వేసుకున్న 30కేజీల బరువు ఉన్న లెహంగా నాకు, కెమెరామెన్‌కి చిచ్చు పెట్టింది (నవ్వుతూ). ఈ సినిమాలో కనిపించే జుట్టు నాది కాదు.. అలాగని అది ఒరిజినలూ కాదు అని సమంత సరదాగా షేర్ చేశారు.

భారీ ఓపెనింగ్స్ ఖాయం



సంయుక్తా మీనన్

సాయిధరమ్ తేజ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మిస్టిక్ థ్రిల్లర్ 'విరూపాక్ష'. సంయుక్తమీనన్ కథానాయిక. కార్తీక్ దండు దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై బాపినీడు బి.సమర్పణలో నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుకుమార్ ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే అందించారు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఈనెల 21న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రిలీజ్ అవుతుంది. మంగళవారం ఈ సినిమా ట్రైలర్‌ను నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు రిలీజ్ చేశారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, 'ట్రైలర్ చూశాక వాట్ ఎ ట్రైలర్ అనిపించింది. గూజ్ బమ్స్ వచ్చాయి. రేపు సినిమా ఎలా ఉండబోతుందో చూపించారు. పెద్ద సక్సెస్ అవుతుంది. నైజాం డిస్ట్రిబ్యూటర్‌ని కాబట్టి ఈ సక్సెస్‌లో నేను కూడా ఓ పార్ట్ అవుతాను' అని అన్నారు. 'ఎన్టీఆర్ వాయిస్ ఓవర్‌తో ఈ సినిమా ప్రమోషన్స్ స్టార్ట్ అయ్యాయి. తర్వాత పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ టీజర్ లాంచ్ చేశారు. ఇప్పుడు రాజు, అరవింద్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. బాపినీడు అధ్వర్యంలో చేసిన సినిమా అందరికీ నచ్చుతుంది' అని చిత్ర నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ చెప్పారు. హీరో సాయిధరమ్ తేజ్ మాట్లాడుతూ, "ఎంతో ప్రేమించి, కష్టపడి చేసిన సినిమా. ఓ మంచి సినిమాను మీ ముందుకు తీసుకొస్తున్నాం' అని తెలిపారు. 'ఈ మధ్య సినిమాలకు ట్రైలర్ బట్టి ఓపెనింగ్స్ వస్తున్నాయి. ఈ ట్రైలర్ చూస్తుంటే పిచ్చ రేంజ్‌లో ఓపెనింగ్స్ వస్తాయని 100% అనిపిస్తుంది. 'కాంతార' మ్యూజిక్ డైరెక్టర్ ఈ సినిమాకు మ్యూజిక్ అందించటం హ్యాపీ. అన్ని కలిసొచ్చి ఈ సినిమా ఎక్కడో నిలబడుతుంది' అని అల్లు అరవింద్ అన్నారు.

కచ్చితంగా నవ్విస్తాం..



విజె సన్నీ, సప్తగిరి

రచయిత డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందుతున్న హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'అన్ స్టాపబుల్'. 'అన్ లిమిటెడ్ ఫన్' అనేది ఉపశీర్షిక. విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో నక్షత్ర, అక్సాఖాన్ హీరోయిన్లు. ఎ2 బి ఇండియా ప్రొడక్షన్‌లో రజిత్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'బేబీ బేబీ..' సాంగ్‌ని విడుదల చేశారు. ఈ స్పెషల్ సాంగ్‌ని 'ధమాకా' సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో ఫుల్ మాస్ ఎనర్జీతో కంపోజ్ చేశారు. కాసర్ల శ్యామ్ మాస్‌ని ఆకట్టుకునే లిరిక్స్ అందించగా, 'పుష్ప' ఫేం ఇంద్రావతి చౌహాన్ ఈ పాటని హుషారుగా ఆలపించారు. విజె సన్నీ మాట్లాడుతూ,'ఈ సినిమా ప్రతి సెకన్ చిన్న పిల్లల నుంచి పెద్దోళ్ళ వరకూ అందరూ ఎంజాయ్ చేసేలా ఉంటుంది' అని అన్నారు. "బుల్ బుల్..' అన్ స్టాపబుల్ పాట ఎంత సూపర్ హిట్ అయ్యిందో 'బేబీ...' పాట కుడా అంతకంటే పెద్ద హిట్ అవుతుంది. ప్రేక్షకులని అన్ స్టాపబుల్‌గా కిందపడి నవ్వించే భాధ్యత మాది' అని సప్తగిరి చెప్పారు. నిర్మాత రజిత్ రావు మాట్లాడుతూ, 'ఇది చిన్న సినిమా కాదు అన్నీ ఉన్న సినిమా. అత్యున్నత సాంకేతికతని వాడాం. ఖచ్చితంగా ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇచిస్తుంది. కుటుంబం అంతా కలిసి ఆనందంగా చూసే సినిమా ఇది' అని అన్నారు.'ఇప్పటి వరకు నన్ను డైమండ్ రత్నబాబు అని పిలిచారు. ఈ సినిమా తర్వాత 'అన్ స్టాపబుల్' డైరెక్టర్ డైమండ్ రత్నబాబు అని పిలుస్తారని ఆశిస్తున్నాను' అని తెలిపారు.

అన్ని వర్గాలనూ మెప్పించే రుద్రుడు



రాఘవ లారెన్స్, ప్రియా భవానీశంకర్

రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రుద్రుడు'. తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది. లారెన్స్ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుండగా, శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించ నున్నారు. ఫైవ్ స్టార్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కతిరేశన్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ ప్రొడ్యూసర్ ఠాగూర్ మధు ఈ సినిమాని తెలుగు రాష్ట్రాలలో విడుదల చేస్తున్నారు. ఈ నెల 14న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రిలీజ్ కానున్న నేపథ్యంలో ఈ చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్‌ని గ్రాండ్‌గా నిర్వహించారు. రాఘవ లారెన్స్ మాట్లాడుతూ,'రుద్రుడు కథని దర్శకుడు కతిరేసన్ చాలా అద్భుతంగా చెప్పారు. అందులో మదర్ సెంటిమెంట్ నా మనసుని చాలా ఆకట్టుకుంది. నా ప్రతి సినిమాలో ఫ్యామిలీ ఎలిమెంట్స్ వుండేలా చూసుకుంటాను. అలాగే మాస్, యాక్షన్ మిస్ కానివ్వను. రుద్రుడులో ఫ్యామిలీ, మాస్, యాక్షన్, డ్యాన్స్ అన్నీ ఉంటాయి' అని చెప్పారు.'ఈ సినిమాలో భాగం కావడం ఆనందంగా ఉంది. ఓ మంచి సినిమాతో మీముందుకు రాబోతున్నాం' అని నాయిక ప్రియా భవానీ శంకర్ అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

సామాజిక విప్లవకారుడు పూలే

- రాజ్యాంగ విలువలను కాపాడుకుందాం
- ఎస్ఆర్‌శంకరన్ ఐఏఎస్ అకాడమీ చైర్మెన్ నంద్యాల నర్సింహారెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన పూలే సామాజిక విప్లవకారుడనిఎస్ఆర్‌శంకరన్ ఐఏఎస్ అకాడమీ చైర్మెన్ నంద్యాల నర్సింహారెడ్డి అన్నారు. అకాడమీలో ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడుకోవడానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారం, లౌకికతత్వం విలువలున్న గొప్ప రాజ్యాంగం మనదని తెలిపారు. అంటరాని తనం, మహిళలకు విద్య, వితంతు వివాహాలపై పూలే పోరాటం చేశారని గుర్తుచేశారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే ఆయనకు నిజమైన నివాళని పేర్కొన్నారు. ఎస్ఆర్‌శంకరన్ అకాడమీ ఆధ్వర్యంలో అతితక్కువ ఫీజులతో విద్యార్థులకు పోటి పరీక్షల శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. జ్యోతిరావుపూలే స్మృతి సమితి నాయకులు సతీష్‌కుమార్ మాట్లాడుతూ మహిళలకు మొదటిగా విద్యను నేర్పించిన ఘనత పూలేకే దక్కుతుందని అన్నారు. ఆయన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. అకాడమీ సలహాదారులు సత్యనారాయణ మాట్లాడుతూ ఏప్రిల్ మహనీయుల మాసమని, సమత, మమతల కోసం పాటుపడిన గొప్ప నాయకులు జన్మించిన సందర్భమని అన్నారు. పూలే వ్యక్తి కాదని, గొప్ప శక్తి అని వివరించారు. సమాజంలో సమూల మార్పుల కోసం పోరాడిన మహానాయకుడని చెప్పారు. అంతకుముందు రాజ్యాంగ పీఠికపై విద్యార్థులతో ప్రమాణం చేయించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌శంకరన్ అకాడమీ ఏఓ కె.సతీష్‌కుమార్, కో-ఆర్డినేటర్ జనార్దన్, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వ వైభవం

- ఎంతో దూరంలో లేదు : అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్



నవతెలంగాణ - హైదరాబాద్

తెలుగుజాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ వారి గుండెల్లో ఉంటుందని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన నిస్తేజం తొలగిపోయి మరలా టీడీపీకి పూర్వ వైభవం రావడం ఎంతో దూరం లేదన్నారు. మంగళవారం టీడీపీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మిర్యాలగూడ, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులు కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కాసాని వారినుద్దేశించి మాట్లాడుతూ ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలోని టీడీపీ ప్రభుత్వాలు చేసిన అభివద్ధి, సంక్షేమ పథకాలను నేటికీ ప్రజలు మర్చిపోలేదన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు సంక్షేమ పాలన అంటే ఇది అని చేసి చూపించిన ఘనత తెలుగుదేశందేనని చెప్పారు. నేటి ప్రభుత్వాలు ప్రజలపై అప్పుల భారం మోపుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల పనితీరును చూసిన ప్రజలు మాకు మళ్లీ టీడీపీ పాలనలో మంచి రోజులు రావాలని కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. ఇంటింటికి టీడీపీకి ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆశీర్వదిస్తున్నపుడు పార్టీ నాయకులు విభేదాలను వీడి కలిసిపోవాలని జ్ఞానేశ్వర్ సూచించారు. భిన్నాభిప్రాయాలు ఎక్కడైనా సహజమేననీ, కానీ పార్టీ నాయకుల్లో, శ్రేణుల్లో ఐక్యత తప్పనిసరిగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జాతీయ అధికార ప్రతినిధి టి. జ్యోత్స్న, రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర నాయకులు ఆరీఫ్, మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులు కాసుల సత్యం, జడ రాములు యాదవ్, ధీరవత్ మాన్యా నాయక్, ముక్కెర అంజిబాబు, ఎండీ జహంగీర్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించండి

- సీఎం కేసీఆర్‌కు టిప్స్ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసులను ఈనెల ఒకటో తేదీ నుంచి క్రమబద్ధీకరించాలని తెలంగాణ ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి (టిప్స్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు మంగళవారం ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ మాచర్ల రామకృష్ణగౌడ్, సమన్వయకర్త ఎం జంగయ్య, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్, కోకన్వీనర్లు లక్ష్మయ్య, మంజునాయక్, బీక్యా నాయక్, గోపాల్ నాయక్, శోభన్‌బాబు, మనోహర్, రహీం లేఖ రాశారు. కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకుల వెట్టిచాకిరి మానసిక వేదనను, బాధలను గమనించిన సీఎం కేసీఆర్ వారి న్యాయమైన డిమాండ్‌పై సానుకూలంగా స్పందించారని తెలిపారు. వారిని క్రమబద్ధీకరిస్తామంటూ 2016లో జీవో నెంబర్ 16ను ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో కొంతమంది ఆ జీవోను సవాల్ చేస్తూ ఉన్నతన్యాయస్థానాలను ఆశ్రయించడంతో క్రమబద్ధీకరణ ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. 2021, డిసెంబర్‌లో సుప్రీంకోర్టులో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై సానుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. దాంతో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరణ కోసం పనుల వేగం పెంచి ఇటీవల అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో 11,103 మంది కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకులను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి క్రమబద్ధీకరిస్తామంటూ ప్రకటించారని పేర్కొన్నారు. అయినప్పటికీ అనుకోకుండా వచ్చిన ఎన్నికల కోడ్ వల్ల ఆ ప్రక్రియ జరగలేదని తెలిపారు. కానీ నేటి వరకు వారిని క్రమబద్ధీకరించకపోవడంతో తీవ్ర మానసిక ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ తక్షణమే జోక్యం చేసుకుని గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఈనెల ఒకటో తేదీ నుంచి కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరణ చేస్తూ ఉత్తర్వులివ్వాలని కోరారు. వారి కుటుంబాల్లో వెలుగులు నింపి మానసిక ప్రశాంతత కల్పించాలని సూచించారు.

మండిపోతున్న ఎండలు

- దస్తూరాబాద్‌లో 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. ఏప్రిల్‌లో రెండో వారం దాటకముందే భానుడు భగభగ మండిపోతున్నాడు. ఏప్రిల్‌లోనే మే నెలలో మాదిరిగా ఎండ దంచికొడుతున్నది. నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో అత్యధికంగా 43.8 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. ఆదిలాబాద్ జిల్లా చాప్రాలా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులోనూ 43.8 డిగ్రీల చొప్పున నమోదైంది. రాష్ట్రంలో 17 జిల్లాల్లో 41 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆ జిల్లాలన్నీ ఆరెంజ్ జోన్‌లో ఉన్నాయి.

మోటార్లకు మీటర్లు పెట్టలేదని..

రాష్ట్రానికి నిధులివ్వని కేంద్రం

- రూ.60 వేల కోట్ల మేర నిధులాపిన మోడీ
- రైతుల కోసం ఎన్ని కష్టాలైనా భరిస్తం
- ఉపాధి పని దినాలు తగ్గించి పేదలపై కుట్ర
- మీటర్లు పెట్టబోమంటూ జెడ్పీ ఏకగ్రీవ తీర్మానం
- సంగారెడ్డి జెడ్పీ సమావేశంలో మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టలేదన్న నెపంతో రాష్ట్రానికి రావాల్సిన రూ.30 వేల కోట్ల నిధుల్ని కేంద్రం ఆపిందని, అయినా రైతుల కోసం ఎన్ని కష్టాలైనా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా జెడ్పీ సమావేశానికి హాజరయిన మంత్రి హరీశ్.. ముందుగా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ సంస్కరణల పేరిట కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు ఇచ్చే ఉచిత కరెంట్‌ను ఎత్తివేయాలని ఒత్తిడి చేసిందన్నారు. నిధులివ్వకుండా ఇబ్బందులు పెట్టిందన్నారు. కేంద్రం ఎంత ఒత్తిడి చేసినా సీఎం కేసీఆర్ రైతుల కోసం యూనిట్‌కు రూ.20 ఖర్చు చేసి అయినా ఉచిత కరెంట్‌ను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ యాసంగి సీజన్ పంటలు ఎండకుండా ఉండేందుకు విద్యుత్ కొనుగోలు కోసం రూ.15 వేల కోట్ల అదనపు భారాన్ని రాష్ట్రం భరిస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించినందుకు బీఆర్ఎస్‌పై కక్షకట్టి రాష్ట్రానికి రావాల్సిన బీఆర్‌జీఎఫ్ నిధులు రూ.1350 కోట్లు, మిషన్ భగీరథకు నిటి ఆయోగ్ సిఫార్సు చేసిన రూ.13 వేల కోట్లు, మిషన్ కాకతీయకు రావాల్సిన రూ.12 వేల కోట్లు, రైతులకు కల్లాలు కట్టిన డబ్బులు ఇలా సుమారు రూ.60 వేల కోట్ల వరకు నిధుల్ని ఇవ్వట్లేదన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కరెంట్, రైతు బంధు, ఎరువుల సరఫరా, రుణమాఫీ వంటి పథకాలు అమలు చేయడం వల్ల తెలంగాణ ధాన్యాగారంగా మారిందన్నారు. ఏటా రైతులు పండించే ధాన్యాన్ని రాష్ట్రం కొనుగోలు చేసి రూ.26 వేల కోట్లు ఖాతాలో వేస్తుందని తెలిపారు. కేంద్రం ఉపాధి హామీ చట్టంలో కూలీలకు పని దినాల్ని తగ్గించి, పని గంటలు పెంచిందని, అయినా వేతనం మాత్రం పెంచలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరిగినందున ఉపాధి కూలీలతో ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకే పని చేయించాలని అధికారుల్ని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రభుత్వ దవాఖానాలంటే ప్రజలకు భరోసా కల్పించే విధంగా వైద్య సేవల్ని మెరుగుపర్చామన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంపై మహిళలకు అవగహన కల్పించాలని అధికారుల్ని ఆదేశించారు. రాష్ట్రంలో 108 అంబులెన్స్‌లకు 200 కొత్త వాహనాల్ని సమకూర్చుతున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో ఆస్పత్రుల్లో బెడ్లు పెంచామన్నారు. గర్భిణుల కోసం జిల్లా కేంద్ర ఆస్పత్రుల్లో టిఫా స్కాన్, నియోజకవర్గ కేంద్రంలో డయాలసిస్ సెంటర్ పెట్టామని తెలిపారు. త్వరలోనే ప్రతి నర్సు పోస్టుల్ని భర్తీ చేస్తామన్నారు. అనంతరం బస్తీ దవాఖానాను ప్రారంభించారు. కాగా, రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.30వేల కోట్ల నిధుల్ని వెంటనే విడుదల చేయాలని సంగారెడ్డి జెడ్పీ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, చంటిక్రాంతికిరణ్, మాణిక్యరావు, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింత ప్రభాకర్, కలెక్టర్ డాక్టర్ శరత్ పాల్గొన్నారు.

మనిషిని సన్మార్గంలో నడిపేది పుస్తకం

డిజిటల్ యుగంలో సాహిత్యానికి ఆదరణ

- వచ్చే ఏడాది కళాభారతిలో పుస్తకాల ప్రదర్శన : మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- నవతెలంగాణ పుస్తకప్రదర్శన ప్రారంభం



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

సమాజంలో ప్రతి మనిషినీ సన్మార్గంలో నడిపేది ఒక పుస్తకం మాత్రమేనని ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ మైదానంలో మంగళవారం ఏర్పాటు చేసిన నవతెలంగాణ పుస్తక ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు ప్రతి మనిషీ వేగంగా ప్రయాణిస్తూ.. ఆలోచింపజేస్తున్న డిజిటల్ యుగంలోనూ సాహితీ రంగానికి ఎంతో ఆదరణ ఉందన్నారు. ఎందరో మహనీయుల జీవిత చరిత్రలు, జ్యోతిరావు పూలేలాంటి సాహితీవేత్తలను గుర్తుకు తెచ్చేవి ఒక్క పుస్తకాలు మాత్రమేనని చెప్పారు. ఎంతటి చెడ్డవారిలోనైనా పుస్తక జ్ఞానం ద్వారా మార్పు తీసుకురావచ్చని తెలిపారు. పుస్తకాలకు సాహిత్యానికి ఆదరణ లేదంటూ చర్చ జరుగుతున్న ఈ రోజుల్లో నవ తెలంగాణ యాజమాన్యం పుస్తక సాహిత్యాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి ప్రదర్శిస్తున్నందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. దేశంలో మన మహనీయులు సాధించిన అనేక విజయాలను, చరిత్రను ఘట్టాలను నేటి కేంద్ర ప్రభుత్వం మరుగున పరిచేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు.

తెలంగాణ పోరాటంలో తాను ప్రత్యక్షంగా పాల్గొన్న అనేక సంఘటనలను వివిధ పత్రికల్లో ప్రచురించిన అంశాలతో ముద్రించిన పుస్తకాలను నవతెలంగాణ వారికి అందజేశారు. ప్రస్తుతం ఇక్కడ ఈ చిన్న స్థలంలో నవతెలంగాణ పుస్తక ప్రదర్శన నిర్వహించుకుంటున్నారని, వచ్చే ఏడాది నాటికి కళాభారతిని పూర్తి చేసి అందులో పెద్దఎత్తున పుస్తక ప్రదర్శన నిర్వహించడానికి అవకాశం ఇస్తామని తెలిపారు.

ఇలాంటి మంచి కార్యక్రమం చేస్తున్న నవతెలంగాణ పత్రిక యాజమాన్యానికి ప్రభుత్వం తరఫున ఎప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జనరల్ మేనేజర్ వాసు, ఉమ్మడి జిల్లా మేనేజర్ ఎం.కార్తీక్, ప్రాంతీయ ప్రతినిధి పరిపూర్ణం, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రాములు, సీనియర్ నాయకులు కె.గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, రాజు కుమార్, నవతెలంగాణ డెస్క్ ఇన్‌చార్జి భాస్కర్, విలేకరి జనార్దన్, బుక్‌హౌస్ ఇన్‌చార్జి సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

నగదు బదిలీ ద్వారా గొర్రెలు పంపిణీ చేయండి

- పశుసంవర్ధక శాఖ డైరెక్టర్‌కు జీఎమ్‌పీఎస్ వినతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ చేపట్టాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జీఎమ్‌పీఎస్) రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఎస్ రాంచందర్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆయనకు సంఘం తరఫున వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జీఎమ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా ఇప్పటికి నాలుగు లక్షల గొర్రెల పంపిణీ జరిగిందనీ, రెండో విడతలో మరో 3,72,020 మందికి గొర్రెలు రావల్సి ఉందని తెలిపారు. పంపిణీ సందర్భంగా యూనిట్లలో అక్రమాలు జరిగి, మధ్య దళారులు, కొందరు పశువైద్య అధికారులు లాభపడ్డారని డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అందువల్ల ఈ సారి నేరుగా నగదు బదిలీ ద్వారా గొల్ల కురుమలు ఇష్టమొచ్చినచోట గొర్రెలు కొనుగోలు చేసుకొనేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో అక్కడి గొల్ల కురుమల అక్కౌంట్లలోకి నగదు బదిలీ చేశారని గుర్తుచేశారు.

కుల ధృవీకరణ పత్రాలు తహసీల్దార్ల నుంచి కాకుండా, సొసైటీ అధ్యక్షుల సంతకాలతో తీసుకోవాలని కోరారు. అవినీతికి పాల్పడే పశువైద్యాధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలేతప్ప, పూర్తిగా వారిని ఈ కమిటీలకు దూరంగా ఉంచడం సరికాదనీ, దీనివల్ల అనేక ఇబ్బందులు వస్తాయని వివరించారు. కార్యక్రమంలో జీఎమ్‌పీఎస్ రాష్ట్ర సహాక కార్యదర్శి అమీర్‌పేట మల్లేష్, రాష్ట్ర నాయకులు ఎక్కలదేవి కొమురయ్య, తుమ్మేటి బాలకృష్ణ, జిల్లెల పెంటయ్య, జోగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమనేతల చరిత్రను చదవాలి


- నవతెలంగాణ బుక్ హౌస్‌లో ప్రదర్శన ప్రారంభోత్సవంలో జాన్‌వెస్లీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సామాజిక ఉద్యమనేతలు మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తదితర సామాజిక ఉద్యమనేతల జీవితాలను, వారి రచనలను చదవాలని సీపీఐ (ఎం) కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్‌లో పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ, బీజేపీ అధికారంలోకి వచ్చిన నాట నుంచి మనువాద వ్యతిరేకులను అణచివేయాలని చూస్తున్నదని విమర్శించారు. అందరికి సమాన విద్య అందాలనీ, శూద్రులు, మహిళలకు అన్నింటిలో సమాన అవకాశాలు రావాలనీ, కుల వివక్ష రూపుమాపబడాలని పూలే దంపతులు, అంబేద్కర్ పోరాడారని గుర్తుచేశారు. వారి ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఇందుకోసం స్ఫూర్తినిచ్చే వారి జీవితాలు, రచనలు నేటితరం, విద్యార్థులు పెద్ద ఎత్తున చదవాలని కోరారు. సమాజంలో మతోన్మాదం, కుల ఉన్మాదం, మనువాదాన్ని వ్యతిరేకించి జీవించడం కోసం ఇలాంటి పఠనం తోడ్పాటునందిస్తుందని సూచించారు.

బీజేపీ కులవ్యవస్థను, అసమానతలను పెంచి పోషిస్తోందనీ, ఆధిపత్య కులాల ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు తిరిగి అధికారంలోకి రావాలనుకుంటున్నదని అన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ నవతెలంగాణ బుక్ హౌస్ సామాజిక ఉద్యమ నేతల ఆలోచనా విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకెళ్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ మేనేజర్ కిష్టారెడ్డి, సిబ్బంది రఘు, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

మనువాదంపై పోరాడటమే పూలే కు నిజమైన నివాళి : ఆర్. శ్రీరాం నాయక్



మను వాదంపై పోరాడటమే పూలేకు నిజమైన నివాళని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ అన్నారు. మంగళవారం సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య పార్కు వద్ద పూలే 197వ జయంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాదులు వేల సంవత్సరాలుగా ఎస్సీ ,ఎస్టీ, బలహీన వర్గాలను శూద్రులుగా ముద్ర వేసి వారిని సమాన అవకాశాలకు దూరం చేశారని తెలిపారు.అణిచివేతకు గురిచేశారని చెప్పారు. మనుస్మృతి ఆధారంగానే ఈ విధానాన్ని అమలు చేశారని తెలిపారు. మనుస్మృతికి వ్యతిరేకంగా 150 ఏండ్ల క్రితమే పూలే అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. శూద్ర కులాలు, మహిళలకు విద్యను అందించడంతోపాటు వారికి సమాన అవకాశాలు ఉండాలంటూ ఆధిపత్య బ్రాహ్మణీయ వాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ప్రత్యక్షంగా పాఠశాలలు నెలకొల్పి విద్యనందించారని తెలిపారు. ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని ప్రవేశపెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించిందని తెలిపారు. కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాన్ వెస్లీ , స్కైలాబ్ బాబు, దశరథ్, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.వి రమణ, నరేష్, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బాస్, మిరియం వెంకటేశ్వర్లు, రాజు, గిరిజన సంఘం హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు ఆంగోత్ కృష్ణా నాయక్, చిన్నాశ్రీను,ఆర్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వివక్ష లేని ఆధునిక సమాజ నిర్మాణమే లక్ష్యం

- పూలే జయంతి సభలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కుల రహిత, అసమానతల్లేని సమాజం కోసం సామాజిక తత్వవేత్త మహాత్మా జోతిబాపూలే చేసిన కృషి వెలకట్టలేనిదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. ఆయన ఆశయాల సాధనలో భాగంగా వివక్ష లేని ఆధునిక సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. పూలే 197వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యక్రమాన్ని నిర్వహించింది. పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోయిన మూఢ విశ్వాసాలు, అజ్ఞానానికి కారణమైన మనువాద భావజాలాన్ని కూకటివేళ్లతో పెకలించాలన్నారు. విద్య ద్వారానే ప్రజలు, విద్యార్థుల్లో చైతన్యం తేవొచ్చని సూచించారు. మహిళ అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందబోదని ఆనాడే పూలే భావించారని గుర్తు చేశారు.

దేవుడు కలలో చెప్పాడని.. మహిళ ఆత్మహత్యాయత్నం

- ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న మహిళ
- రాజేంద్రనగర్ పరిధిలో ఘటన

నవతెలంగాణ-రాజేంద్రనగర్

దేవుడు కలలోకి వచ్చి చెప్పాడంటూ ఓ మహిళ ఒంటిపై పెట్రోలు పోసుకొని నిప్పు అంటించుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. రాజేంద్రనగర్ సీఐ నాగేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం.. నంది ముసలైగూడకు చెందిన శివాని(35) భర్త లేకపోవడంతో తల్లితో కలిసి ఉంటుంది. స్థానికంగా భిక్షాటన చేస్తూ జీవనం కొనసాగిస్తోంది. అయితే కొద్ది కాలంగా ఆమె మానసిక పరిస్థితి సరిగా లేదు. మంగళవారం ఉదయం అత్తాపూర్‌లోని ప్రధాన రహదారి పక్కన కూర్చుని ఒకసారిగా ఒంటిపై పెట్రోలు పోసుకొని నిప్పంటించుకుంది. వెంటనే స్థానికులు గమనించి మంటలను ఆర్పించారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. అయితే రాత్రి దుర్గాదేవి కలలో కనిపించి ఆత్మహత్య చేసుకోవాలని చెప్పిందని, అందుకే తాను ఆత్మహత్య చేసుకున్నానని శివాని తెలిపింది. తనకు భర్త లేడని, తాను ఎవరి కోసం జీవించాలని, అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నానని పోలీసులకు తెలిపింది. పోలీసులు ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

పరిహారం కోసం ఇరిగేషన్ ఏఈ నిర్బంధం

నవతెలంగాణ - మంథని



ప్రాజెక్టులో మునిగిన భూములకు సంబంధించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఇరిగేషన్ శాఖ ఏఈని నిర్బంధించారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఆనంద గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇరిగేషన్‌శాఖ ఏఈని మంగళవారం నిర్బంధించారు. అన్నారం ప్రాజెక్టులో భాగంగా భూములు తీసుకున్న ప్రభుత్వం సుమారు 365 ఎకరాలకు క్రాప్‌హాలిడే పరిహారాన్ని ప్రకటించింది. సుమారు 8 సీజన్లకు చెందిన క్రాప్ హాలిడే కింద రావాల్సిన పరిహారంలో మూడు పంటలకు మాత్రమే ప్రభుత్వం డబ్బులు చెల్లించింది. మిగతా పరిహారం కోసం గ్రామస్తులు ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో సర్వే కోసం వచ్చిన ఇరిగేషన్ శాఖ ఏఈ వెంకన్నను గ్రామస్తులు పంచాయతీ కార్యాలయంలో నిర్బంధించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంకటేశ్వర్ ఉన్నతాధికారులతో మాట్లాడి పరిహారం అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఏఈని వదిలేశారు.

'పది' హిందీ పేపర్ లీకేజీ కేసులో.. బండి సంజయ్ కస్టడీ పిటీషన్ కొట్టివేత

- మరో ముగ్గురికి బెయిల్ మంజూరు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పదో తరగతి పరీక్షా పత్రాల లీకేజీ కేసులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కస్టడీ కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటీషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. ఈనెల 11వ తేదీన ఈ పిటీషన్‌పై కోర్టులో విచారణ జరిగిన విషయం విదితమే. కస్టడీ అవసరం లేదని, ఇప్పటికే పోలీసుల విచారణ పూర్తయిందని బండి సంజయ్ న్యాయవాదులు చేసిన వాదనతో కోర్టు ఏకీభవించింది. దాంతో పోలీసులు దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌ను న్యాయమూర్తి డిస్మిస్ చేశారు. కేసులో కుట్ర కోణం లేదని, కస్టడీలోకి తీసుకొని విచారించాల్సిన అవసరం లేదని సంజయ్ న్యాయవాదులు తమ వాదనలను వినిపించారు. ఈ కేసులో సంజయ్‌తోపాటు జైలుకు వెళ్లిన మరో ముగ్గురికి హన్మకొండ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఏ2 ప్రశాంత్, ఏ3 మహేశ్, ఏ5 శివగణేష్‌కు పలు కండీషన్‌లతోకోర్టు బెయిల్ మంజూరు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసులో ముగ్గురు నిందితులు కరీంనగర్ జైలు నుండి విడుదల కానున్నారు.

త్వరలో తొమ్మిది మెడికల్ కాలేజీలు

- 7,090కు చేరిన ఎంబీబీఎస్ సీట్లు : మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో త్వరలో మరో తొమ్మిది మెడికల్ కాలేజీలను ప్రారంభించబోతున్నామని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. మంగళవారం ఆయన బోధనాస్పత్రుల నెలవారీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014-15లో రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 2,950 ఉంటే ప్రస్తుతం ఆ సంఖ్య 7,090కు చేరిందని తెలిపారు. ఎంబీబీఎస్ సీట్ల శాతం 240కు, పీజీ సీట్ల శాతం 111కు పెరిగాయని తెలిపారు.

సూపరింటెండెంట్లదే బాధ్యత

ఎంఎన్‌సీ నిబంధనల ప్రకారం మెడికల్ కాలేజీల నిర్వహణ, అన్ని వైద్య పరికరాలు పని చేసేలా చూడటం, డిశ్చార్జ్ అయిన రోగులకు ఉచితంగా మందుల సరఫరా, వాటి బోర్డుల ఏర్పాటు, మెనూ ప్రకారం డైట్ అందించడం, ఆస్పత్రి పరిసరాల పరిశుభ్రత, ఇన్ఫెక్షన్ నియంత్రణ బాధ్యత ఆయా ఆస్పత్రుల సూపరింటెండెంట్లదేనని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, వైద్యవిద్య సంచాలకులు డాక్టర్ కె.రమేశ్ రెడ్డి పాల్గొన్నారు.

16న ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి కొత్త బ్లాక్ ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

క్యాన్సర్ రోగుల కోసం ఎంఎన్ జే ఆస్పత్రి నిర్మించిన కొత్త బ్లాక్‌ను ఈ నెల 16న వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు ప్రారంభించనున్నారు. తద్వారా హైదరాబాద్ రెడ్‌హిల్స్ సమీపంలో 300 పడకలతో నిర్మితమైన ఈ భవనాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు రోగులకు అందుబాటులోకి తేనున్నారు. పీడియాట్రిక్ ఆంకాలజీ, బోన్‌మారో ట్రాన్స్‌ప్లాంట్, ఉమెన్ క్యాన్సర్ వింగ్, ఫిమేల్ లుకేమియా వార్డ్, అడల్ట్ మెడికల్ ఆంకాలజీ వంటి ప్రధాన విభాగాలను కొత్త బ్లాక్‌లో ఏర్పాటు చేశారు. వీటితో పాటు రెగ్యులర్ ఓపీని నిర్వహించనున్నారు. ఇప్పటికే 30 మంది డాక్టర్లను, 50 మంది స్టాఫ్ నర్సులను, పారామెడికల్ సిబ్బందిని నియమించారు. ఆస్పత్రిలో పారిశుద్యం, భద్రతలను ప్రవాస భారతీయుడు డాక్టర్ శరత్‌కు చెందిన స్మార్ట్ స్వచ్ఛంధ సంస్థ మూడేండ్ల పాటు ఉచితంగా నిర్వహించేందుకు ముందుకొచ్చింది. ఆక్సిజన్ పైప్‌లైన్, 60 ఐసీయూ పడకలతో అత్యాధునిక చికిత్సలను అందించేలా ఆస్పత్రిని తీర్చిదిద్దారు. ఇన్‌పేషెంట్ రోగులకే కాకుండా డే కేర్ యూనిట్‌లో 50 బెడ్లతో అవుట్ పేషెంట్ రోగులకు ఒకే రోజు చికిత్సనందించి పంపించనున్నారు.

40కి పెరిగిన కరోనా కేసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొత్త వేరియంట్ కారణంగా దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతుండగా, రాష్ట్రంలోనూ అదే పరిస్థితి నెలకొన్నది. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 30 కేసులు నమోదు కాగా, మంగళవారం వాటి సంఖ్య 40కి పెరిగింది. ఇందులో ఎక్కువగా 12 కేసులు హైదరాబాద్ జిల్లాలో వెలుగు చూశాయి. వైద్యారోగ్యశాఖ విడుదల చేసిన బులెటిన్ ప్రకారం కరోనాతో చికిత్స పొందుతున్న వారిలో 19 మంది కోలుకున్నారు. రాష్ట్రంలో 196 యాక్టివ్ కేసులున్నాయి.

పెద్దాస్పత్రులకు 827 మంది రెఫర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా తాజాగా 827 మందిని తదుపరి చికిత్స కోసం పెద్దాస్పత్రులకు రెఫర్ చేశారు. రాష్ట్రంలో వంద కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 10,025 మందిని పరీక్షించినట్టు వైద్యారోగ్యశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 4,972 టెస్టులు చేశారు.

బిజినెస్

బ్రిటన్‌తో చర్చలు ముగిసిపోలేదు

- స్వేచ్ఛ వాణిజ్యంపై మంత్రి సీతారామన్
- భారత్‌లో పెట్టుబడులు పెట్టండి
- అమెరికాలో పెట్టుబడిదారులతో మంత్రి



న్యూఢిల్లీ : బ్రిటన్‌తో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కోసం ఇరు దేశాల మధ్య చర్చలు కొనసాగు తూనే ఉన్నాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సీతారామన్ ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. వాషింగ్టన్‌లోని పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేష నల్ ఎకనామిక్స్ (పీఐఐఈ)లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. చాలా వేగంగా ఎఫ్‌టీఏ అంగీకారానికి రావాలని భావిస్తు న్నామన్నారు. అదే విధంగా యూరోపియన్ యూనియన్, కెనడాతోనూ స్వేచ్ఛా వాణిజ్యానికి ఆసక్తిగా ఉన్నామన్నారు. బ్రిటన్‌తో ఎఫ్‌టిఎ చర్చలు ముగిశాయని.. విఫలం అయ్యాయని ఇటీవల వచ్చిన పలు రిపోర్టుల్లో నిజం లేదన్నారు. ఈ పర్యటనలో యుఎస్-ఇండియా బిజినెస్ కౌన్సిల్ నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలోనూ మంత్రి మాట్లాడారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని అమెరికా వ్యాపారవేత్తలను ఆమె కోరారు. ప్రపంచ స్థాయి కంపెనీలు భారత దేశ అభివృద్ధిలో భాగమయ్యేం దుకు అవకాశాలు కల్పిస్తోన్నామన్నారు. కోవిడ్ కాలంలోనూ పెట్టుబడి దారుల కోసం విధానపరమైన సంస్కరణలు కొనసాగించామన్నారు. డిజిటల్ చెల్లింపుల వల్ల ఆర్థిక వ్యవస్థ మరింత పారదర్శకంగా మారిందన్నారు.

ఈ సమయంలో భారత్‌లో లభించే అవకాశాలను అందిపుచ్చుకోవాలని మంత్రి పెట్టుబడిదారులకు సూచించారు. భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 190 బిలియన్ డాలర్లను దాటేసిందని అమెరికాలో భారత రాయబారి తరణ్‌జిత్ సింగ్ సంధు పేర్కొన్నారు.. ఇరు దేశాల సంబంధాలు ఇలానే పెరగడానికి అమెరికాలోని వాణిజ్య వర్గాల నుంచి భారత ఆర్థిక శాఖ అభిప్రాయాలను స్వీకరిస్తుందన్నారు.

రూ.46 కోట్లతో మూడు టెక్నో పెయింట్స్ యూనిట్లు

- ఫార్చ్యూన్ గ్రూప్ ఫౌండర్ శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్: పెయింట్స్ తయారీలో ఉన్న హైదరాబాద్ కంపెనీ టెక్నో పెయింట్స్ మరో మూడు ప్లాంట్లు ఏర్పాటు చేయను న్నట్టు ప్రకటించింది. విశాఖపట్నం, చిత్తూరుతోపాటు మధ్యప్రదేశ్‌లోని కట్నీ వద్ద వీటిని నెలకొలపనున్నట్టు వెల్లడించింది. ఈ కేంద్రాల్లో డ్రై సిమెంట్ పుట్టీ, టెక్శ్చర్స్, ప్రైమర్స్, ఎమల్షన్స్ తయారు చేయనుంది. కొత్త ప్లాంట్లను ఈ ఏడాది ముగింపు నాటికే అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకుంది. తొలి దశలో ఒక్కొక్క ప్లాంటు వార్షిక సామర్థ్యం 30,000 మెట్రిక్ టన్నులు ఉంటుందని టెక్నో పెయింట్స్‌ను ప్రమోట్ చేస్తున్న ఫార్చ్యూన్ గ్రూప్ ఫౌండర్ ఆకూరి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం రూ.46 కోట్లు వెచ్చిస్తున్నట్టు పేర్కొన్నారు. కావాల్సిన నిధులను సమకూర్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఈ కంపెనీకి తెలంగాణలో మూడు, ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్లాంటు ఉంది. వార్షిక సామర్థ్యం 2,50,000 మెట్రిక్ టన్నులుగా ఉంది.

తెలంగాణ నుంచి భారీ ప్రాజెక్టు..

తెలంగాణ ప్రభుత్వం నుంచి ఇటీవలే మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి కార్యక్రమంలో భాగంగా 26,065 పాఠశాలలకు రంగులు వేసే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును టెక్నో పెయింట్స్ చేపట్టింది. "ఇప్పటికే 2,000 పైచిలుకు పాఠశాలలకు పెయింట్స్ పని పూర్తయ్యింది. 2001లో ప్రారంభమైన టెక్నో పెయింట్స్ ఇప్పటి వరకు 960కిపైగా కార్పొరేట్ ప్రాజెక్టులను పూర్తి చేసింది. వీటిలో ప్రభుత్వ రంగ ప్రాజెక్టులు సైతం ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో 80కి పైగా ప్రాజెక్టులు పూర్తి అయ్యాయి. ప్రస్తుతం 138 ప్రాజెక్టులు చేతిలో ఉన్నాయి. 250 మంది ఉద్యోగులు ఉన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 4,000 మంది పెయింటర్లు కంపెనీ ప్రాజెక్టుల్లో పని చేస్తున్నారు." అని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ఎలన్ మస్క్‌పై ట్విట్టర్ మాజీ సిఇఒ దావా

వాషింగ్టన్ : ట్విట్టర్ అధినేత ఎలన్ మస్క్‌పై ఆ సంస్థ మాజీ ఉన్నతోద్యోగులు కోర్టుకు ఎక్కారు. ట్విట్టర్ మాజీ సిఇఒ పరాగ్ అగర్వాల్ సహా మాజీ లీగల్ హెడ్ విజయ గద్దె, మాజీ సిఎఫ్ఒ సెగల్ ముగ్గురు కలిసి చట్టపరంగా తమకు రావాల్సిన చెల్లింపులు చేయాలంటూ అమెరికాలోని డెలావేర్ ఛాన్సరీ కోర్టును ఆశ్రయించారు. 10 లక్షల డాలర్ల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అమెరికాలోని సెక్యూరిటీస్ అండ్ ఎక్సేంజీ కమిషన్ వ్యాజ్యాలు, ప్రభుత్వ విచారణలకు సంబంధించి పలు దఫాలుగా విచారణలో భాగంగా తాము ఖర్చు చేసిన లీగల్ ఫీజులకు గాను ట్విట్టర్ తమకు ఒక మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ చెల్లించాల్సి ఉందని వారు కోర్టులో దావా వేశారు.

డబ్ల్యూటీఐటీసీ ప్యాటర్న్ సభ్యుడిగా ఒమన్ రాజకుమారుడు

- తెలుగు రాష్ట్రాల్లో పర్యటించనున్న రాజ కుటుంబీకులు
- డబ్ల్యూటీఐటీసీ అధ్యక్షులు సందీప్ మఖ్తల ఆహ్వానం మేరకు రాక
- ఒమన్‌లో టెక్నాలజీ రంగం అభివృద్ధిపై సలహాల స్వీకరణ
- ఒమన్, డబ్ల్యూటీఐటీసీ మధ్య ఒప్పందం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చమురు ఉత్పత్తుల్లో అగ్రగామిగా ఉన్న దేశాల్లో ఒకటైన ఒమన్ దేశ యువరాజు హిస్ హైనెస్ అల సయ్యిద్ ఫైరస్ ఫాతిక్ మే నెలలో తెలుగు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి (డబ్ల్యూటీఐటీసీ) అధ్యక్షులు సందీప్ కుమార్ మఖ్తల ఆహ్వానం మేరకు ఆయన ఇక్కడకు రానున్నారు. ఒమన్ పర్యటనలో భాగంగా సందీప్ నిర్వహించిన సమావేశంలో ఒమన్ డబ్ల్యూటీఐటీసీ ప్యాటర్న్ సభ్యునిగా ఉండేందుకు ఫైరస్ ఫాతిక్ అంగీకారం తెలపడంతో మంగళవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఒమన్‌లో ఐటీ, ఐటీ అనుబంధ రంగాల అభివృద్ధికి పలు సలహాలు స్వీకరించిన యువరాజు ఈ మేరకు కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సందీప్‌కు తెలిపారు. ఒమన్, తెలుగు రాష్ట్రాల మధ్య విద్యార్థుల ఎక్సేంజ్ ప్రోగ్రాం నిర్వహణకు సైతం ఓకే చెప్పారు.

ఇంధనం వెలికితీత వంటి అంశాల్లో ఎదిగినప్పటికీ సాంకేతికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉన్న ఒమన్ ఈ మేరకు కృషి చేస్తే కలిగే అవకాశాలను ఈ సందర్భంగా సందీప్ వెల్లడించారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్ వంటి అంశాల ప్రాధాన్యతను గురించి వివరించారు. ఒమన్‌లోని విద్యార్థులు, యువతకు టెక్నాలజీలో శిక్షణ అందించేందుకు తమ ప్రత్యేకతలను తెలిపారు. ఫరాజ్ టెక్నాలజీలో ఒమన్- డబ్ల్యూటీఐటీసీ కలిసి చేసేందుకు త్వరలో ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్టు వెల్లడించారు. రిట్జ్ గ్రూప్ అధినేత ఎంఎస్ఆర్ గుప్త, ఎస్ఎస్ఆర్ క్లౌడ్ అధినేత శశిధర్ శర్మ, డబ్ల్యూటీఐటీసీ సభ్యులు కరీం షేక్, హేమంత్ సర్వబొట్ల, అభిషేక్ రెడ్డి అరబోలు ఒమన్ పర్యటన బృందంలో ఉన్నారు.

ఫ్యాక్ట్ చెకింగ్ యూనిట్ ఎందుకు?

దీని వెనక ఏమైనా కారణం ఉందా? : కేంద్రాన్ని ప్రశ్నించిన బాంబే హైకోర్టు



ముంబయి : ఫ్యాక్ట్ చెకింగ్ యూనిట్ ఏర్పాటు విషయంలో బాంబే హైకోర్టు సైతం స్పందించింది. దీనిని ఎందుకు ఏర్పాటు చేయాలనుకుంటున్నారని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఐటీ నిబంధనలు, 2021లో సవరణలు చేయడానికి గల వివరణను న్యాయస్థానం కోరింది. ఈ మేరకు కేంద్రానికి ఆర్డర్ జారీ చేసింది. కేంద్రం చేసిన సవరణల రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై విచారించిన న్యాయస్థానం మోడీ సర్కారును ప్రశ్నించింది. ఈ సవరణలు తీసుకురావడానికి ఏదైనా కారణం ఉన్నదా? అని అడిగింది. అయితే, కేంద్రం తీసుకొచ్చిన సవరణలు భావస్వేచ్ఛను కలిపించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19ని ఉల్లంఘిస్తుందని కునాల్ కమ్రా తరఫు న్యాయవాది నవ్రోజ్ సీర్వాయ్ కోర్టుకు తెలిపారు. కేంద్రం తన వైఖరిని తెలియజేస్తూ ఈనెల 19లోగా అఫిడవిట్‌ను దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. అయితే, కేంద్రం తీసుకొచ్చిన సవరణలు ఇంకా అమలులోకి రాలేదనీ, తమకు కొంత సమయం కావాలని కేంద్రం తరఫున వాదించిన అడిషనల్ సొలిసిటర్ జనరల్ అనిల్ సింగ్ న్యాయస్థానానికి తెలిపారు. తదుపరి విచారణను న్యాయస్థానం ఈనెల 21కి వాయిదా వేసింది.

వర్షాకాల సమావేశాల్లో సమాచార రక్షణ బిల్లు

- సుప్రీంకోర్టులో కేంద్రం

న్యూఢిల్లీ : నూతన సమాచార రక్షణ బిల్లు సిద్ధమైందని, దానిని రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెడతామని కేంద్రప్రభుత్వం మంగళవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. జస్టిస్ కేఎం జోసఫ్ నేతృత్వంలో అజయ్ రస్తోగీ, అనిరుద్ధ బోస్, హృషీకేశ్ రాయ్, సీటీ రవికుమార్‌తో కూడిన ధర్మాసనానికి అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈ విషయాన్ని తెలియజేశారు. దీనిని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. జస్టిస్ జోసఫ్ జూన్ 16న పదవీవిరమణ చేస్తున్నందున కొత్త బెంచ్ ఏర్పాటు కోసం ఈ విషయాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్‌కు నివేదించనున్నట్టు తెలిపింది. వినియోగదారులు చేసుకున్న కాల్స్, పంపిన ఫొటోలు, వీడియోలు, పత్రాలను మార్పిడి చేసుకునేందుకు ఉద్దేశించి వాట్సప్, దాని మాతృసంస్థ ఫేస్‌బుక్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని సవాలు చేస్తూ ఇద్దరు విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం విచారిస్తోంది. ఈ ఒప్పందం తమ వ్యక్తిగత గోప్యతకు, వాక్ స్వాతంత్ర్యానికి భంగకరమని పిటిషనర్లు వాదించారు.

జనవరి, ఫిబ్రవరి వేతనాలు చెల్లించండి

- హరీశ్‌రావుకు కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం వినతి
- మంజూరు చేయాలంటూ అధికారులకు ఆర్థిక మంత్రి ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు జనవరి, ఫిబ్రవరి పెండింగ్ వేతనాలను చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం (టీఎస్‌జీసీసీఎల్‌ఏ-475) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు ఆన్‌లైన్ ద్వారా మంగళవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి రమణారెడ్డి, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ వినతిపత్రం పంపించారు. జనవరి, ఫిబ్రవరికి సంబంధించి జిల్లా కోశాధికారి నుంచి టోకెన్ నెంబర్లు వచ్చినప్పటికీ ప్రభుత్వం వద్ద తమ వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. దీనివల్ల కాంట్రాక్టు అధ్యాపకులకు వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాగే బ్యాంకుల వద్ద తీసుకున్న రుణాలకు నెలవారి చెల్లింపులు సక్రమంగా ఇవ్వకపోతే అధిక వడ్డీలు పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు జోక్యం చేసుకున్నారని తెలిపారు. టోకెన్ నెంబర్లు వచ్చిన వారికి వెంటనే వేతనాలను మంజూరు చేయాలంటూ అధికారులను ఆదేశించారని పేర్కొన్నారు. మార్చి వేతనాలు కూడా విడుదల చేయాలని మంత్రిని ఈ సందర్భంగా నేతలు కోరారు.

మౌన ఆవేదన కార్యక్రమం విజయవంతం

కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణ కోసం ఇంటర్ మూల్యాంకన కేంద్రాల వద్ద కాంట్రాక్టు అధ్యాపకుల మౌన ఆవేదన కార్యక్రమం ఐదోరోజు మంగళవారం విజయవంతమైందని టీఎస్‌జీసీసీఎల్‌ఏ-475 రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి రమణారెడ్డి, కొప్పిశెట్టి సురేష్ తెలిపారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు చిత్రపటంతో రాష్ట్ర వ్యాప్తంగా మూల్యాంకన కేంద్రాల వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. ఈనెల ఒకటో తేదీ నుంచి రాష్ట్రంలోని కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకులను క్రమబద్ధీకరిస్తామంటూ ఆర్థిక మంత్రి టి హరీశ్‌రావు బడ్జెట్ ప్రసంగంలో పొందుపర్చారని గుర్తు చేశారు. దాంతో 22 ఏండ్ల వెట్టిచాకిరికి విముక్తి కలుగుతుందంటూ తాము సంతోషించామని వివరించారు. అయితే ఇప్పటికీ క్రమబద్ధీకరణ ఉత్తర్వులు రాకపోవడంతో తీవ్ర మానసిక ఆవేదనలో ఉన్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ జోక్యం చేసుకుని క్రమబద్ధీకణ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

జాతీయస్థాయిలో ఉత్తమ

పోలీసుస్టేషన్ అవార్డుల కోసం సిద్ధమవ్వండి

రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలకు డీజీపీ పిలుపు

నవతెలంగాణ- ప్రత్యేక ప్రతినిధి :

జాతీయ స్థాయిలో ఉత్తమ పోలీసు స్టేషన్ల అవార్డులను దక్కించుకోవడానికి రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్లు పోటీ పడాలనీ, అందుకు అవసరమైన ప్రణాళికతో ముందడుగు వేయాలని, అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీసు కమిషనర్లకు రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనర్లతో పాటు గతంలో కేంద్ర హోం శాఖ నుంచి జాతీయ స్థాయి అవార్డులను పొందిన పోలీసు స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024లో కేంద్ర హోం శాఖ ఇవ్వనున్న జాతీయ స్థాయి పోలీసు స్టేషన్ల అవార్డులను కైవసం చేసుకోవడానికి ఈ నాలుగు నెలల్లో ప్రణాళిక బద్ధంగా సిద్ధం కావాలని ఆయన కోరారు. ముఖ్యంగా, క్రైమ్ కంట్రోల్ నెట్‌వర్క్ ట్రాకింగ్ సిస్టమ్ (సీసీఎన్‌టీఎస్)లో 80 శాతం మార్కులను, పోలీసు స్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక ప్రజలతో సత్సంబంధాలు, నేరాల అదుపు, శాంతి భద్రతలను కాపాడటం వంటి అంశాలలో మరో 20 మార్కులను ఈ అవార్డు కోసం ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా, మహిళలపై నేరాలను అదుపు చేయడం, గుర్తు తెలియని మృత దేహాల వెనుక ఉన్న మిస్టరీని కనుక్కోవడం, దర్యాప్తు జరిపిన కేసులపై సకాలంలో కోర్టులలో చార్జీషీట్లు వేయడం, నేరస్థులకు శిక్షలను సారించడంలో మంచి ఫలితాలను సాధించడంలో పైన కూడా ప్రత్యేకంగా ఎస్‌హెచ్‌ఓలు దృష్టిని సారించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం 30 పోలీసు స్టేషన్లను జాతీయ స్థాయి అవార్డుల సాధన కోసం జాబితాను రూపొందించడం జరిగిందనీ, అయితే, ఈ అవార్డుల కోసం రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేసన్లు కూడా పోటీ పడాలని ఆయన చాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా తాను కరీంనగర్ కమిషనర్ పని చేస్తున్నప్పుడు చొప్పదండి, జమ్మికుంట పోలీసు స్టేషన్లకు జాతీయ స్థాయి అవార్డులను సాధించడం జరిగిందనీ, అందుకు తాను అనుసరించిన మార్గాలను ప్రస్తుత డీజీపీ కార్యాలయంలో పర్సనల్ ఐజీగా ఉన్న కమలాసన్‌రెడ్డి వివరించారు. రాష్ట్ర మహిళా భద్రతా విభాగం అదనపు డీజీ మాట్లాడుతూ.. జాతీయ స్థాయి అవార్డులను ఏ విధంగా సాధించాలనే విషయమై ఒక పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు.

నిమ్స్ హాస్పిటల్‌లో కోత లేకుండా అరుదైన గుండె శస్త్ర చికిత్స

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిమ్స్ ఆస్పత్రిలో కోత లేకుండా అరుదైన గుండె శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. కాథెటర్ ద్వారా మైట్రల్ వాల్వ్ మార్పిడి చికిత్సను ఆ ఆస్పత్రిలో తొలిసారిగా చేశారు. జగిత్యాలకు చెందిన దేవమ్మ (67) 2015 లో ఆపరేషన్ ద్వారా మైట్రల్ వాల్వ్ మార్పిడి చేయించుకుంది . ప్రస్తుతం ఆ వాల్వ్ మూసుకుపోవడంతో అవస్థ పడుతూ పలు ఆస్పత్రులు తిరిగింది. చివరకు నిమ్స్ కార్డియాలజీ విభాగం లో చేరింది. మరోసారి గుండె కోత ఆపరేషన్ చేయడమనేది రిస్క్ తో కూడుకున్నది. కాబట్టి కోత లేకుండా, తొడ నుంచి కాథెటర్ ద్వారా వాల్వ్ మార్పిడి చేశారు. ఈ శస్త్రచికిత్సను నిమ్స్ కార్డియాలజీ విభాగాధిపతి డా. బి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ సతీష్ రావు, డాక్టర్ మణి కృష్ణ, డాక్టర్ హరీష్ రెడ్డి, డా.క్టర్ ప్రదీప్, డాక్టర్ సదానంద్, డాక్టర్ మెహరున్నీసాతో కూడిన బృందం విజయవంతంగా పూర్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా చేసిన ఆర్థిక సహాయంతో ఇది సాధ్యమైందని అధికారులు వెల్లడించారు.

ఇంటింటి సర్వే ఆన్‌లైన్ నమోదును పూర్తిచేయాలి

- సెర్ప్ సీఈఓ సందీప్‌కుమార్ సుల్తానియా ఆదేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్(ఎన్ఆర్ఎల్ఎమ్)లో భాగంగా ఇంటింటి సర్వే ఆన్‌లైన్ నమోదును యుద్ధ ప్రాతిపదికపై పూర్తిచేయాలని సెర్ప్ సీఈఓ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఆదేశించారు. మంగళవారం రాష్ట్రంలోని, జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారులు, అదనపు డీఆర్‌డీఓలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహిచారు. "లక్ పతి దిది" సర్వే ఆన్‌లైన్ నమోదు ప్రగతిని సమీక్షించారు. ఇప్పటి వరకు దాదాపు 65 శాతం మాత్రమే నమోదు జరిగిందనీ, మిగిలిన 35 శాతం సర్వే నమోదు 4 రోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలలోని ప్రతి సభ్యురాలిని లక్షాధికారిగా చేయడానికి కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రణాళికలు రూపొందించారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ వారీగా వారి వ్యక్తిగత ఆర్థిక అభివృద్ధితో పాటు గ్రామ మౌలిక సౌకర్యాలను సర్వే ద్వారా గుర్తించి ప్రణాళికలు రూపొందించారు. సర్వే నమోదు విషయంలో సాంకేతిక సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని నొక్కిచెప్పారు. కొందరు సమ్మెలో ఉన్నారని సాకుగా చూపి మరింత జాప్యం చేయడం సరికాదన్నారు. ఈ విషయంలో తరచూ క్షేత్ర స్థాయిలో సమీక్షించాలని సెర్ప్ డైరెక్టర్ వైఎన్.రెడ్డిని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కోసం చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఓలను కోరారు. కలెక్టర్ల ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి కమీషన్ ఏదైనా పెండింగులో ఉంటే వెంటనే పౌరసరఫరాల శాఖకు ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆయన సూచించారు.

21న కేసీఆర్‌కు కృతజ్ఞత, అభినందన సభ

- కొమ్ముల నరేందర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర నూతన సచివాలయానికి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ పేరు పెట్టినందుకుగాను ఈ నెల 21న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బాబు జగ్జీవన్‌రామ్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌కు కతజ్ఞత, అభినందన సభను నిర్వహించనున్నట్టు సొసైటీ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు కొమ్ముల నరేందర్ తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి సత్యవతిరాథోడ్ మంగళవారం ఆవిష్కరించారు. అభినందన సభకు రావాలని మంత్రులను ఆయన ఈ సందర్భంగా ఆహ్వానించారు.

16న మోడల్ స్కూళ్లలో ప్రవేశాల రాతపరీక్ష

- 70,041 మంది విద్యార్థుల దరఖాస్తు
- వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఆరో తరగతితోపాటు ఏడు నుంచి పదో తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి ఖాళీ సీట్ల భర్తీ కోసం ఈనెల 16వ తేదీన రాతపరీక్ష జరగనుంది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు సిహెచ్ రమణకుమార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని తెలిపారు. ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరో తరగతి, అదేరోజు మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఏడు నుంచి పదో తరగతి వరకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల ఆరో తేదీ నుంచి ఒషఒ.ంఎశీసవశ్రీంఒష్ట్రశీశ్రీం.ఒశీఎ వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించామని వివరించారు. 70,041 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరూ కోవిడ్ నిబంధనలతోపాటు భౌతిక దూరాన్ని పాటించాలని సూచించారు.

మన గురుకులాలు దేశానికే తలమానికం

- గిరిజన, సాంఘీక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు వేసవి క్యాంపులు : మంత్రులు సత్యవతి, కొప్పుల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన, సాంఘీక సంక్షేమ విద్యార్థులకు రాష్ట్రంలో స్వర్ణయుగం కొనసాగుతోందని మంత్రులు మంత్రిసత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో సమ్మర్ క్యాంపు పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ గతంలో ఉన్న 91 గురుకులాలకు అదనంగా మరో 94 గురుకులాలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. పిల్లలకు అన్ని రకాల సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. దీంతో వాటిలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. అక్కడ చదివిన విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఐఐటీ, ఎన్ఐటీ విద్యాసంస్థల్లో సీట్లు పొందుతున్నారని తెలిపారు. ప్రతి ఏడాది గురుకులాల్లో విధిగా వేసవి క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది రెట్టింపు ఉత్సాహంతో క్యాంపులు రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు. 45 చోట్ల క్యాంపులనిర్వాహణకు కసరత్తు జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రతి కేంద్రంలో 100 మంది గిరిజన, వందమంది సాంఘీక సంక్షేమ విద్యార్థులు పాల్గొంటారన్నారని తెలిపారు. ఈ నెల 22న ప్రారంభమై వచ్చే నెల ఆరో తారీకు వరకు అవి కొనసాగనున్నట్టు తెలిపారు. సంగీతం, నాట్యం ,పెయింటింగ్, రేఖా చిత్రం ,చిత్రలేఖనం, భాషా నైపుణ్యాలు, వాయిద్యాలు, కోడింగ్, డ్రోన్ తయారు చేయుట, క్రికెట్ కామెంట్రీ, వ్యక్తిత్వ వికాసం, బొమ్మల తయారీ ,ఆర్టిఫిషియల్ నగల తయారీ(జ్యువెలరీ మేకింగ్) వంటి అంశాల్లో మెళకువలు నేర్పిస్తారని తెలిపారు. క్రీడలు కూడా సమ్మర్ క్యాంప్‌లో భాగమేనన్నారు. చెస్, క్రికెట్ ,బాస్కెట్‌బాల్ వంటి వివిధ క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. 15 కేంద్రాల్లో జరిగే క్రీడల వేసవి క్యాంప్‌లు ఈ నెల 26న ప్రారంభమవుతాయనీ, ప్రతి క్యాంప్‌లో 30 మంది విద్యార్థులు లబ్ధి ఉంటారని తెలిపారు. మంత్రి కొప్పుల మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థులు పోటీ పడుతున్నారని చెప్పారు.

ప్రపంచ గమనం

ఉక్రెయిన్ యుద్ధంలో

అమెరికా అపరిమిత జోక్యం

బహిర్గతమైన డాక్యుమెంట్లు చెబుతున్న సత్యం

నెల్లూరు నరసింహారావు

ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధంలో అమెరికా ప్రమేయం గురించి ఆ దేశ రక్షణ శాఖ పెంట గాన్, అమెరికా గూఢచార సంస్థలకు చెందిన అనేక రహస్య డాక్యుమెంట్లు లీకయ్యాయి. అలా బహిర్గతమైన డాక్యుమెంట్లు సోషల్ మీడియా వేదికలపైన విస్తృతంగా వైరల్ అయ్యాయి. వారాంతానికల్లా ఈ డాక్యు మెంట్లు అసలైనవేనని అమెరికా అధికారుల స్పందనలతో తేలి పోయింది. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం శ్రుతిని, గతిని నిర్ణయించే శక్తులు అమెరికా, నాటో దేశాలేనని, ఉక్రెయిన్ సైన్యం నిర్వహించే పాత్ర అమెరికా, దాని మిత్రదేశాల ఆదేశాలను అనుసరించే ఉంటున్నదనే వాస్తవాన్ని ఈ డాక్యుమెంట్లు వెల్లడించాయి.

నాటో కూటమి దేశాల నుంచి 150మంది సైనిక అధికారులు ఉక్రెయిన్‌లో తిష్టవేసి నిధులు, ఆయుధ సరఫరా, మిలిటరీ శిక్షణ వంటి విషయాలను పర్యవేక్షిస్తూ ఉక్రెయిన్ సైన్యాన్ని ప్రత్యక్షంగా కమాండ్ చేస్తు న్నారు. ఉక్రెయిన్ రాజకీయ వ్యవస్థను తమకు అనుకూలంగా మలుచుకుని, వేలాది ఉక్రెయిన్లను, రష్యన్లను బలిగొంటున్న వినాశకర యుద్ధంలో ఉక్రెయిన్ ప్రజలను మందుగుండుగా మార్చటానికి అమెరికా, దాని మిత్ర నాటో దేశాలు అపారమైన నిధులను వ్యయం చేస్తున్నాయి. వేరేమాటల్లో చెప్పాలంటే ఉక్రెయిన్ యుద్ధం గురించి అమెరికా, నాటో దేశాలు వండి వారుస్తున్న కథనాలు పచ్చి బూటకాలని ఈ డాక్యుమెంట్లు తేటతెల్లం చేస్తున్నాయి. 2022 మే నెలలో అమెరికా అధ్యక్ష భవన అధికార ప్రతినిధి, జెన్ సాకీని "ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం నాటో కనుసన్నల్లో(ప్రోక్సీ) నడుస్తున్న యుద్ధమా?" అని అడిగినప్పుడు ఆమె ఇలా సమాధానం చెప్పింది: "అలా మాట్లాడుతున్నది రష్యా అని నాకు తెలుసు. కానీ ఇది నాటో చేయిస్తున్న యుద్ధం కానేకాదు... రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య జరుగు తున్న ఈ యుద్ధంలో నాటోకు ఎటువంటి ప్రమేయం లేదు". ఈ ప్రకటన ఎంత బూటకమో లీకయిన డాక్యుమెంట్లు సవివరంగా వెల్లడించాయి. అమెరికా సామ్రాజ్యవాద ప్రచార వ్యవస్థ పాత్రను పశ్చిమ దేశాల మీడియా పోషిస్తున్నది. ఇరాక్ యుద్ధ కాలాన్ని తలపిస్తూ అమెరికా మీడియా అభూతకల్పనలను వార్తలుగా ప్రజల ముందుంచుతున్నది. ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా, నాటో దేశాల పాత్రను గురించి ఈ డాక్యుమెంట్లు వెల్లడిస్తున్న విషయాలు ఇలా ఉన్నాయి:

- ఉక్రెయిన్‌లో 97 నాటో ప్రత్యేక దళాలు పనిచేస్తున్నాయి.
- 100మంది అమెరికన్లు(వీరిలో 71మంది అమెరికా సైన్యానికి చెందినవారు) ఉక్రెయిన్‌లో కీలకంగా పనిచేస్తున్నారు.
- అమెరికా సైన్యం ఉక్రెయిన్ మిలిటరీకి శిక్షణ ఇవ్వటమే కాకుండా ఉక్రెయిన్‌లో నాటో, అమెరికా దళాల చలనాలను నిర్దేశిస్తోంది.
- మేనెల మధ్యలో క్రిమియాను రష్యా నుంచి వేరు చేయటానికి ఉక్రెయిన్ పేరుతో పెద్ద ఎత్తున చేయనున్న దాడికి కావలసిన వ్యూహ రచనకు సంబంధించిన సవివరమైన మ్యాపులను అమెరికా తయారు చేస్తోంది.
- వసంత కాలంలో అలా జరగనున్న దాడికి కావలసిన నిధులు, సైనిక శిక్షణ, ఆయుధ సరఫరా వంటి విషయాలను అమెరికా, దాని నాటో మిత్ర దేశాలు చూసుకుంటున్నాయి. ఈ దాడి కోసం 12 సుశిక్షిత బ్రిగేడ్ల సైన్యాన్ని తయారు చేస్తున్నారు. వీటిలో ఉక్రెయిన్ తయారు చేసే మూడు అంతర్జాతీయ బ్రిగేడ్లు, అమెరికా, దాని మిత్ర దేశాలు శిక్షణ ఇచ్చి సాయుధం చేసిన తొమ్మిది బ్రిగేడ్లు ఉంటాయి.



ఉక్రెయిన్ యుద్ధంలో చనిపోయిన రష్యా సైనికుల సంఖ్యను గురించి బయటకు చెప్పేది ఒకటి, లోపల ఉన్నది మరొకటిగా ఉంది. ఫిబ్రవరి 2వ తేదీనాటి న్యూయార్క్ టైమ్స్ అధికార వర్గాలను ఉటంకిస్తూ ప్రచురించిన కథనం ప్రకారం యుద్ధంలో చనిపోయిన రష్యన్ సైనికుల సంఖ్య దాదాపు రెండు లక్షలు. ఇందుకు భిన్నంగా ఇదే సంఖ్య అంతర్గత డాక్యుమెంట్లను అనుసరించి 35 నుంచి 43 వేల మధ్యలో ఉంది.

ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా, నాటో దళాలు పాల్గొంటున్నాయని ఈ డాక్యుమెంట్లు వెల్లడిస్తున్న వాస్తవాన్ని పశ్చిమ దేశాల మీడియా తక్కువచేసి చూపిస్తోంది. ఉన్న విషయాన్ని పట్టించుకోకుండా ఈ డాక్యుమెంట్లను బహిర్గతం చేసింది ఎవరనే విషయంపైన దృష్టిని కేంద్రీకరిస్తోంది. బైడెన్ పాలన చట్టవిరుద్ధంగా చేస్తున్న అప్రకటిత యుద్ధాన్ని, అంతులేని అబద్ధాలను వెల్లడిస్తున్న డాక్యుమెంట్లను ప్రచురించటానికి కూడా అమెరికన్ మీడియా సిద్ధపడకుండా స్వీయనియంత్రణను పాటిస్తోంది. ఈ డాక్యుమెంట్లలో వెల్లడైనట్టు క్రిమియాపైన జరగనున్న దాడిలో గనుక అమెరికా, దాని మిత్ర దేశాలు పాల్గొనటం జరిగితే అది ఉక్రెయిన్ వినాశనానికి దారితీస్తుంది. అంతేకాదు ప్రపంచాన్ని అణు యుద్ధం అంచున నిలబెడుతుంది.

చైనాపట్ల అమెరికా వైఖరి ఆమోదయోగ్యం కాదు

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయల్ మాక్రాన్

అమెరికా తరపున ఘర్షణలలో పశ్చిమ ఐరోపా తలదూర్చగూడదని, "వ్యూహాత్మక స్వతంత్రత"ను అను సరించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మా న్యుయల్ మాక్రాన్ అన్నారు. గత వారం చైనా పర్యటనలో పర్యటించిన ఆయన పొలిటికో అనే వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. 'తమవికాని సంక్షోభాలలో తలదూరిస్తే ఐరోపా ప్రమాదంలో పడుతుంది.

చిక్కేమిటంటే అటువంటి గందరగోళం నుంచి బయటపడే తొందరలో మేం కేవలం అమెరికా అనుయాయులుగా మారతాం. మేం వేసుకోవలసిన ప్రశ్న ఏమంటే తైవాన్ పైన మొదలైన సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తే మాకు ఒనగూరే ప్రయోజనం ఏమిటి? ఈ విషయంలో అమెరికా ఎజెండాను అనుసరించటం ఐరోపా ప్రయోజనాలకు అనుగుణంగా ఉండదు' అన్నారు.



ఈ ఇంటర్వ్యూకు ముందు మాక్రాన్ చైనా అధ్యక్షుడు జిన్ పింగ్‌ను కలిశారు. ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించలేని ఐరోపా దేశాలు తైవాన్ సమస్యను ఎలా పరిష్కరించ గలుతాయి? అని ప్రశ్నించారు. మాక్రాన్ చైనా నుంచి నిష్క్రమించిన కొన్ని గంటల్లోనే చైనా తైవాన్‌కు సమీపంలో సైనిక విన్యాసాలను నిర్వహించింది. దానికి కారణం తైవాన్ అధ్యక్షురాలు, సై ఇంగ్ వెన్ అమెరికాను సందర్శించి తైవాన్ స్వతంత్రత గురించి అమెరికా రాజకీయ నాయకులతో చర్చించటమే.